27-01Pg1exHMNWJQE.qxd:27-01Pg1exHMNWJQE.qxd 1/1/02 7:14 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-1-2025 సోమవారం సంపుటి: 30 సంచిక: 359 పేజీలు: 16 వెల: 6.50

**ఆ 90వేల మందిపై ట్రంప్ ప్రభుత్వం వేటు!**

**అవినీతి కేసులో రాజపక్ష కుమారుని అరెస్టు**

5లో




ఆదివారం న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథి ప్రబొవో సుబియాంటో, రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ శకటాల ప్రదర్శనను వీక్షిస్తున్న దృశ్యం

# అద్వితీయ సైనిక పాటవం

### గణతంత్ర దినోత్సవాలలో ఆకట్టుకున్న త్రివిధ దళాల కవాతులు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము**

### విశిష్ట అతిథిగా హాజరైన ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో

**వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ, పలువురు కేంద్రమంత్రులు**

**న్యూఢిల్లీ, జనవరి 26:** దేశవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. స్వర్ణిమ్ భారత్; విరాసత్ ఔర్ వికాస్ అనే థీమ్‌తో శకటాలను రూపొందించారు బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్లీ బ్యారెల్ రాకెట్ లాంచర్లుప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలిటరీ కవాతులో త్రివిధ దళాలు తమ సత్తాచాటాయి. కర్తవ్య పథ్‌లో 9 కిలోమీటర్లమేర ఈ కవాతు కొనసాగింది. గణతంత్ర వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకకు ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఆయన రాష్ట్రపతితో కలిసి ప్రత్యేక గుర్రపు బండిలో వేదికవద్దకు చేరుకున్నారు. అనంతరం సైనిక దళాలనుంచి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. 300 మంది కళాకారుల బృందం వివిధ రకాల దేశీయ వాయిద్యాలతో సారే జహాసే అచ్ఛా గీతాన్ని వాయించారు. అనంతరం గగనతలంనుంచి హెలికాప్టర్లు పూలవర్షం కురిపించాయి. గ్రూప్ కెప్టెన్ అలోక్ అహ్లావత్ దీనికి నాయకత్వం వహించారు. ఇండొనేసియాకు చెందిన నేషనల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌నుంచి >>2



ఆదివారం విజయవాడలో గణతంత్రదినోత్సవ ప్రసంగం చేస్తున్న గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్

# పేదరిక నిర్మూలనే ప్రాథమిక లక్ష్యం

### 10 సూత్రాల అమలుతో లక్ష్యాలను సాధిస్తాం

### వాట్సప్ ద్వారా 150 పౌర సేవలు

### 2026 డిసెంబరుకు పోలవరం పూర్తి

**76వ గణతంత్ర దినోత్సవాల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్**

**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలనే ప్రాథమిక లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోందని గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేసారు. ఇందుకోసం తమ ప్రభుత్వ అనేక కీలక ప్రణాళికలను సిద్ధం చేసిందన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవాల సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. సతీమేతంగా హాజరైన ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి ఘనంగా స్వాగతంపలికారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసారు. ఈ >>2

# మంత్రుల పనితీరుపై నివేదికలివ్వండి

**కెమెరామెన్ లేకుండానే.. ఎఐ సాంకేతికతతో సిఎం చంద్రబాబు ప్రెస్‌మీట్** 2లో



ఆదివారం విజయవాడలో జరిగిన గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర శకటం

**• సిఎంఒ నుంచి ఆదేశాలు • మంత్రులపై వచ్చిన ఫిర్యాదులపై దృష్టిపెట్టిన సిఎం చంద్రబాబు**

**విజయవాడ, జనవరి26, ప్రభాతవార్తప్రతినిధి:** పనితీరు నివేదికలు ఇంకా ఇవ్వని మంత్రులకు సిఎంఒ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. గత ఏడు నెలలుగా అమాత్యులు పాల్గొన్న అధికారిక కార్యక్రమాలు, శాఖాపరంగా అమల్లోకి తెచ్చిన సంస్కరణలపై నివేదికలు కోరింది. నిర్ణయాల అమలు, పరిశీలనలో ఉన్న ప్రతిపాదనలు, తదితర సమాచారాన్ని ఆరు నమూనాల ద్వారా ఇవ్వాలని ఆదేశించింది. ఒకే మంత్రి పర్యవేక్షిస్తున్న శాఖలు ఒకటి కంటే ఎక్కువగా ఉంటే అందుకు తగ్గట్లు విడివిడిగా సమాచారం ఇవ్వాలని సిఎంఒ సూచించింది. కొందరు మంత్రులు మాత్రమే నివేదికలు ఇవ్వడంపై ఇటీవల మంత్రివర్గ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి వ్యక్తంచేశారు. నివేదికలు ఇవ్వని మంత్రులకు సిఎంఒ మరోసారి ఆదేశాలు జారీచేసింది. ఇటీవలే సిఎం చంద్రబాబు మంత్రులతో సమావేశమయ్యారు. మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రులుగా, ప్రభుత్వపరంగా ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉందో సమాచారం తెప్పించుకుంటున్నట్లు తెలిపారు. ఆరు నెలల పనితీరుపై ముగ్గురు మాత్రమే సెల్ఫ్ అప్రైజల్ ఇచ్చారని వివరించారు. నిమ్మల రామానాయుడు, గుమ్మడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌లు మాత్రమే సెల్ఫ్ అప్రైజల్ అందజేశారని వెల్లడించారు. అమాత్యుల పనితీరును తాను ప్రత్యేకంగా మానిటర్ చేస్తున్నట్లు చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎపిలో రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో మంత్రుల పని తీరు పైన చంద్రబాబు ప్రత్యేకంగా ఫోకస్ చేసారు. మంత్రుల సమర్ధత, పనితీరు పైన నివేదికలు కోరిన చంద్రబాబు.. వారి పైన వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీస్తున్నారు. మంత్రులకు వారి సామర్థ్యం ఆధారంగా ర్యాంకులు ఖరారు చేస్తున్నారు. అయితే, కొందరు మంత్రుల పేషీల్లో జరుగుతున్న వ్యవహారాల పైన సిఎం ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో...వారి పైన కీలక నిర్ణయం దిశగా చంద్రబాబు అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

ఎన్డీఏ కూటమిలోని మంత్రుల పనితీరుపైన చంద్రబాబు నివేదికలు సిద్ధం అవుతున్నాయి. నిఘా వర్గాలతో పాటుగా.. అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా చంద్రబాబు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి సమాచారం తెప్పించుకుంటున్నారు. ఈ సారి కొత్త వారికి చంద్రబాబు మంత్రులుగా అవకాశం కల్పించారు. వారిలో ఇద్దరి వ్యవహార శైలి పైన ఫిర్యాదులు అందుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలకు వెళ్లిన సమయంలో కూటమి పార్టీలకు చెందిన వారి సమన్వయం..కేటాయించిన శాఖలపైన పట్టు విషయంలో మరోముగ్గురు మంత్రులు వెనుకంజలో ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో, >>2

# 'స్వర్ణాంధ్ర' పథంలో గణతంత్ర శకటాలు

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** 76వ భారత గణతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆదివారం విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న అలంకృత శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాల ప్రగతి సోపానల విజన్ డాక్యుమెంట్ స్పూర్తిగా తీసుకొని వివిధ శాఖలు రూపొందించిన శకటాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి భవిష్యత్తు దార్శనికతపై ప్రభుత్వ చిత్తశుద్ధి నిబద్ధతను ప్రతిబింబించేలా రూపొందిన శకటాలను నగర ప్రజలు తిలకించేందుకు వీలుగా వేడుకల అనంతరం ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం నుంచి బెంజ్ సర్కిల్, రామవరప్పాడు రింగ్, గుణదల ఏలూరు రోడ్డు, కంట్రోల్ రూమ్, బందర్ రోడ్డు తదితర ప్రాంతాల మీదుగా శకటాల ప్రదర్శన నిర్వహించారు. 1.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు ప్రణాళికా శాఖలు:పేదరికం లేని సమాజమే మన ప్రభుత్వం ఆశయం, 2.గృహ నిర్మాణం శాఖ: 2029 నాటికి అర్హులకు పక్కా ఇళ్లు ఇంటి నివాస స్థలాల, 3. పరిశ్రమలు: యాంప్లిఫైయింగ్ ఆంధ్రప్రదేశ్ న్యూ ఇంపెటస్ న్యూ ఎరా, 4 పర్యాటక శాఖ: పర్యాటక వారసత్వం మరియు సంస్కృతి , 5. సమగ్ర శిక్ష, పాఠశాల విద్యా శాఖ : విద్యా వికసిత ఆంధ్ర, 6.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్:స్కిల్లింగ్ ఆంధ్రా, 7 ఆరోగ్యం >>2



ఆదివారం ఎట్‌హోమ్ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ నజీర్, సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ , హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, డిజిపి ద్వారకా తిరుమలరావు, సిఎస్ విజయానంద్

# రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం'

**గవర్నర్ తేనేటి విందుకు హాజరైన సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, పలువురు మంత్రులు, ప్రత్యేక అతిథులు**

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రంవిజయవాడలోని రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ తేనీటి విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, ఉప ముఖ్య >>2

# దేశంలో అత్యంత ప్రాధాన్యతగల రాష్ట్రం ఎపి

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యంత ప్రాధాన్యత గల రాష్ట్రంగా ఏపీ అవతరిస్తోందని సిఎం చంద్రబాబు అన్నారు. సిఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం గణతంత్ర వేడుకలను నిర్వహించారు. గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళి అర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల త్యాగాలను మరోసారి స్మరించుకుందామని వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాధనకు రాజ్యాంగ స్ఫూర్తితో కృషి చేద్దామని సిఎం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల తమ దావోస్ పర్యటనలో ఎన్నోఅంశాలు చోటు >>2




మీ బ్యాంక్‌లో 10 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నుండి క్లెయిమ్ చేయకుండా పడి ఉన్న మీ డబ్బుని మళ్ళీ ఉపయోగపరచుకోండి.

UDGAM లో దాన్ని కనుగొని బ్యాంక్ నుండి దాన్ని ఎలా పొందాలో తెలుసుకోండి.

- UDGAM పోర్టల్‌పై నమోదు చేసుకోండి.
- ఖాతాదారుని పేరు, బ్యాంక్(ల) పేరు మరియు జన్మదినం, ప్యాన్ కార్డ్ మొదలైనటువంటి వివరాలను ఉపయోగించి వెతకండి.

UDGAM అనేది ఒక అన్వేషణ సౌకర్యం మాత్రమే. క్లెయిమ్ చేయబడని డిపాజిట్లను ఆయా బ్యాంక్(ల) నుండే క్లెయిమ్ చేసుకోవలసి ఉంటుంది.

ఆర్‌బీఐ అంటుంది... విషయాలు తెలుసుకోండి, జాగరూకంగా ఉండండి!

UDGAM పోర్టల్‌పై బ్యాంక్‌ల జాబితా లభిస్తుంది.

మరిన్ని వివరాల కొరకు https://rbikehtahai.rbi.org.in/ud సందర్శించండి ఈ సందేశంపై అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకి వ్రాయండి

జనహితానికై జారీ చేయునది భారతీయ రిజర్వ్ బ్యాంక్ RESERVE BANK OF INDIA www.rbi.org.in



ఆదివారం ఢిల్లీ రిపబ్లిక్ డే వేడుకల్లో ప్రదర్శించిన ఎపి ఏటికొప్పాక బొమ్మల శకటం

# ఢిల్లీ గడ్డపై ఏటికొప్పాక ఖ్యాతి

## దేశ విదేశీయులను ఆకట్టుకొన్న బొమ్మల శకటం

**విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:** గణతంత్ర వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ శకటం అందరి మన్ననలు అందుకుంది. చాలాకాలం తర్వాత ఏటికొప్పాక బొమ్మల కళాకారుల నైపుణ్యాలతో అత్యంత అరుదైన గుర్తింపు ఆంధ్రప్రదేశ్‌కు లభించింది. ఢిల్లీ కర్తవ్యపథ్‌లో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఏటికొప్పాక బొమ్మల శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏటికొప్పాక బొమ్మలు ఆంధ్రప్రదేశ్ కీర్తి కిరీటంలో కలికి తురాయి అని చెప్పొచ్చు. అంకుడు కర్రతో తయారుచేసిన ఈ బొమ్మలు దేశ విదేశాలలో ఖ్యాతిని ఆర్జించాయి. ఈ కర్రను ఉపయోగించి విభిన్న ఆకృతులను ఎంతో నునుపుగా తయారు చేయగల సామర్థం ఏటికొప్పాక కళాకారులకు మాత్రమేఉందని అనేకసందర్భాల్లో నిరూపితమైంది. దేశ ప్రధాని మోడీ సైతం ఈ బొమ్మలను చూసి మంత్రముగ్ధులయ్యారట. ఈ బొమ్మలకు 2017 లోనే భౌగోళిక విశిష్ట గుర్తింపు దక్కింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఈ బొమ్మలకు డిమాండ్ పెరిగింది. హిందూ పురాణాలు ఇతిహాసాలలో ఉన్న పాత్రలకు ఏటికొప్పాక బొమ్మలు ప్రాణం పోసాయని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈ బొమ్మలకు సహజమైన రంగులు వాడడం వలన పర్యావరణ అనుకూలమైన వస్తువులుగా పరిగణిస్తున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందరి నోట శభాష్ అర్పించుకున్న ఈ కళాఖండాలకు మరింత ఖ్యాతి లభించాలని కోరుకుందాం.

# గణతంత్ర పెరేడ్‌లో 'రోబోడాగ్స్'

**కోల్‌కత్తా, జనవరి 26:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కత్తాలో ఆదివారంజరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రోబోడాగ్స్ పేరేడ్‌ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్‌బోస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిఎం మమతా బెనర్జీ ఇతర మంత్రులు ఈ వేడుకలకు హాజరయ్యారు. ఆర్మీ, నేవీ, వైమానికదళం, బెంగాల్‌పోలీసులు, కోల్‌కత్తాపోలీసులు, ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్, విపత్తు నిర్వహణ బృందాలు కవాతుచేసాయి. పాఠశాలల విద్యార్థులుప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అయితే ఈపరేడ్‌లో ఆర్మీకి చెందిన రోబో శునకాలు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించాయి. మల్టీ యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్ (మ్యూల్)గా పేర్కొంటున్న రోబోటిక్ డాగ్‌కు సంజయ్‌గా నామకరణంచేసారు. ఈ రోబో డాగ్స్ మెట్లతోపాటు కొండలనునిటారుగా ఎక్కడంతోపాటు అడ్డంకులనుసైతం దాటేస్తాయి. జీవనరసాయన అణుపదార్థాలను పసిగట్టే సెన్సార్లు కలిగి ఉన్న ఈ రోబో డాగ్స్ నిఘాతోపాటు బాంబులను గుర్తించి వాటిని నిర్వీర్యం చేయడం వంటి సేవలకోసం ఆర్మీ ఇపుడు వినియోగిస్తోంది. 15 కిలోల బరువును కూడా ఈ డాగ్స్ మోస్తాయి. అలాగే 40 డిగ్రీలనుంచి 55 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల్లోకూడాపనిచేస్తాయి. ఆర్మీలోని వివిధ యూనిట్లలోసుమారు వందవరకూ రోబో డాగ్స్ ఉన్నట్లు అధికారులు తెలిపారు.



కోల్‌కతా గణతంత్ర వేడుకల్లో రోబోడాక్స్ ప్రదర్శన దృశ్యం

### గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన

# డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ.జనవరి26.ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ భారతీయులందరికీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశం సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజు జనవరి 26 అని అన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మన దేశానికి సమగ్ర దిశానిర్దేశం చేస్తోందని.. రాజ్యాంగ స్ఫూర్తిని శాశ్వతంగా వర్ధిల్లేలా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని.. రాజ్యాంగాన్ని రచించి మన దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించేందుకు తమ జ్ఞాన సంపదను ధారపోసిన మేధావుల ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి అని అన్నారు.

# సుసంపన్న భారతావనిని ఆవిష్కరిద్దాం

## ప్రధానిమోడీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ జనవరి 26:** దేశం 76వ గణతంత్ర దినోత్సవాలు జరుపుకుంటున్నవేళ రాజ్యాంగం అమలుకు వచ్చి కూడా 75 ఏళ్లుపూర్తయిందని ఈ ఏడాది మొత్తం భారతావనికి ఎంతో ముఖ్యమైన సంవత్సరం అని ప్రధానిమోడీ పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశప్రజలకు ఆయన శుభాకాంక్షలు చెపుతూ ఎక్స్‌లో పోస్టుచేసారు. ఈరోజు మనం 75 అత్యంతప్రకాశవంతమైన గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. మన రాజ్యాంగం తిరుగులేనిదని శక్తివంతమైనదని నిరూపించేందుకు కృషిచేసిన గొప్ప నాయకులు మహిళాప్రముఖులకు మనంశిరసు వంచి ప్రణమిల్లే రోజుఅని మోడీ అన్నారు. మనప్రయాణమే ప్రజాస్వామ్యవ్యవస్థతో ముడిపడి ఉందని, ప్రజాస్వామ్యం, వ్యక్తిత్వ వికాసం, సమైక్యత నినాదాలతోనే భారతావని ముందుకు వెళుతున్నదన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక సూత్రాలపరిరక్షణకు మనం నిరంతరం కృషిచేయాలని ఆదిశగానే ముందుకు పోతున్నామని మోడీఅన్నారు. భారత్‌ను మరింత శక్తివంతమైన దేశంగా రూపుదిద్దేందుకు సమైక్య బాటలో నడవాలని ఆయన కోరారు.

# పేదరిక నిర్మూలనే ప్రాధమిక లక్ష్యం

>> క్రమంలో సాయుధ దళాల గౌరవ వందనాన్ని గవర్నర్ స్వీకరించారు. పోలీస్, ఎన్‌సీసీ, స్కౌట్ కవాతు మధ్య ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.గవర్నర్ ప్రత్యేక అలంకరించిన వాహనంలో ఆహుతులకు, అధికారులకు, వివిధదళాలకు అభివాదాలు చేసారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రిపబ్లిక్ డే ప్రసంగాన్ని చదివి వినిపించారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భారీ అప్పులు చేసి సమస్యలు సృష్టించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే తమ నినాదమని పేర్కొన్నారు. ప్రభుత్వ పది సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని ఆయన వివరించారు.. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తోందని వెల్లడించారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి సమస్యలు తెచ్చిపెట్టిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా విధ్వంసం చేసింది.ప్రతి రంగంలోను భారీగా అప్పులు పెరిగాయన్నారు.వ్యవస్థలను నిర్వీర్యం చేసాయన్నారు.వీటన్నింటిని అధిగమిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్రాన్ని పునర్జీవింపచేసే దిశలో అడుగులు వేస్తున్నామన్నారు.పోలవరం రాష్ట్రానికి జీవనాడన్నారు.ఈ ప్రాజెక్టు ధయా ఫ్రమ్‌వాల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు.ఈ 12వేల కోట్లుకుపైగా నిధులను తక్షణ సహాయంగా ఇచ్చేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. ప్రాజెక్టు పనులకు నిధులు విడుదల చేసిందన్నారు. 2026 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని వెల్లడించారు.

విజన్ 2047కి పదిసూత్రాల ప్రణాళికలతో ముందుకువెళ్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రతి గ్రామం ప్రతి వర్గం లో అభివృద్ధి ఉండాలనేదే తమ ఆశయం అని చెప్పారు. పేదరికం లేని సమాజంపై దృష్టి పెట్టామని చెప్పుకొచ్చారు. గోదావరి పెన్నా అనుసంధానం చేస్తామని గవర్నర్ చెప్పారు.రిపబ్లిక్ డే ప్రసంగంలో గవర్నర్ మరి కీలక అంశాలను ప్రస్తావించారు. ఉద్యోగాల కల్పన తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా చెప్పుకొచ్చారు. కోస్తా తీరాన్నిఅంతర్జాతీయ సరిహద్దు గా సమన్వయం చేసుకుని అభివృద్ధిపై దృష్టి పెడతామని వెల్లడించారు. నదుల అనుసంధానం గురించి వివరించారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్ వరద జలాల ఆధారంగా నిర్మాణం చేపడతామని.. ఈ నిర్ణయం ఏపీకి గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి పెట్టిందని వివరించారు. పేదరికం లేకుండా చేయడమే ప్రధాన కర్తవ్యంగా గవర్నర్ పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో ఒక ఎంట్రప్రెన్యూర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జనవరి 8 నాటికి 17040 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించామని గవర్నర్ పేర్కొన్నారు. వాట్సప్ ద్వారా 150 సర్వీసులు అందిస్తామని ప్రకటించారు.

2047 నాటికి 15శాతం గ్రోత్ సాధిస్తామని గవర్నర్ వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో అప్పుల భారం ఎక్కువగా ఉందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వివరించారు. స్వర్ణాంధ్ర 2047కు ఒక రోడ్ మ్యాప్ తయారు చేస్తున్నామని వివరించారు. సాంకేతిక వృత్తి పరమైన నైపుణ్యాలను పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రస్తుతం ఏపి అభివృద్ధిలో కూడా సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధి చెందుతుందని గవర్నర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వృత్తిజీవనంలో ప్రతిభావంతంగా వ్యవహరించిన పోలీసు ఉద్యోగులకు,సాయుదళ సిబ్బందిరి గవర్నర్ షిల్డ్స్,ట్రోఫీలు అందించారు.

**ఆకర్షణగా నిలిచిన శకటాల ప్రదర్శన**

వివిధ శాఖలకు సంబంధించిన శకటాలను రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రదర్శించిన ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శనను ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా పరిశ్రమలు, పర్యాటక, సెర్ప్, గృహనిర్మాణ శాఖ, పాఠశాల విద్య, నైపుణ్యాబి వృద్ధి కార్పొరేషన్ శకటాలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమం, జలవనరుల శాఖ, అటవీ, వ్యవసాయ, మత్స్యశాఖ, ఏపీసీ ఆర్‌డీఏ, పంచాయతీరాజ్, ఇంధనశాఖ ఉద్యాన, స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర, ఆర్‌టీజీఎస్ శకటాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని చెప్పారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పవన్,లోకేష్ బేటీ**

రిపబ్లిక్ డే వేడుకలకు హాజరైన డిప్యూటీ సిఎం పవన్ మంత్రి లోకేష్ మధ్య మంత్రాంగం సాగింది. కీలక అంశాలు ఇద్దరి మధ్య ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇద్దరి మధ్య సాగిన సంభాషణ ఇప్పుడు ప్రభుత్వ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.ఇటీవలే పవన్‌కు సమాంతరంగా నారా లోకేష్‌కు ఉపముఖ్యమంత్రి ఇవ్వాలనే అంశంపై టిడిపి శ్రేణులు ఒక వాదన తీసుకుని వచ్చాయి.దీనికి టిడిపినే చెక్ పెట్టింది.గణతంత్ర దినోత్సవాలకు హాజరైన లోకేష్,పవన్ ఇటీవల దావోస్ పర్యటనపై చర్చలు జరిగాయంటున్నారు.అక్కడ లోకేష్ ఎంతో మెళుకువగా జరిపిన దౌత్యాన్ని పవన్ ప్రశించారంటున్నారు. అంతకు మందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌ల నడుమ ఆసక్తికర సంభాషణ జరిగింది.

# అద్వితీయ సైనిక పాటవం

>> 152 మంది బృందం కవాతులో పాల్గొంది. మరో 190 మంది సభ్యుల బ్యాండ్‌బృందం మార్చ్ నిర్వహించింది. లెఫ్టినెంట్ ఆహాన్‌కుమార్ నాయకత్వంలోని 61 మంది అశ్వికదళం కవాతును నిర్వహించింది. తర్వాత టియర్‌టి-90 భీష్మ, బిఎంపి-2శరత్‌తోపాటు నాగ్,బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు, పినాక, అగ్నిబాణ్, మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్లు, ఆకాశ్ వెపన్ సిస్టమ్, చేతక్, బజరంగ్, ఐరావత్‌తో సహా పలు ఆయుధాలనుప్రదర్శించారు. ఈవేడుకల్లో త్రివిధ దళాలు సంయుక్తంగా ప్రదర్శించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సశక్త్‌ఔర్ సురక్షిత్‌భారత్ అనే థీమ్‌తో దీన్ని తయారుచేసారు. వివిధప్రాంతాల నుంచి ఐదువేలమంది కళాకారులు జయతి జయమహాభారతం పాటకు 11 నిమిషాలపాటు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. మోటారు సైకిళ్లపై డేర్‌డెవిల్స్ చేసిన విన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి. బుల్లెట్ సెల్యూట్, ట్యాంక్‌టాప్, డబుల్‌జిమ్మీ, డెవిల్స్ డౌన్ వంటి అంశాలుప్రదర్శించారు. 22 ఫైటర్‌జెట్‌లు 11 ట్రాన్స్ పోర్టుఎయిర్‌క్రాఫ్ట్‌లు,ఏడు హెలికాప్టర్లు వైమానిక ప్రదర్శన వీక్షకులను కట్టిపడేసింది. వీటిలో రఫేల్, సు-30, జాగ్వార్, సి-130, సి-295, సి-17, డోర్నియర్-228, ఎఎన్-31 విమానాలతోపాటు ఎంఐ-17 హెలికాప్టర్లు ఉన్నాయి. అలాగే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 16 శకటాలు కేంద్ర మంత్రిత్వశాఖలకు చెందిన 15శకటాలు కవాతులో ఆకర్షణగా నిలిచాయి.

# అసెంబ్లీలో గణతంత్ర వేడుకలు

## పతాకాన్ని ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభ ప్రాంగణంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి రావడంతో భారతదేశం గణతంత్ర రిపబ్లిక్‌గా అవతరించింది. రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మ గౌరవం, అందరికీ ఓటు హక్కు కల్పించింది. ఈ ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం మనకులభించింది అని అన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను అనుభవించడమే కాకుండా, దేశాన్ని అభివృద్ధి చేసి, అభివృద్ధి ఫలితాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెప్పారు.రాజ్యాంగాన్ని సవరించే వెసులుబాటును రాజ్యాంగ నిర్మాతలు కల్పించారని, ఇప్పటివరకు 106 సార్లు రాజ్యాంగాన్ని సవరించుకున్నామన్నారు. ప్రజాస్వామ్య బలహీనతకు కారణమవుతున్న శాసనసభ పనిదినాల తగ్గుదలపై ఆందోళన వ్యక్తం చేశారు. 100కి పైగా సభ్యులున్న చట్టసభలు ఏడాదికి కనీసం 75 రోజులు సమావేశాలు జరపాల్సిన అవసరాన్ని సూచించారు.16వ శాసనసభకు కొత్తగా ఎన్నికైన 84 మంది సభ్యులతో పాటు మిగతా సభ్యులకు శాసనసభ నియమాలు, పద్ధతులపై అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి ఇన్నాళ్లయినా పేదరికం, నిరక్షరాస్యత,



ఆదివారం అసెంబ్లీ ప్రాంగణంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అవినీతి, అసమానతలు, లింగవివక్ష, ఉగ్రవాదం వంటి సమస్యలు పరిష్కారం కావలసిన అవసరం ఉందన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, శాసనసభ కార్యదర్శి జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, ఇతర అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాధాన్యతగల రాష్ట్రం ఎపి

>> చేసుకున్నాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా ఎపిలో రాబోతుందని,అందుకు అనుగుణంగా కార్యచరణ చేపట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్క్స్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తోందని తెలిపార. 130 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, ప్రపంచ సముద్రరవాణా రంగంలో రారాజులా వున్న మార్క్స్ రాష్ట్రానికి వస్తే సముద్రరవాణాలో ఎపి దేశంలోనే అగ్రగామి రాష్ట్రం అవుతుందన్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) సదస్సు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్క్స్ కంపెనీ సిఇఒ విన్సెంట్ క్లర్క్‌తో కీలక చర్చలు జరిపారు. వెయ్యి కిలోమీటర్ల పైనే తీరప్రాంతం కలిగి వుండటం, విస్తారంగా పోర్టులు ఉండటం ఆంధ్రప్రదేశ్ బలమని, మానవ వనరులకు లోటు లేదని.విన్సెంట్ క్లర్క్‌కు ముఖ్యమంత్రి తెలిపారు.పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని కోరారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణ పట్నం, శ్రీ సిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని సూచించారు. బార్లీ, మొక్కజొన్న, వరి వంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేందుకు రాష్ట్రంలోని రైతులతో భాగస్వామి కావాల్సిందిగా కోరారు. ఎల్జీ కెమ్ లిమిటెడ్ సిఇఒ షిన్ హాక్ చియోల్‌కు రాష్ట్రంలో వివిధరంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ఎల్జీ కెమ్ దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ, 1.5 బిలియన్ లిథియంఅయాన్ బ్యాటరీ ప్లాంట్ ఏర్పాటు యోచనలో వున్న ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా ముఖ్యమంత్రి ఈ భేటీలో కోరారు. పెట్రో కెమికల్ రంగంలో యూనిట్లు మూలపేట విశాఖలోనూ, సెమీకండక్టర్ యూనిట్ తిరుపతిలోనూ నెలకొల్పేందుకు వున్న అవకాశాలను పరిశీలించమని సూచించారు.

రాష్ట్రంలో తయారీకి అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు వేగంగా ప్లాంట్ ఏర్పాటయ్యేలా పూర్తి మద్దతిస్తామని సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సిఇఒను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్థించారు.

కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సిఇఒ తో చర్చలు: పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సిఇఒ జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని అభ్యర్థించారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణ పట్నం, శ్రీ సిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని చెప్పారు. బార్లీ, మొక్కజొన్న, వరి వంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేం దుకు ఆంధ్రప్రదేశ్‌లోని రైతులతో భాగస్వామి కావాల్సిందిగా కోరారు.

### కెమెరామెన్ లేకుండానే.. ఎఐ సాంకేతికతతో

# సిఎం చంద్రబాబు ప్రెస్‌మీట్

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యాధునిక సాంకేతికత వినియోగంలో ముందుండే ముఖ్యమంత్రి చంద్రబాబు కృత్రిమ మేధను వినియోగించుకొని వినూత్నంగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. వీడియోగ్రాఫర్లు, కెమెరామెన్ లేకుండా పూర్తిగా ఎఐతో పనిచేసే వ్యవస్థను వినియోగించారు. ఉండవల్లిలోని సిఎం నివాసంలో 4 కెమెరాలతో మల్టీవీడియో కెమెరా వ్యవస్థ ఏర్పాటుచేశారు. దీని ద్వారా లైవ్ కవరేజీ అందించారు. సమాచార శాఖ అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు. సమావేశ మందిరంలోకి చంద్రబాబు వచ్చిన సమయంలో ఒకకెమెరాకు సూచనలు ఇవ్వడం ద్వారా ఆయన్ను కేంద్రంగా చేసుకుంటూ అదే వీడియో రికార్డింగ్ మొదలుపెట్టింది. చంద్రబాబు సెంటర్ ఫ్రేమ్‌లో ఉండేలా చూసుకుంటూ అవసరమైన సర్దుబాట్లు చేసుకొని వీడియో ఔట్‌పుట్ ఇచ్చింది. 8 మందితో చేసే పనిని ఈ ఎఐ కెమెరా వ్యవస్థ ద్వారా ఒక్కరితోనే చేయొచ్చు. ఫలితంగా సమావేశ మందిరంలో ఎక్కువమంది అటూ, ఇటూ తిరగాల్సి అవసరం ఉండదు. గందరగోళానికి తావుండదు. నో మ్యాన్ విధానంలో ఆటోమేటిక్‌గా పని జరుగుతుంది. దావోస్ పర్య టన విశేషాలు చెప్పేందుకు చంద్రబాబు శనివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈ ఎఐ సాంకేతికతను వినియోగించారు. మంత్రి లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ ఎఐ సాంకేతికత కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేయించారు. ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయమైన ఉండవల్లి నివాసంలో ప్రభుత్వ నిధులతో ఈ వ్యవస్థ ఏర్పాటు చేసే అవకాశమున్నా లోకేశ్ అందుకు అంగీకరించలేదు. తన సొంత నిధులతో దాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

# రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం'

>> మంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, నారాయణ, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఎంపీలుఎమ్మెల్యేలు, సీఎస్ విజయానంద్, డిజిపి ద్వారకా తిరుమలరావు, సిపిఐ రామకృష్ణ ఇతర సీనియర్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, నారా లోకేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరు సాధ్యమైనంత వరకు అందరితో కలవిడిగా తిరుగాడుతూ మాటలు కలిపారు.రాష్ట్ర ఉపసభాపతి కార్యక్రమంలో ఉత్సాహం వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరి వద్దకు గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ వినమ్రంగా నమస్కరిస్తూ పలుకరించారు.ప్రపంచ చదరంగం క్రీడాకారిణి కోనేరు హంపీ,రేజర్ల పూర్ణ వంటి క్రీడాకారులతో పాటు ఫ్రంట్‌లైన్ వర్కర్లుతో ఆయన ప్రత్యేకంగా పలుకరించారు.ఈ సారి ఈ కార్యక్రమానికి వివిధ అంశాల్లో ప్రతిభను చూపిన చిన్నారులను ఆహ్వానించారు.జాతీయ గీతాలాపనతో ఆరంభమైన ఈ కార్యక్రమం తిరిగి జాతీయగీతాలాపనతో ముగిసింది.ఈ కార్యక్రమంలో సిఎం, డిసిఎం, గవర్నర్ జస్టిస్ నజీర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్‌ల నడుమ ఆసక్తికర సంభాషణ జరిగింది.

# మంత్రుల పనితీరుపై నివేదికలివ్వండి

>> తాజాగా మంత్రుల కార్యాలయాలకు కీలక ఆదేశాలు అందాయి. ఈ నివేదికల ద్వారా మంత్రుల నుంచి వచ్చిన నివేదికలు తమ వద్ద ఉన్న సమాచారంతో పోల్చి చూసి ఒక అంచనాకు రానున్నారు. ఆ తరువాత ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఇక, ఉత్తరాంధ్రకు చెందిన ఒక మంత్రితో పాటుగా, గోదావరి జిల్లాలకు చెందిన మరో యువ మంత్రి పైన ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. సీమలో ప్రధాన జిల్లాకు చెందిన కీలక మంత్రి పైన పార్టీలో చర్చ సాగుతోంది. ఇక.. జనసేన మంత్రులకు సంబంధించిన సమాచారం డిప్యూటీ సిఎం పవన్‌కు పంపిస్తున్నారు. ఈ నివేదికల ఆధారంగా చేయాల్సిన మార్పులు చేర్పుల పైన చంద్రబాబు .. పవన్ కల్యాణ్ తుది నిర్ణయం తీసుకోనున్నారు.మంత్రుల శాఖలకు సంబంధించి ఈ ఏడు నెలల కాలంలో తీసుకున్న నిర్ణయాలు.. సంస్కరణలతో పాటుగా సాధించిన ప్రగతి గురించి నివేదికలు పంపాలని సూచించారు. అందులో అధికారంలోకి వచ్చిన తరువాత జూలై నుంచి డిసెంబర్ వరకు ఈ నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. మంత్రిగా శాఖల్లో తీసుకున్న నిర్ణయాలతో పాటుగా ఇంఛార్జ్ మంత్రులుగా అక్కడ ఎలాంటి ప్రభావం చూపించారనే కోణంలో నివేదికలు సేకరిస్తున్నారు.

### రిపబ్లిక్‌డే వేడుకలకు ప్రధాని మోడీ

# రాజస్థాన్ తలపాగా

**న్యూఢిల్లీ, జనవరి 26:** దేశరాజధాని కర్తవ్యపథ్‌లో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న ప్రధాని తలపాగా అందరినీ ఆకర్షించింది. ఎరుపు, పసుపు కలగలిసిన వర్ణంతో ప్రత్యేకంగా ఉంది. రాజస్థాన్ సంస్కృతికి ప్రతీకగా ఆయన సఫాను ధరించారు.ఏటా స్వాతంత్ర్య గణతంత్ర వేడుకలకు ప్రధానిమోడీ విభిన్నమైన తలపాగాలు ధరించి హాజరవుతారు. దేశంలోని వివిధప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించేలా ఆయన జాగ్రత్త తీసుకొంటారు. 2024 గణతంత్రవేడుకల్లో కుంకుమ, గులాబీ, తెలుపు, పసుపురంగులతోకూడిన తలపాగా ధరించారు. ఇది గుజరాత్ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. 2023లో మహారాష్ట్రకు చెందిన ఫెటా 2022 వేడుకల్లో ఉత్తరాఖండ్‌కు చెందిన టోపీని ధరించారు.

2021లో గుజరాత్‌లోని జామ్‌నగర్ సంస్కృతిని ప్రతిబింబించే హాలారీ పగడ్డీ ప్రత్యేక ఆకర్షణగా మారింది. సాంస్కృతిక వారసత్వప్రాముఖ్యాన్ని మాత్రమేకాకుండా ప్రాంతీయ హస్తకళల నైపుణ్యాన్నికూడా ప్రతిబింబిస్తుందని మోడీ అన్నారు. 2020లో గణతంత్ర వేడుకల్లో కుంకుమ రంగులోని బంధేజ్ తలపాగాధరించారు. ఇది రాజస్థాన్, గుజరాత్‌ప్రాంతాల్లోని మారుమూల ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిచేదిగా ఉంది.

# గణతంత్ర శకటాలు

>> కుటుంబ సంక్షేమం: కేన్సర్‌పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యం, 8 మహిళా భివృద్ధి, శిశు సంక్షేమం: కిశోరి వికాసం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్, 9.జలవనరుల శాఖ: తెలుగు తల్లికి జల హారతి, 10. అటవీ శాఖ: నగర వనం ఎకోటూరిజం, 11. రైతు సాధికార సంస్థ : వ్యవసాయ శాఖ ప్రకృతి వ్యవసాయం, 12. మత్స్య శాఖ: మౌలిక వసతుల కల్పనతో ఆక్వాకల్చర్ లో అధిక ఉత్పత్తులు, 13. ఏపీసీఆర్‌డీఏ: మన అమరావతి ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం, 14. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి: పల్లె పండుగ -పంచాయతీ వారత్సోవాలు, 15. ఇంధన శాఖ: పర్యావరణ సహిత విద్యుత్ వనరుల ఉత్పత్తి లక్ష్యం, 16.ఉద్యానవన శాఖ: డీప్ టెక్నాలజీస్ అనుసంధానంతో ఉద్యానవన ఆంధ్రప్రదేశ్. 17.స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పర్యావరణ రక్షిత స్వచ్ఛాంధ్రప్రదేశ్, 18.రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ: సాంకేతికతో పాలనలో విప్లవాత్మక అడుగులు ఇవన్నీ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించిన శకటాలు.

## వారం - వర్జ్యం

తేది : 27-01-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా. 8.55
మూల ఉ.9.01
వర్జ్యం ఉ.7.24-9.05, 2) సా.6.36-8.12
దు.మ.12.51-1.36, 2) మ.3.06-3.51
శుభసమయం: ఉ.9.40-10.20
సా.3.55-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఇతరుల విషయంలో జోక్యం వద్దు.

**వృషభం :** నూతన గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. కొత్త ఉద్యోగ అవకాశాలు లాభిస్తాయి.

**మిథునం:** పిల్లల విషయమై చింతించ వలసిన అవసరము లేదని గ్రహించి ఊపిరి పీల్చుకుంటారు.

**కర్కాటకం :** ఎలర్జీ, అజీర్తి వంటి స్వల్ప ఇబ్బందుల పట్ల అప్రమత్తంగా ఉండటం చెప్పదగిన సూచన.

**సింహం:** మొండి పట్టుదల ఉపకరించేది కాదని గ్రహించండి. సంఘంలో విశేష గౌరవం లభిస్తుంది.

**కన్య :** మీకు నచ్చిన వ్యక్తులతో ఆనందంగా గడుపుతారు. ఋణాలను కొంతవరకు తీర్చగలుగుతారు.

**తుల :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కుటుంబ సమస్యల నుండి బయట పడతారు.

**వృశ్చికం:** సోదరులు, మిత్రుల నుండి ధన, వస్తులాభాలు పొందుతారు. ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** వ్యాపార విస్తరణకుగాను చేపట్టే చర్యలు కలిసివస్తాయి. పనులు సక్రమంలో పూర్తి.

**మకరం:** మీ ఉన్నతి చూసి ఓర్వలేని వారు అధికమవుతారు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**కుంభం:** విలాసాలకు అర్థికంగా ధనం ఖర్చు చేస్తారు. చిన్న తరహా పరిశ్రమలవారికి అనుకూలం.

**మీనం :** ఒక మంచి కార్యక్రమాలను నిర్వహించడానికి గాను ప్రాణాలను సేకరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమల విజన్-2047 అమలుతోనే మౌలిక సదుపాయాలు

## భక్తుల సేవకు ఉద్యోగులు పునరంకితంకావాలి: గణతంత్రదినోత్సవంలో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుపతి,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతి చెందిన తిరుమల పుణ్యక్షేత్రాన్ని మరింతగా అద్భుతంగా తీర్చిదిద్దేందుకు తిరుమల విజన్ 2047 అమలుతోనే మౌలికసదుపాయాలు కల్పన సులభమవుతుందని టిటిడి ఇఒ జె. శ్యామలరావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతోనే అలిపిరి బేస్ క్యాంప్, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్ పార్కింగ్, నూతన లింకురోడ్డుల నిర్మాణం, సబ్‌వేల నిర్మాణం, రెండు ఆర్టీసి బస్టాండులు, పాతసత్రాల పున:నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంనలుమూలల నుండి వస్తున్న లక్షలాదిమంది భక్తుల సేవకు ఉద్యోగులు పునరంకితంకావాలని ఆయన పిలుపునిచ్చారు. 76వ గణతంత్రదినోత్సవాన ఆదివారం ఉదయం తిరుపతిలోని టిటిడి పరిపాలనభవనం ప్రాంగణంలో ఆయన త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచడం, ఉద్యోగులకు సేవలపై పలు కీలక అంశాలు వెల్లడించారు. దేశవ్యాప్తంగా టిటిడికి అనుబం దంగా ఉన్న ఆలయాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. జాతీయనాయకుల స్ఫూర్తితో టిటిడి ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు మెరుగైన సేవలందించాలని ఇఒ శ్యామలరావు తెలిపారు. టిటిడి నిర్వహణలోని అన్ని ఆలయాల్లో జీయంగార్లు, ఆగమశాస్త్ర నిపుణుల సలహాల మేరకు నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా జరిపిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 4వతేదీ రథసప్తమికి తిరుమలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మహాకుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటుచేసి ఉత్తరాదిభక్తులకు స్వామి వారి సేవలను, దర్శనం కల్పిస్తున్నామన్నారు. భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాలు, లడ్డూల తయారీకి నాణ్యమైన ముడిసరుకులు వినియోగిస్తున్నట్లు చెప్పారు. టిటిడి ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రిలో 40నెలల కాలంలో 3,500 గుండె ఆపరేషన్లు,17 గుండె మార్పిడి చికిత్సలను విజయవంతంగా నిర్వహించగలిగామన్నారు. మరింత ప్రణాళికా బద్ధంగా శ్రీవారిసేవలో మార్పులుతీసుకువచ్చి భక్తులకు చక్కటి ఇతోధిక సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తున్నామని, బ్రహ్మోత్సవాల బహుమానం శాశ్వత ఉద్యోగులకు 15,400 రూపాయలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 7,535 రూపాయలు అందించడం జరిగిందని ఇఒ శ్యామలరావు తెలిపారు.



అంతముందు ఆయన టిటిడి పరేడ్‌గ్రౌండ్‌లో టిటిడి సెక్యూరిటీ సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమా మిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వి.వీరబ్రహ్మం, డిఎల్ఒ వరప్రసాదరావు ,సిఇ సత్యనారాయణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, అదనపు సివిఎస్ఒ శివకుమార్‌రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం



### పాలకడలిలో సప్తగిరులు

రాత్రివేళ మారిన వాతావరణం..వేకువజామున మంచులాగా కురుస్తున్న పొగమంచుతో తెల్లని వెండిమబ్బుల్లో సప్తగిరులు పూర్తిగా మునిగిపోయాయన్నట్లు కమ్మేసింది. మేఘాలు దివినుండి భువికి దిగాయన్నట్లు ఆదివారం ఉదయం అపూరూపకమనీయ దృశ్యం తిరుమల రెండవ ఘాట్ నుండి శేషాచలంకొండలపై పొగమంచుతో హిమగిరుల సుందరం కనువిందుచేసింది.

ఫొటో: టి.శ్రీనివాసులు-తిరుమల,ప్రభాతవార్త



### గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ భారతీయులందరికీ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశం సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజు జనవరి 26 అని అన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మన దేశానికి సమగ్ర దిశానిర్దేశం చేస్తోందని.. రాజ్యాంగ స్ఫూర్తిని శాశ్వతంగా వర్ధిల్లేలా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన దేశ స్వాతంత్ర్యంకోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని రాజ్యాంగాన్ని రచించి మన దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించేందుకు తమ జ్ఞాన సంపదను ధారపోసిన మేధావుల ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి అని అన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలి : సిఎస్ విజయానంద్

**సచివాలయం,జనవరి 26,ప్రభాతవార్త:** సమాజంలోని ప్రతి ఒక్కరూ మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని అప్పుడే రాజ్యాంగ నిర్మాతల కలలు సాకారం అవుతాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాక్ వద్ద జరిగిన కార్యక్రమంలోఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని జాతిపిత మహాత్మాగాంధీ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి,మువ్వన్నెల జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనదని నాటి రాజ్యాంగ నిర్మాత ఎంతో ముందుచూపుతో దేశంలోని పౌరులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు ఆర్థిక అసమానతలను తొలగించేందుకు అన్ని అంశాలను పొందుపర్చి ఒక గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించారని గుర్తుచేశారు. వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర



రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం గౌరవ వందనం స్వీకరిస్తున్న సిఎస్ విజయానంద్

2047నాటికి రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా చేసేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున ప్రణాళికలు అమలు చేస్తుందని ఆయా లక్ష్యాల సాధనకు ప్రభుత్వ యంత్రాంగమంతా కృషిచేయాల్సిన అవసరం ఉందని సిఎస్ విజయానంద్ స్పష్టంచేశారు. ప్రతి ఉద్యోగి,అధికారి చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవారికి సక్రమంగా చేరే విధంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలోసాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి ముకేష్‌కుమార్ మీనా, అదనపు కార్యదర్శి కాళీకుమార్,సిఎస్ఒ మల్లికార్జున,పలువురు సచి

## ఒకరోజు బ్రహ్మోత్సవానికి ముస్తాబవుతున్న తిరుమల

### సామాన్యభక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు

**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** మాఘ మాస సప్తమితిథి ఫిబ్రవరి 4వతేదీ మంగళ వారం ఒకరోజు బ్రహ్మోత్సవంగా ఏడుకొండలపై జరిగే రథసప్తమి పర్వదినానికి తిరుమల ముస్తాబవుతోంది. ఒకేరోజు ఉదయం నుండి రాత్రి వరకు వరుసగా ఏడు వాహనాలపై ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి దర్శనం ఇవ్వనున్నారు. ఈ మినీ బ్రహ్మోత్సవానికి సామాన్యభక్తుల కోసం టిటిడి విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఆలయ పరిసరాల్లోనూ, మాఢవీధుల్లోనూ గ్యాలరీలు, ప్రత్యేక జర్మన్‌షెడ్లు నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. మాఢవీధుల్లో ఫిబ్రవరి 4వతేదీ వేకువజామున నుండి రాత్రివరకు నిరీక్షించే భక్తులకు అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పనపై స్వయంగా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షణలో డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్,



లోకనాథం, భాస్కర్, సిఇ సత్యనారాయణ, విఎస్ ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర పర్యవేక్షణలో భద్రతా పరంగా చర్యలు, ముస్తాబు చేసే పనులు మొదలయ్యాయి. ఆలయం ముందువైపు, మాఢవీధుల్లో వేచివుండే భక్తులకోసం గ్యాలరీలను, జర్మన్ షెడ్లను పూర్తి స్థాయిలో సిద్ధంచేస్తున్నారు. ఆలయ మాఢ వీధుల్లో హారతి ప్రాంతాలు, రంగవల్లులు తీర్చిదిద్దుతున్నారు.

# సంక్షేమ ఫలాలు అందరికీ అందాలి

## రాష్ట్ర శాసనమండలి అధ్యక్షుడు కొయ్యే మోషేన్ రాజు

**సచివాలయం, జనవరి 26,ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందినప్పుడే సమాజంలోని అసమానతలు పూర్తిగా తొలగుతాయని రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ భవనం ప్రాంగణంతో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే మన భారత రాజ్యాంగం ఒకఉత్తమ రాజ్యాంగంగా నిలిచిందంటే అందుకు కారణం మన రాజ్యాంగ నిర్మాతలు ఎంతో ముందు చూపుతో అన్నిఅంశాలను పరిగణనలోనికి తీసుకొని గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించడమేనని చైర్మన్ మోషేన్ రాజు పేర్కొన్నారు. ఆనాడు దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు అనేకమంది వారి ప్రాణాలను ఫణంగాపెట్టారని వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరువరాదని హితవు పలికారు. ప్రజలకు కల్పించిన హక్కుల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్నకుమార్, ఉపకార్యదర్శులు రాజ్‌కుమార్, సుబ్బారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అభిప్రాయవ్యవస్థతోనే భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం

### సమస్యలను అధిగమించి సంతృప్తికర సేవలు

### గణతంత్ర వేడుకలో టిటిడి అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశంనలుమూలల నుండి వస్తున్న భక్తుల నుండి ఎప్పటికప్పుడు మార్పులు,సూచనలపై అభిప్రాయసేకరణ వ్యవస్థ(ఫీడ్‌బ్యాక్‌సిస్టం)ద్వారా అభిప్రాయాలు తీసుకుని చక్కగా సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే మా ధ్యేయమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఉద్ఘాటించారు. స్వామివారి దర్శనాన్ని వీలైనంత త్వరగా చేయించడంతోబాటు వసతి సదుపాయం పారదర్శకంగా కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం తిరుమలలోని గోకులం విశ్రాంతిభవనంలో 76వ గణతంత్రదినోత్సవాన ఆయన జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ మాట్లాడుతూ తిరుమలతిరుపతిదేవస్థానం తిరుమలకు వస్తున్న భక్తులకు వీలైనంత వరకు సంతృప్తికరంగా స్వామివారి దర్శనం చేయించడమే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. శ్రీవారిసేవకుల సహాయంతో అభిప్రాయాలు తీసుకుంటూ మరింతగా భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పిస్తామన్నారు. టిటిడి ఉద్యోగులు సమిష్టికృషితో అంకిత భావంతో పనిచేసి మరింత మెరుగైన సేవలందించాలని ఆయన కోరారు. భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాదాలు, క్యూలైన్ల నిర్వహణ మార్పులు చేపట్టామన్నారు. భక్తులకు మరింత నాణ్యమైన అన్నప్రసాదాలు అందించేందుకు అత్యాధునిక యంత్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలను 6.80 లక్షల మంది భక్తులకు దర్శనం బాగ్యం కల్పించామని, 96శాతంమంది భక్తులు దర్శన ఏర్పాట్లు చాలా బావున్నాయని తెలిపారన్నారు. తిరుమలలో వసతిగదుల కొరతను పరిష్కరించి, మరికొన్ని కాటేజీల్లో మరమ్మతులు త్వరగా పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వెంకయ్యచౌదరి తెలిపారు. ఇటీవల ప్రవేశపెట్టిన ఈ హుండీ విధానం మంచి ఫలితాలు ఇస్తోందన్నారు. అంతకుముందు ఆయన గోకులంలో టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీవిద్యార్థులకు, ఉద్యోగులకు స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, అల్లం సురేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

### హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే విధుల నుంచి తొలగిస్తాం: మంత్రి సవిత



**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** సత్యసాయి జిల్లా సీకే పల్లి బీసీ హాస్టల్ లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ఘటనపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమశాఖాధికారులు భోజనం సదుపాయం కల్పించారు. హెచ్ డబ్ల్యూవోపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మంత్రి సవిత కలెక్టర్ తోనూ. బీసీ సంక్షేమ శాఖాధికారులతోనూ ఫోన్లో మాట్లాడారు. సీకే పల్లి బాలుర హాస్టల్ లో మధ్యాహ్న భోజనం ఎందుకు సమకూర్చలేదని మంత్రి ఆరా తీశారు. హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణి సరికాదని మండిపడ్డారు. తక్షణమే విద్యార్థులకు భోజనం సదుపాయం కల్పించాలని, రాత్రికి కూడా ఎటువంటి లోటూ రానివ్వొద్దని స్పష్టంచేశారు. విద్యార్థులను ఆకలితో బాధపడేలా చేసిన సీకే పల్లి బీసీ బాలుర హాస్టల్ హెచ్ డబ్ల్యూవో నారాయణ స్వామిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఫోన్లో కలెక్టర్ ను మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు భోజనం సదుపాయం కల్పించారు. హెచ్ డబ్ల్యూవోను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ టీఎస్ చేతన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఘటనకు సంబంధించి విచారణ చేపట్టి వివరాలు అందివ్వాలన్నారు. అధికారులపై నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నారని, వారిని కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# రైల్వేలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**గుంతకల్లు రైల్వే,జనవరి 26,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలో ఘనంగా జరిగాయి. స్థానిక రైల్వే క్రీడా మైదానంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి రైల్వేరక్షక దళం,రైల్వే పాఠశాల విద్యార్థులు, భారత స్కౌట్,గైడ్స్ సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కార్మికులకు పంపిన సందేశాన్ని,డివిజన్ సాధిస్తున్న ప్రగతిని వివరించారు. సమావేశంలో అదనపు డిఆర్‌ఎం సుధాకర్,సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,సీనియర్ డిఎస్‌సి మురళీకృష్ణ, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత




రైల్వేలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పతాకావిష్కరణ గావించిన డిఆర్‌ఎం గుప్తా

ఉన్నతాధికారులు క్యాప్రియల్ అరోరా,శ్రావణ్ కుమార్, రామక్రిష్ణ, శ్రీనివాస్, వీరయ్య, యల్లయ్య, సుదర్శన్‌రెడ్డి, రామిరెడ్డి,ఎంకె నగార్, మంగాచార్యులు, చంద్రశేఖర్, సూర్యనారాయణ, మధుసూదనరావు, సీనియర్ సబార్డినేట్లు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రైల్వే ఎస్‌పి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వే ఎస్‌పి రాహుల్ మీనా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిఎస్ ఆర్‌పి హర్షిత,ఐఆర్‌పిలు బివి నాగేష్‌బాబు,బివి రమణ,చిన్నరాయుడు తదితరులున్నారు. రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్యాలయంలోడివిజనల్ కార్యదర్శి ప్రభాకర్,మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో డిఎస్ విజయ్‌కుమార్, ఎస్‌సి,ఎస్‌టి కార్యాలయంలో అధ్యక్షులు సాయిబాబా,డిఆర్‌ఎం కార్యాలయం,డివిజనల్ రైల్వే ఆసుపత్రి,డీజిల్ షెడ్,రైల్వే కోర్టు,స్టేషన్‌లతో పాటు రైల్వేలో వివిధ విభాగాలకు చెందిన డిపో కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

## భక్తుల సేవకు పునరంకితంకావాలి

### ఉత్తమసేవలకు ఉద్యోగులకు వెండి డాలర్లు బహూకరణ

**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:**ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ టిటిడిలో వేలాదిమంది ఉద్యోగులు సేవాభావంతో విధులు నిర్వహిస్తున్నారని, భక్తుల సేవకు పునరంకితం కావాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పిలుపునిచ్చారు. ఆదివారం తిరుపతిలోని టిటిడి పరేడ్ మైదానంలో 76వగణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తుల సేవలో నిరంతరం సేవాభావంతో విధులు నిర్వహిస్తూ మెరుగైన సేవలందించడంలో ముందుంటున్న 36మంది అధికారులు, 267మంది ఉద్యోగులకు 5గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రాలుతో సన్మానించారు. మీ ఉత్తమ సేవలు తోటి ఉద్యోగులకు ఆదర్శమని, భవిష్యత్తులో ప్రతి ఉద్యోగి ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఇఒ, అదనపు ఇఒ సూచించారు. ఈ సందర్భంగా ఎస్వీబిసిలో 7మంది ఉద్యోగులకు కూడా 5గ్రాముల శ్రీవారి వెండిడాలర్లు, ప్రశంసాపత్రం అందజేశారు. వారిసేవలు కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బోర్డుసెల్ డిప్యూటీ ఇఒ ప్రశాంతి, ఏవిఎస్ఒ కళావతి, సివిఎస్ఒ కార్యాలయం సూపరింటెండెంట్ పద్మావతి, ఇఇ నరసింహమూర్తి, తిరుమల డిఇ చంద్రశేఖర్, డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, సిఇ సత్యనారాయణ, జెఇఒ పిఎస్ నటరాజ, ఒంటిమిట్ట ఆలయ డిప్యూటీ ఇఒ నటేశ్‌బాబు,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, తిరుచానూరు పద్మావతి ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్ అందుకున్నారు.



## రాజ్యాంగం స్ఫూర్తికి విఘాతం కలుగకుండా న్యాయ వ్యవస్థ కోగార్డియన్‌గా పని చేస్తుంది

### గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆవరణలో 76వ భారత గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సభికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలుకు ఎటువంటి విఘాతం కలుగకుండా న్యాయ వ్యవస్థ కో గార్డియన్ లా పనిచేస్తున్నదన్నారు. అటువంటి వ్యవస్థలో పనిచేసే న్యాయమూర్తులు, న్యాయవాదులు ఎంతో బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ కోర్టు గదులకే పరిమితం కాకుండా గ్రౌండ్ రియాలటీలను అర్థం చేసుకుని దానికి తగ్గట్టుగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రాష్ట్ర న్యాయవాదుల మండలి అధ్యక్షుడు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజా స్వామ్య వ్యవస్థ మనుగడ సాగించడంలో న్యాయ వ్యవస్థ కీలక భూమి పోషిస్తున్నదన్నారు. హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి సంరక్షకుల బాధ్యత న్యాయవాదులపై ఉందన్నారు.

ఈ గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పలువురు న్యాయమూర్తులు డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాప్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ శ్రీనివాస శివరాం. పలువురు రిజిస్ట్రార్లు బార్ అసోసియేషన్ బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజనంపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** సత్యసాయి జిల్లా సికేపల్లి వసతి గృహంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌తో సీఎం చంద్రబాబు మాట్లాడారు. వసతి గృహంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వార్డెన్, సంబంధిత ఉద్యోగులు వండకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం తెలిసిన వెంటనే విద్యార్థులకు భోజనం సమకూర్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేసి నిర్లక్ష్యం వహించిన అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తక్షణమే విద్యార్థులకు భోజనం సదుపాయం కల్పించాలని, రాత్రికి కూడా ఎలాంటి లోటూ రానివ్వొద్దని స్పష్టం చేశారు.

# సమష్టి కృషితో జిల్లాను నం.1గా నిలుపుదాం..

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యున్నత ప్రజాస్వామ్యం, గణతంత్ర దినోత్సవం స్ఫూర్తితో స్వర్ణాంధ్ర 2047 ఆశయాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో జిల్లా ప్రగతికి ఐక్యతతో టీమ్ ఎన్టీఆర్‌గా సమష్టిగా కృషిచేద్దామంటూ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఆదివారం 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విజయవాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ. అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహంతో పాటు విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ తిరువూరు ఆర్డీవో కె.మాధురి రైరల్ జోన్ డీసీపీ కేంఎ మహేశ్వరరాజు తదితరులతో కలసి పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పది సూత్రాల వృద్ధి సోపానాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన విజన్ డాక్యుమెంట్‌లోని లక్ష్యాల సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన, సంకల్పం చెప్పుకోవాల్సిన అవసరముందున్నారు. పేదరిక నిర్మూలన ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి ఇంటింటికి నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ శక్తి-ఇంధనాల వ్యయ నియంత్రణ అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానలతో స్వర్ణాంధ్ర అన్ని దశల్లో సమగ్ర సాంకేతికత మార్గదర్శక సూత్రాల స్ఫూర్తిగా పనిచేయాలని సూచించారు. అన్ని రంగాల్లోనే జిల్లాను నెం.1గా నిలిపేందుకు కృషిచేద్దామని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు సిబ్బంది, వ్యక్తి గతంగా బృందంగా సామాజిక సేవలో భాగ స్వాములవుతున్న విశిష్ట వ్యక్తులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. రెవెన్యూ పోలీస్, వైద్య ఆరోగ్యం, మునిసిపల్ వ్యవసాయం పరిశ్రమలు ఇలా వివిధ శాఖల అధికారలుతో పాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మొత్తం 517 మందికి కలెక్టర్ లక్ష్మీశ ప్రశంసా పత్రాలు అందజేశారు. విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ తిరువూరు ఆర్డీవో కె.మాధురిప్రశంసా పత్రాలు అందుకున్నారు.

27-1Pg6exHMNWJQE.qxdO/P:27-1Pg6exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1



## పద్మ పురస్కార గ్రహీతలకు సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పద్మ పురస్కారాలకు ఎంపికైన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, కళాకారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. వైద్యరంగంలో అందించిన సేవలకు గాను పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్న గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్, ఏఐజీ హాస్పటల్స్ వ్యవస్థాపకులు డాక్టర్ దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి కి అలాగే, పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన నటులు, ఎమ్మెల్యే బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ద్వారా సామాజిక సేవారంగంలో ఉన్న నందమూరి బాలకృష్ణ కి, పద్మశ్రీకి ఎంపికైన సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మకి , దళిత నాయకులు, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కి ఇంకా విద్య, సాహిత్య రంగంలో ఎనలేని కృషి చేసి పద్మ శ్రీ పురస్కారానికి ఎంపికైన కెఎల్ కృష్ణకి, వాదిరాజు రాఘవేంద్రాచార్య పంముఖి కి శుభాకాంక్షలు తెలిపారు. తమ నటన,అభినయంతో కోట్లాది ప్రేక్షకుల మనసులు గెలిచిన కళామతల్లి ముద్దుబిడ్డలు పద్మభూషణ్‌కు ఎంపికైన ఎస్ అజిత్ కుమార్, శోభన చంద్రకుమార్‌కి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు చెప్పారు. బుర్రకథ కళాకారులు, జానపద కళాకారులను ఎందరినో తెలుగునేలకు అందించిన స్వర్గీయ మిరియాల అప్పారావు కి మరణానంతరం పద్మ పురస్కారం లభించడాన్ని వారి సేవలకు దక్కిన గౌరవంగా ముఖ్యమంత్రి కొనియాడారు.



కనక దుర్గమ్మపై శంకర నారాయణ రచించి పాట ఆడియోను విడుదల చేస్తున్న దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్

## కనక దుర్గమ్మపై శంకర నారాయణ రచించిన పాట ఆడియో విడుదల

**విజయవాడ,జనవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** సకల జన శ్రేయసీ,అమ్మలకు అమ్మ శ్రీకనకదుర్గమ్మ కీర్తించడమంటే అనంత అలౌకికానందం పొందడమని ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖ కమీషనర్ రామచంద్రమోహన్ అన్నారు.అమ్మవారిని స్తుతిస్తే రాసే భక్తిగీతాలకు దేవాదాయశాఖ ప్రోత్స హిస్తోందన్నారు. ప్రముఖ పాత్రికేయుడు హాస్య బ్రహ్మ డాక్టర్ శంకర నారాయణ కనక దుర్గమ్మ పై రచించిన పాట ఆడియోను ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖ కమీషనర్ రామ చంద్రమోహన్ ఆదివారం కనకదుర్గమ్మ ఆలయం లోని తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంతో తన్మయంతో ఈ పాటను రచించిన హాస్యబ్రహ్మ శంకర నారాయణ అభినందనీయులన్నారు. దుర్గమ్మ పై మరిన్ని రచనలు చేస్తే తాము ప్రోత్స హిస్తామని ఆయన అన్నారు. కొన్నేళ్ల క్రితం శంకర నారాయణ రచించిన కనక దుర్గ శతకం చూసి సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

ఈ రోజు ఆవిష్కరిం చిన శంకరనారాయణ పాటను స్వరపరిచి, గానం చేసిన పాటల రచయిత రాయారావు విశ్వేశ్వర్ రావును, పాటకు సంగీతం అందించిన దోర్బల లిఖిత్‌ను, రాయారావు శివానీని అభినందించారు.



సలామ్ సైనికా 'సినిమా ట్రైలర్ ను విడుదల చేసి ప్రసంగిస్తున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

## సలామ్ సైనికా సినిమా ట్రైలర్‌ను విడుదల చేసిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రక్షణ కోసం అహర్నిశం శ్రమిస్తున్న మన దేశ సైనికులు వారి కుటుంబాల సంక్షేమం ఇతివృత్తంగా చిరుగుపాటి క్రియేషన్స్ బ్యానర్ పై చిగురుపాటి సుబ్రమణ్యం దర్శకత్వంలో నిర్మించిన దేశభక్తి పూరిత'సలామ్ సైనిక్గా చిత్రం ట్రైలర్ ను ఆదివారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలో రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు విడుదల చేశారు.అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ సలామ్ సైనికా చిత్రం దేశం లోపల వెలుపలా శత్రువులతో పోరాడి మరణించే మన సైనికుల విషయంలో ప్రతి భారతీయుడు ఎటువంటి బాధ్యతతో ఉండాలనే ఇతివృత్తంతో కూడినదని చెప్పారు.శత్రువులతో పోరాడే సమయంలో దురదృష్ట వశాత్తు ఎవరైనా సైనికులు చనిపోతే దేశం కోసం వారు చేసిన త్యాగాన్ని దేశ ప్రజలు పూర్తిగా గుర్తించి అలాంటి కుటుంబాలు నిర్లక్ష్యానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత దేశ పౌరులమైన మనందరిపైనా ఉందనే విషయాన్ని గుర్తు చేసే రీతిలో ఈచిత్ర నిర్మాణం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈసినిమా మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే చిత్రీకరించారని దీనిలో 200 మంది వరకూ కొత్త నటీనటులు నటించారని అన్నారు. ఈచిత్రంలో కధానాయకులుగా దేవ్,సాయి మరియు సురేశ్ నంటించగా కథానాయికలుగా శ్రీభవ్య,సోనీ రెడ్డి నటించారని తెలిపారు.నేడు మనరక్షణ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉండి వారు దేశ సరిహద్దుకు వెలుపల, లోపల అహర్నిశం శ్రమించి కాపాడడంతోనే మనం ఇంత ప్రశాంతంగా జీవనం సాగించ గలుతు తున్నామని అందుకు ప్రతి ఒక్కరూ మన సైనిక వ్యవస్థకు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని సూచించారు.మన దేశ సైకనికులపై రూపొందించిన ఈసలామ్ సైనికా చిత్రాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు. సలామ్ సైనికా చిత్ర దర్శకుడు చిగురుపాటి సుబ్రమణ్యం మాట్లాడుతూ భారత సైనికులు అహర్నిశలు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి మనలను కాపాడుతున్నారని వారికి మన వంతుగా కలిసి సహాయపడాలనే ఉద్దేశ్యంతో ఈచిత్రాన్ని రూపొందించినట్టు తెలిపారు. సైనికులు చనిపోయినప్పుడు వారి భార్య పిల్లలు అనాథలు అవుతున్నారని వారికి అండగా వుండే బాధ్యత ప్రతీ భారతీయుడు తీసుకోవాలని సలామ్ సైనిక సినిమాలో ఆవిషయాన్నే తెలియ చేశానని అన్నారు.ఈకార్యక్రమంలో ఉప సభాపతి కె.రఘురామ కృష్ణ రాజు,20 సూత్రాల కమిటీ చైర్ పర్సన్ లంకా దినకర్,రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్న కుమార్,అసెంబ్లీ అధికారులు,సలామ్ సైనికా చిత్ర ప్రతినిధులు పాల్గొన్నారు.



## దుర్గమ్మ ఆలయంలో గణతంత్ర దినోత్సవం

జాతీయజెండాకు వందనం సమర్పిస్తున్న డిప్యూటి ఇఒ

**ఇంద్రకీలాద్రి, జనవరి 26, ప్రభాతవార్త :** దుర్గమ్మ వారి ఆలయం ఘాట్‌రోడ్డులోని ఓం టర్నింగ్ పాయింట్ వద్ద భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు జాతీ య జెండాను ఆవిష్కరించి వందనం సమర్పిం చారు. దేవస్థానం సెక్యూరిటి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం చిన్నారులకు, భక్తులకు శ్రీ అమ్మవారి ప్రసాదం పంపిణీ చేశారు.

**దుర్గమ్మ సేవలో గవర్నర్ కార్యదర్శి:** దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర గవర్నర్ కార్యదర్శి డా ఎం హరిజవహర్‌లాల్ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి జ్ఞాపిక, ప్రసాదం, శేషవస్త్రంలను ఇఓ కె రామచంద్ర మోహన్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



గవర్నర్ కార్యదర్శి ఎం. హరి జవహర్‌లాల్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# ధార్మిక దివ్యక్షేత్రంలో 76వ గణతంత్రదినోత్సవాలు

**శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త:** ధార్మిక దివ్యక్షేత్రం,పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి గురువారం 76వ గణ తంత్రదినోత్సవ వేడుకలతో కళ కళ లాడింది.వాడ వాడల్లో మువ్వనెల జెండా రెప రెపలాడింది.దేవాలయం, మసీదులు,చర్చిల్లో గణ తంత్ర దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు. శ్రీకాళహస్తిలోని ద స్కూల్ ఆవరణలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆర్‌డిఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి వందనసమర్పణ గావించారతు. వివిధ శాఖల సారధ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లోనూ, బిక్షాల గాలిగోపురం సమీపంలోని గాంధీజీ విగ్రహం వద్ద,తెలుగుదేశం పార్టీకార్యాలయంలో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేసి వందన స్వీకారం చేసారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ నాడు మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లౌకిక రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. ఆయన అందించిన రాజ్యాంగం మేరకు మనం పరిపాలించుకుంటూ ముందుకు వెళుతున్నామని వివరించారు. ప్రభుత్వ ఫలాలు ప్రతి ఒక్కరికి అందించుటకు ప్రయత్నిస్తున్నామని వివరించారు.



శ్రీకాళహస్తీశ్వరాయం, జామియా మస్‌జిద్ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి, శ్రీకాళహస్తీశ్వరాలయం నియోజకవర్గానికి రెండు కళ్ళు అన్నారు. రెండు శాఖలు సమన్వయంతో పని చేస్తే తనకు,ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్నారు.

**మసీదులు,మందిరాల్లో గణతంత్ర దినోత్సవం వేడుకలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలనా భవనం వద్ద వేదపండితులు, అర్చకులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఇఓ టి.బాపిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి భరత మాత చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను వివరించారు. కాగా పట్టణంలోని జామీయా మస్‌జిద్ వద్ద ముస్లింలు ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ పలు మసీదులకు చెందిన మత గురువులు కలసి జాతీయ జెండాను ఎగురవేసి డాక్టర్ అంబెద్కర్ అందించిన రాజ్యాంగానికి సంబంధించి వివరించారు. శ్రీకాళహస్తికి చెందిన ముఫ్తీ నయిం సాహెబ్,జిల్లా జమియత్ ఉలమ అధ్యక్షుడు మౌలానా అహమ్మద్ హుసేన్,ఖాజీ మున్నా, మసీదు ఉపాధ్యక్షుడుఖలీల్ హుసేని, మౌలానా రేహాన్,మహబూబ్‌బాషా, మీర్జా, ఉమర్, అబ్దుల్ కలాం,నాసిర్, ఇస్మాయిల్, తెలుగుదేశం నాయకులు తదితరుల సారధ్యంలో గణతంత్ర దినోత్సవంను కన్నుల పండువగా నిర్వహించారు.మసీదు ఎదురుగా మువ్వనెల జెండాల పందిరి వేసారు. కాగా పట్టణంలోని బేరివారి మండపం వద్ద బిజెపి నాయకుడు రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో జాతీయ జెండాను ఎగుర వేసారు. భరతమాత పటానికి పుష్పాంజలి సమర్పించారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయజెండాను కమిషనర్ బియస్ గిరికుమార్ జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేసారు. సిబ్బంది ప్రజలకు జవాబుదారి తనంతో పని చేయాలన్నారు.ఎవరి బాధ్యతలు వారు నిర్వర్తించి పని చేస్తే అందరికి మంచి పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో సిబ్బంది, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొబ్బిలిపేట వైఎస్సార్సీ నాయకుడు దారుణ హత్య

## మాటు వేసి హత్య చేసినట్లు అనుమానాలు, దుండగుల కోసం గాలింపు

**ఆముదాలవలస (శ్రీకాకుళం జిల్లా), జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలం బొబ్బిలిపేట గ్రామ పొలిమేరల్లో వైసీపీ నాయకుడు గురుగుబెల్లి చంద్రరావు అలియాస్ చంద్రయ్య (47) శనివారం సాయంత్రం దారుణ హత్యకు గురయ్యారు. దుండగులు మాటు వేసి హతమార్చినట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా హత్య ఉదంతం తెలిసి బొబ్బిలిపేట గ్రామం ఉలిక్కి పడింది. గతంలో జరిగిన సంఘటనలు ఒక్క సారిగా తెరపైకి వచ్చాయి. పాతకక్షలా, రాజకీయ కక్షలా, మరింకేదైనా కోణం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతన్నాయి. ఎప్పటిలాగే శ్రీకాకుళం చైతన్య కళాశాలలో ఇంటర్మీడియెట్ చదువుతున్న కుమార్తె తన్మయిని ఇంటికి తెచ్చే క్రమంలో స్కూటీ పట్టుకుని వాటర్ క్యాన్‌తో సీపీఎస్ రోడ్డుకు వస్తున్న మార్గమధ్యలో శనివారం సాయంత్రం సుమారు 6.30 ప్రాంతంలో భాగమ్మ చెరువు శివారులో దుండగులు మాటు వేసి హతమార్చినట్లు స్థానికులు గుర్తించారు. 9 గంటలవుతున్నా ఇంటికి తిరిగి రాకపోవడంపై భార్య ఈశ్వరమ్మ ఫోను చేయగా సెల్ స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చి తమ బంధువులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఈశ్వరమ్మ సుమారు రాత్రి 10 గంటల సమయంలో పోలీస్ స్టేషన్‌కు వచ్చి భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామ పొలిమేరలోని బాగమ్మ చెరువు దరి రోడ్డు ప్రక్కన చంద్రయ్య చెప్పు కనిపించింది. మరి కొంచెం ముందుకు వెళ్లి చూడగా చెరువు లోపల మరో చెప్పుతో పాటు వాటర్ క్యాన్ కనిపించింది. ముందు భాగంగా విగత జీవిగా పడి ఉన్న చంద్రయ్య మృతదేహం గుర్తించారు. హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన సీఐ సత్యనారాయణ, ఎస్సై బాలరాజు హత్యకు గల కారణాలను అన్ని కోణాల నుంచి విశ్లేషిస్తున్నారు. క్లూస్ టీం రప్పించారు. అదే ప్రాంతంలోని సీసీ టీవీ పుటేజ్‌లను పరిశీలించారు. **హంతకులను గుర్తించాలి:** చంద్రయ్యను దారుణంగా హత్య చేసిన హంతకులను పోలీసులు గుర్తించి తగు చర్యలు చేపట్టాలని ఆముదాలవలస వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ కోరారు.



గురుగుబెల్లి చంద్రరావు (ఫైల్)

# గణతంత్ర వేడుకల్లో ఆకట్టుకున్న పోలీసు జాగిలాల విన్యాసాలు

## తిలకించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు, ఇతర ప్రముఖులు

**అనంతపురం, జనవరి 26 ప్రభాతవార్త బ్యూరో:** స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోలీసు జాగిలాలైన లియో, వాగా, షైనీ, విక్కీలు ముందుగా ఈ వేడుకలకు ముఖ్య అతిథి అయిన జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్‌లకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం చేశారు. విన్యాసాలలో భాగంగా, మత్తుపదార్థాలు ఉంచిన బాక్సులను వెలికి తీశాయి. పెద్ద పెద్ద ప్రమాదాలను తప్పించడానికి ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది. ఆ తర్వాత తన కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా దాటుకుంటూ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపయోగపడే హార్డిల్స్ జంపు విన్యాసాలను సులువుగా చేశాయి. అనంతరం అపరిచిత వ్యక్తులు ఇచ్చే ఆహారాలను పోలీసు జాగిలాలు స్వీకరించకుండా తిరస్కరించే విన్యాసం వీక్షకులను ఆకట్టుకుంది. ఈ నాలుగు జాగిలాలు పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను పసిగట్టడం, హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నింధితులను గుర్తించడం కోసం మంగళగిరి ప్రత్యేకంగా 8 నెలల శిక్షణ కూడా పొందాయి. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఎ.ఆర్.అదనపు ఎస్పీ, డిఎస్పీల పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ జాఫర్ ఆధ్వర్యంలో డాక్టర్ హ్యాండ్లర్స్ సూర్యనారాయణ, మనోహర్, బీమ్లా నాయక్, చాంద్ టపాలు జాగిలాల విన్యాసాలకు మంచి తర్ఫీదునిచ్చారు.



# మానసిక, సామాజిక సంఘర్షణల పరిష్కారానికి తత్త్వశాస్త్రం, శాస్త్రయోగాలే అవశ్యం

**17 వ అంతర్జాతీయ కాంగ్రెస్ అఫ్ సోషల్ ఫిలాసఫీ ( ICSP ) మరియు 11 అంతర్జాతీయ కాంగ్రెస్ అఫ్‌యోగ అండ్ స్పిరిచువల్ సదస్సులో వక్తలు**

**విశాఖపట్నం, జనవరి 26 ప్రభాతవార్త:** మానసిక, సామాజిక సంఘర్షణల పరిష్కారానికి తత్త్వశాస్త్రం,శాస్త్రయోగాలే అత్యంత ఆవశ్యకమన్నారు. ఆంధ్ర విశ్వకళాపరిషత్ తత్త్వశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 17 వ అంతర్జాతీయ కాంగ్రెస్ అఫ్ సోషల్ ఫిలాసఫీ ( ICSP ) మరియు 11 అంతర్జాతీయ కాంగ్రెస్ అఫ్ యోగ అండ్ స్పిరిచువల్ స్పైన్స్ సంయుక్త నిర్వహణలో సామాజిక తత్త్వశాస్త్రం వారి సౌజన్యంతో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశం నిర్వహించబడింది. తత్త్వశాస్త్ర విభాగాధిపతి ఆచార్య వానపల్లి వెంకట్రావు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ మొదటి బిసి కమీషన్ ఛైర్మన్ బి యస్ రాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మానవునికి కూడు, గుడ్డ ,నీడ,విద్య వైద్యం వంటి కనీస అవసరాలు అందరికీ సమానంగా అందవలసిన అవసరం ఉందని అవి అందని వారిగూర్చి పరిశీలన చేయటమే నిజమైన సోషల్ ఫిలాసఫీ అన్నారు.స్త్రీ,పురుషుల మధ్య అంతరం లేకుండా సమానమైన వేతనం అందించాల్సిన అవసరం ఉందని అసమానతలు లేని సమసమాజ సాధనే ఫిలాసపర్ల లక్ష్యంగా మారాలన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసిం హారావు మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సు నిర్వహించటం ఎంతో శ్రమతో కూడుకున్నదని కాని శాఖాధిపతి వి వెంకట్రావు అధ్యాపకుల, పరిశోధకుల, స్నాతకోతర విద్యార్థుల సహ కారంతో విజయవంతం చేయటం ఆనందంగా ఉందని వారిని అభినం దించారు.ముఖ్యంగా విద్యార్థులు ఇటువంటి సదస్సులలో పాల్గొని పత్ర సమర్పణ చేయటం వలన వారిలో సృజనశీల తతో పాటు పరిశోధనా దృక్పధం వృద్ధి చెందు తుందన్నారు.

ఆత్మీయ అతిథిగా హాజరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత డా కూటికుప్పల సూర్యారావు మాట్లాడుతూ అనేక శారీరక రుగ్మతలకు మనస్సు మూల కారణమని దానిని అధిగమించాలంటే శక్తి యోగ మరియు ఆధ్యాత్మికతలు కలగలిపిన శక్తి యోగ,శాస్త్ర యోగ ల అధ్యయనం ఆవశ్యకమని నొక్కి వక్కాణించారు .మరొక ఆత్మీయ అతిథిగా హాజరైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య పి జార్జి విక్టర్ మాట్లాడుతూ ఆధునిక విద్యా రంగంలోసామాజిక తత్త్వ శాస్త్రం మరియు యోగ పాత్ర ఎంతో ఉందన్నారు. ఆచార్య బసవరాజు సిద్ధాశ్రమ మాట్లాడుతూ ధార్మిక సంస్థలు విద్యా ఉద్యోగ రంగాల్లో అదేవిధంగా వైద్య రంగంలో ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని కోరారు. సదస్సు సంచాలకులు ఆచార్య వానపల్లి వెంకట్రావు మాట్లాడుతూ వివిధ దేశాల మరియు విశ్వవిద్యాలయాలనుండి, కళా శాలల నుండి ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనటం ఆనందం కల్గిస్తుందని, దాదాపు 100 మందికి పైగా తమ పరిశోధనా పత్రాలు సమర్పించారని వాటినన్నింటిని పుస్తకరూపంలో తీసుకురావటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ అఫ్ ఛైర్మన్ డా బూసి వెంకటస్వామి,గౌరవ ఆచార్యులు ఎం వీ కృష్ణయ్య,డా పుట్టరాజ్,డా రాఘవేంద్ర ,ఆచా ర్యులు డా ముసుగు ప్రసాద్ ,డా వీరభద్ర రావు,డా కళ్యాణి,డా పద్మజ,డా దేవదానం,డా రజని,డా ద్రాక్షాయణి,డా శ్రీను,గొలగాని నిర్మల, గాలి చైతన్య కుమార్ , ఏ రాజారామ్ కుమార్ ,కె మహాలక్ష్మి ,శైలజ ,విజయరాణి ,రమేష్ ,సతీష్ ,విజయ్ ,నాజర్ ,కోటి మరియు పరిశోధక విద్యార్థులు,స్నాత్తకోతర విద్యార్థులు ,అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పద్మభూషణ్ అవార్డుకు ఎంపికైన బాలకృష్ణకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభినందనలు

**హైదరాబాద్ (పంజగుట్ట), జనవరి 26, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆదివారం జూబ్లీ హిల్స్ లోని సినీనటుడు నంద మూరి బాలకృష్ణ నివా సానికి వచ్చారు. పద్మ భూషణ్ అవార్డుకు ఎంపికైన ఆయనను వారి నివాసంలో కలిసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విష యాలపై చర్చించుకున్నారు. అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వం అవార్డులతో సత్కరించడం అభినందనీయమని బాలయ్య కిషన్‌రెడ్డితో వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.



## నేడు జస్టిస్ ఘోష్ విచారణకు కె.రఘు

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వైఫ ల్యంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పిసిఘోష్ సోమవారం విద్యుత్ నిపుణులు కె.రఘును బూర్గుల రామ కృష్ణారావు భవనంలో జరిగే బహిరంగ విచారణకు హాజరుకావాలని నోటిసులు జారీచేసింది.విద్యుత్ నిపుణులు కంచర్ల రఘు గతంలో హాజరై పిసి ఘోష్‌కు ఏడవ బ్లాక్ లోని 12 పియర్లు తొలగించి కట్టాల్సిందే అని దీనికి డైమండ్ కటింగ్ ద్వారా నెమ్మదిగా తొలగించాలని సూచించారు. కాళేశ్వరం రీ ఇంజనీరింగ్ భారీ తప్పిదంగానే కంచర్ల రఘు అభిప్రాయాలు జస్టిస్ ముందు నేడు వెల్లడించే అవకాశం ఉంది.



దేవి ప్రసాద్, పొట్నూరు కృష్ణచైతన్య(ఫైల్)

## సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు మృతి

**శ్రీకాకుళం, జనవరి 26 ప్రభాతవార్త:** సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు ఆదివారం మృతి చెందారు. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా గార మండలం కళింగపట్నం పంచాయతీ కల్లిపేట గ్రామానికి చెందిన పొట్నూరు కృష్ణ (29), అదే గ్రామానికి చెందిన ముంత దేవీ ప్రసాద్ (20)లు ఆదివారం ఉదయం 9.30 గంటలకు సముద్ర స్నానానికి వెళ్లారు. వీరితో పాటు మరో ఐదుగురు కూడా సముద్ర స్నానానికి వెళ్లారు. వీరిద్దరు ప్రతి ఆదివారం సముద్ర స్నానానికి వెళ్లడం వీరికి అలవాటు. ఆదివారం అమావాస్య కావడంతో సముద్రం పోటు ఎక్కువగా ఉండడంతో లోతు తెలుసుకోలేక లోపలకు వెళ్లి మునిగిపోయారు. మిగతా ఐదుగురు వెనక్కి వచ్చేసారు. వీరిద్దరిలో పొట్నూరు కృష్ణచైతన్య సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. ప్రస్తుతం ఈయన ఇంటి వద్ద వర్క్ ఫ్రం హోం చేస్తున్నాడు. ఈయనకు భార్య, 8 నెలలపాప, తల్లిదండ్రులు ఉన్నారు. అలాగే ముంత దేవీప్రసాద్ నాలుగు నెలల క్రితం సీమెన్‌గా పనిచేసి ఇంటికి వచ్చాడు. ఈయనకు తండ్రి ఉన్నారు. ఈ రెండు మృతదేహాలకు కళింగపట్నం పోర్టు హాస్పిటల్‌లో పోస్టుమార్టం నిర్వహించారు. కృష్ణచైతన్య తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార ఎస్సై జనార్ధన్ తెలిపారు.

## నేడు యాజమాన్యానికి తెలంగాణ ఆర్‌టిసి జెఎసి సమ్మె నోటీసు

### ఆర్టీసి పరిరక్షణ, ప్రభుత్వంలో విలీనం ప్రధాన డిమాండ్లు

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** ఆర్‌టీసీ పరిరక్షణతోపాటు ప్రభుత్వ హామీల అమలు కోసం నేడు(సోమవారం) సమ్మె నోటిస్ ఇవ్వాలని టీజీఎస్‌ఆర్‌టీసీ జేఏసీ నిర్ణయించింది. కొద్ది రోజుల క్రితం జరిగిన రాష్ట్ర జేఏసీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్‌టీసీ పరిరక్షణ కోసం సమ్మె నోటీ ఇవ్వాలని తీర్మానం చేసినట్టు జేఏసీ ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న .. ఆర్‌టీసీ ఉద్యోగులకు ఇచ్చిన ప్రధాన హామీలైన ప్రభుత్వంలో ఆర్‌టీసీ ఉద్యోగుల విలీనం, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేత, 2021 నుంచి వేతన సవరణతో అమలు చేయలేదు. దాంతోపాటు అతి ముఖ్యమైన .. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి ఆంగట్లో సరుకుల్లాగ రోజుకొక డిపో చొప్పున ప్రవేటు ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో కార్పొరేట్ సంస్థలైన జేబీఎం, ఒలేక్ట్రాలకు ధారాదత్తం చేస్తుందని జేఏసీ విమర్శిస్తోంది. ఎలక్ట్రిక్ బస్సులకి ఈ ప్రభుత్వం ఒక్క పైసా పెట్టుబడి పెట్టలేదు, ఆర్‌టీసీ సంస్థ కొనలేదు అలాంటప్పుడు ఈ బస్సులను హంగులు ఆర్భాటలతో ప్రారంభించే హక్కుప్రభుత్వానికి, ప్రభుత్వ మంత్రులకి ఎక్కడిదని జేఏసీ నాయకులు ప్రశ్నించారు. ఈ ప్రవేటు బస్సులను ప్రభుత్వ బస్సులుగా ప్రజలను, తెలంగాణ సమాజాన్ని నమ్మించాడానికి చేస్తున్న చర్యగా జేఏసీ భావిస్తోంది. ఎల్కక్ట్రిక్ బస్సుల వలన ఆర్‌టీసీ సంస్థలో వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒక బస్సుకు 5 మంది చొప్పున బడుగు, బలహీన వర్గాలకు చట్టప్రకారం ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయి పూర్తిగా ప్రవేటు వ్యక్తుల చేతిలోకి నెట్టి వేయబడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. గత యూపిఏ ప్రభుత్వం జెన్నారం (జేఎన్ఎన్‌యూఆర్ఎం) బస్సులను ఆర్‌టీసీకి కొనిచ్చిన మాదిరిగా ఈ ఎల్కక్ట్రిక్ బస్సులను ఆర్టీసీకి కొనిచ్చి ప్రజా రవాణాను కాపాడాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారిగా ఉద్యమ కార్యచరణలు చేపట్టి ప్రభుత్వానికి, ఆర్‌టీసీ యాజమాన్యానికి మెమోరాండంలను సమర్పించినప్పటికి ఇప్పటి వరకుఎలాంటి స్పందన లేకపోవడంతో సమ్మె బాట పట్టాలని జేఏసీ నిర్ణయించింది.

# ఆ 90వేల మంది సరిహద్దులకే!

## ప్రభుత్వ వ్యయం తగ్గించే చర్యల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 26:** రిపబ్లికన్‌నేత డొనాల్డ్ ట్రంప్ పదవిచేపట్టినప్పటి నుంచి ప్రభుత్వ వ్యయాలు తగ్గించే కార్యాచరణ చురుగ్గా ముందుకు తీసుకువెళుతున్నారు. దేశంలో పన్నులు వసూళ్లు చేసే ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసెస్‌లో కొత్తగా చేరిన 90వేల మంది ఏజెంట్లను సరిహద్దులకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. లాస్‌వెగాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన వెల్లడించారు. వారిలో 88 వేలమందికి ఉద్యోగాలు ఇవ్వడమో లేక నియమించుకునేందుకు ప్రయత్నించడమో చేసాం. ఇపుడు వారిని తొలగించడమో లేదా సరిహద్దులకు పంపించడమో చేసే ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. వారికి తుపాకులు ఇచ్చి బోర్డర్స్‌కు పంపించడమే సరైన పని అని భావిస్తున్నట్లు ట్రంప్ అన్నారు. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన కొన్ని గంటల్లోనే ఫెడరల్ ఉద్యోగుల నియామకాలను 90రోజులపాటు స్తంభింపచేస్తూ ఆదేశాలు జారీ చేసారు. జాతీయభద్రత, ప్రజారక్షణ విభాగాలకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. కానీ ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ విభాగం మాత్రం ట్రంప్ కార్యవర్గం డిపార్టుమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ ఆదేశాలు ఇచ్చేవరకూ ఆపేయాలి. మరోవైపు ట్రంప్ కొత్తతరహా ఎక్స్‌టర్నల్ రెవెన్యూ ఆఫీస్ ప్రారంభిస్తున్నారు. విదేశాల నుంచి పన్నులు ఇతర మార్గాల్లోవచ్చే ఆదాయాలను అదే వసూలు చేస్తుంది. తాజాగా అమెరికాలో కొత్తప్రభుత్వం కెనడా, మెక్సికోలపై భారీగా ట్యారిఫ్ విధించనున్నది. వీటిని కూడా ఆ కార్యాలయమే చూసుకుంటుంది. మరోవైపు అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇంక్లూజన్ ప్రోగ్రామ్‌లను నీర్వీర్యంచేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకంచేసారు. ఈక్రమంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. ఈ మెమోప్రకారం డైవర్సిటీ ఈక్విటీ ఇంక్లూజన్ సిబ్బంది అందరినీ వేతనంతోకూడిన సెలవుపై పంపించాలని సంబందిత ఏజెన్సీలకు ఆదేశాలు వెళ్లాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్‌పేజీలను కూడా ఈ గడువులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టంచేసారు. అదే సమయంలో డిఈఐ శిక్షనను తక్షణమే ముగించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

**ఇజ్రాయెల్‌కు ఎంకె-84 బాంబుల సరఫరాకు ఓకే:** గాజాలో విధ్వంస తీవ్రతను తగ్గించేందుకు గత బైడెన్ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పక్కనపెట్టారు. ఇజ్రాయెల్‌కు రెండువేల పౌండ్ల బరువున్న బాంబులను అమెరికా సరఫరాచేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయాన్ని శ్వేతసౌధం వర్గాలు వెల్లడించాయి. రానున్న రోజుల్లో దాదాపు 1800 ఎంకె-84 బాంబులను ఇజ్రాయెల్‌కు సరఫరాచేస్తారు. వీటిని బంకర్ బస్టర్లు అని కూడా పిలుస్తారు. ట్రంప్‌నిర్ణయాన్ని ఇప్పటికే పెంటగాన్‌ప్రతినిధులు ఇజ్రాయెల్‌కు వెల్లడించారు. గతంలో ఈ బాంబులను జనావాసాలపై వాడుతున్నారని ఆందోళనలు వ్యక్తం కావడంతో బైడెన్ వీటిని నిలిపేసారు. దీనితో అవి గోదాముల్లోనే ఉండిపోయాయి. ఈ నిర్ణయంతో ఇరుదేశాలమధ్య సంబంధాలు దెబ్బ



తిన్నాయి. ఇజ్రాయెల్‌స్వయంగా దేశంలో ఈ బాంబులను తయారుచేసుకోవాలని నిర్ణయించింది కొన్ని రక్షణ సంస్థలకు కాంట్రాక్టులు కూడా ఇచ్చింది. వాస్తవానికి గతంలోనే సుమారు 10వేలకుపైగా ఎంకె-84 బాంబులను ఇజ్రాయెల్‌కు సరఫరాచేసింది. అమెరికాలో ఇజ్రాయెల్ రాయబారి మైక్ హెర్జోగ్ స్పందిస్తూ బైడెన్ నిర్ణయాన్ని ట్రంప్ రద్దుచేస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. తాజాగా ఎంకె-84 సరఫరాను పునరుద్దరిస్తూ అమెరికానిర్ణయం తీసుకోవడంతో ఇపుడు మళ్లీ ఈ బాంబులు సరఫరా మొదలవుతుంది.

# ఢిల్లీ ఎన్నికలు దేశం మొత్తం జరిగే రాజకీయ పోరు!

## ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, జనవరి 26:** అసెంబ్లీ ఎన్నికలను మొత్తం దేశానికి జరుగుతున్న రాజకీయ పోరుగా భావించాలని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఈ ఎన్నికల్లో రెండు పరస్పర విరుద్ధ సిద్ధాంతాలమధ్య పోటీ నెలకొందని ఒకటేమో ప్రజాసంక్షేమంపై దృష్టిసారించగా మరొకటి కొంతమంది సంపన్నులకు ప్రయోజనం చేకూర్చుతోందని అన్నారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర సర్కారు గత ఐదేళ్లలో 400 నుంచి 500 మంది పారిశ్రామికవేత్తలకు చెందిన రూ.10 లక్షలకోట్ల రుణాలను మాఫీచేసిందని ఆరోపించారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును ఎలా ఖర్చుచేయాలో ఈ ఎన్నికలకు నిర్ణయిస్తాయని బిజెపి మోడల్‌ప్రకారం రూ.వేల కోట్ల ప్రజాసొమ్మును ఆ పార్టీ తన సన్నిహితులకు రుణాలుగా ఇచ్చి ఆ తర్వాత మాఫీచేస్తుందని, అదే ఆప్ మాత్రం సామాన్యులకు మేలు చేకూర్చేలా ఉచిత విద్యుత్ విద్య వైద్యం రవాణా సౌకర్యాలపై దృష్టిపెడుతుందని ఢిల్లీలోని ప్రతి ఇంటికి నెలకు రూ.25వేల విలువైన ప్రయోజనాలు అందిస్తుందని కేజ్రీవాల్ అన్నారు. ఒకవేళ బిజెపిఅధికారంలోకి వస్తే స్థానికంగా ఆప్‌ప్రవేశపెట్టిన పథకాలన్నీ నిలిపివేస్తుందన్నారు. తాము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఉచితాలుగా బిజెపి పేర్కొనడాన్ని కేజ్రీవాల్ ఖండించారు. ఒకవైపు బడా వ్యాపారులకు భారీ రాయితీలిస్తూ మధ్యతరగతి ప్రజల్లో మాత్రం అపారథ భావనను సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీబస్ వంటిపథకాలు నిలిపేస్తామని బిజెపి ఇప్పటికే చెప్పింది. ఒకవేళ ఆపార్టీ ఎన్నికైతే మీరు ఈ వ్యయాలు భరించగలరా అని ప్రజలను ప్రశ్నించారు. 70స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి వచ్చేనెల ఐదున పోలింగ్ ణిర్వహిస్తుండగా 8న ఓట్లలెక్కింపు చేపట్టనున్నారు.

# భారీ వర్షంతో కార్చిచ్చుప్రాంతానికి ఉపశమనం



**న్యూయార్క్, జనవరి 26:** అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లోని వేలభవనాలు భారీ విస్తీర్ణంలో అడవులు కార్చిచ్చుకు కాలి బూడిదైపోతున్నాయి. ఈ ప్రభావం తగ్గించేందుకు అగ్నిమాపక బృందాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నవేళ వరుణుడు కరుణించాడు. కార్చిచ్చు ప్రభావిత దక్షిణ కాలిఫోర్నియాలో ఈ సీజన్ తొలివర్షం నమోదయింది. కొత్తగా మంటలు చెలరేగకుండా ఈ వర్షం కట్టడిచేస్తుందని అంచనా వేస్తున్నారు. అదే సమయంలో కాలిపోయిన కొండప్రాంతాలనుంచి వచ్చే విషపూరిత బూడిద ప్రవాహం కొత్త సమస్యలు తెచ్చిపెట్టే ప్రమాదముందనే ఆందోళన మొదలయింది. అగ్నిప్రభావితప్రాంతాల్లో వృక్షాలను తొలగించడం, ధ్వంసమైన రోడ్లను బాగు చేయడం వంటిపనుల్లో లాసేంజెల్స్ కౌంటీ సిబ్బంది నిమగ్నం అయ్యారు. ఇదే సమయంలో ఈప్రాంతంలో వర్షం కురవనున్నదని వాతావరణశాఖ వెల్లడించింది. కార్చిచ్చు ప్రభావిత ప్రాంతాల్లో శనివారం రాత్రి చిన్నపాటి వర్షం మొదలుకాగా మరో మూడురోజులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కొన్నివారాలుగా ఉక్కిరిబిక్కిరి అవుతున్న అనేకప్రాంతాలకు ఈవర్షం ఊపిరిపోసినట్లయింది. మరోవైపు కొండ ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్స్ సంభవిస్తే ధిశిలాలు బూడిద వంటివి దిగువప్రాంతాలను ముంచెత్తే ప్రమాదం ఉంది. ఇందుకోసం సిద్ధం కావాలని నేషనల్ వెదర్ సర్వీస్ వెల్లడించింది. కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బ్యాటరీలుభవన నిర్మాణ సామగ్రి ఫర్నీచర్లతోపాటు ఇతర వస్తువుల్లో ఉండే రసాయన పదార్థాలు అస్బెస్టాస్ ప్లాస్టిక్ సీసం వంటివి పర్యావరణంపై తీవ్రప్రభావం చూపనున్నాయనే ఆందోళన మొదలయింది. దీనితో ఈ కాలుష్య కారకాల ప్రభావాన్ని తగ్గించేందుకు స్థానిక ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నది.



# అమెరికా మాకు సైనిక సాయం ఆపలేదు

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**వాషింగ్టన్, జనవరి 26:** విదేశాలకు అగ్రరాజ్యం అందించే అన్ని రకాల సాయాలను 90 రోజుల పాటు నిలిపేస్తూ కార్యనిర్వాహక ఆదేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం తమ దేశానికి అమెరికా సైనిక సాయం ఆపలేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. కష్టసమయంలో సానుకూల నిర్ణయం తీసుకున్నందుకు అగ్రరాజ్యానికి కృతజ్ఞతలు తెలిపారు. 'ప్రస్తుతం ప్రపంచ దేశాలకు సాయాలను ఆపేస్తున్నట్లు అమెరికా ప్రకటించడంతో నేను ఆందోళనకు గురయ్యాను. కానీ, భగవంతుడి దయ వల్ల మాకు అందించే ఆయుధాలను అగ్రరాజ్యం ఆపలేదు' అని జెలెన్‌స్కీ అన్నారు. కాగా, రష్యాతో యుద్ధంలో ఉక్రెయిన్ తన సైనిక అవసరాల్లో 40 శాతం అమెరికాపైనే ఆధారపడింది. ఇప్పటికే 725 మిలియన్ డాలర్ల ప్యాకేజీ, 988 మిలియన్ డాలర్ల సామగ్రిని అందజేస్తామని మాజీ అధ్యక్షుడు జోబైడెన్ గతంలో ఉక్రెయిన్‌కు హామీ ఇచ్చారు. వాషింగ్టన్ నుంచి కీవ్‌కు 2022 నుంచి ఇప్పటిరకు 62 బిలియన్ డాలర్లు ఆయుధాలు, ఇతర సాయం అందించారు. ఉక్రెయిన్‌కు మరో500మిలి యన్ డాలర్ల ఆయుధ సాయం అందిస్తున్నట్లు కొన్నాళ్ల క్రితంనాటి రక్షణమంత్రి ఆస్టిన్ ప్రకటించారు. దాదాపు మూడేళ్లుగా జరుగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. ఇటీవల ఆయన మాట్లాడుతూ యుద్ధం అనేది అసలు మొదలే కాకూడదని.. తాను అధ్యక్షుడిగా ఉంటే ఉక్రెయిన్‌లో సంక్షోభం వచ్చేది కాదని అన్నారు. త్వరలోనే దీనికి ముగింపు పలుకుతానని హామీ ఇచ్చారు. కీవ్‌లో శాంతి ఒప్పందంపై చర్చలకు రష్యా రాకపోతే.. ఆంక్షలు విధిస్తానని హెచ్చరించారు.

# మహాకుంభమేళా.. త్రివేణి సంగమంలో యుపి మాజీ సిఎం అఖిలేశ్‌యాదవ్ పుణ్యస్నానం



**లక్నో, జనవరి 26:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళా వైభవంగా సాగుతోంది. దేశవిదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. రోజుకు కోటి మందికి తగ్గకుండా కుంభమేళాలో పాల్గొంటున్నారు. ఆదివారం నాటికి కుంభమేళా ప్రారంభమై 14 రోజులు కాగా 14 కోట్ల మందికిపైగా ఈ మహా కుంభమేళాలో పాల్గొన్నారు. ఎంతోమంది ప్రముఖులు ఈ మహా కుంభమేళాకు తరలివస్తున్నారు. ఆదివారం భారత్‌కు చెందిన ప్రముఖ బాక్సర్ మేరీకోమ్ కుంభమేళాకు హాజరయ్యారు. కుంభమేళాలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందని ఆమె చెప్పారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేశ్‌యాదవ్ కూడా ఆదివారం కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. ఆ తర్వాత ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అఖిలేశ్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ మహా కుంభమేళాలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని చెప్పారు. అయితే ఈ కుంభ మేళాను రాజకీయం చేయడం కరెక్టు కాదని అన్నారు. పాలకులు గొప్పలకు పోకుండా కుంభ మేళాను కుంభమేళా లాగానే చూడాలని అన్నారు. కుంభమేళాకు వచ్చిన భక్తులకు ఆటల పోటీల్లో పాల్గొన్నట్లు ఉండకూడదని, అన్ని సవ్యంగా జరగాలని పేర్కొన్నారు. వృద్ధులకు సరైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

# దేశానికి బిజెపినేతలుచేసిందేమీలేదు..ప్రగల్భాలే..!

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, జనవరి 26:** భారత దేశం స్వాతంత్ర్యం సాధించడానికి తనకంటూ ఒక పరిపాలనా వ్యవస్థను ఏర్పరుచుకోడానికి కాంగ్రెస్ ఎంతో కృషిచేసిందని ఆపార్టీ అధినేత మల్లిఖార్జునఖర్గే పేర్కొన్నారు. ఇప్పటికి కూడా కాంగ్రెస్ రాజ్యాంగ రక్షణ దేశప్రజల్లో ఐక్యతకోసం నిరంతరం పోరాడుతోందని అన్నారు. కానీ దేశం కోసం ఏమీచేయని బిజెపినేతలు రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారని ఆందోళన వ్యక్తంచేసారు. బిజెపి ఆధ్వర్యంలోనికేంద్ర ప్రభుత్వం దేశంలో రాజ్యాంగ విలువలనుతుడిచిపెడుతోందని అన్నారు. ముఖ్యంగా మహిళల హక్కులను అణగదొక్కడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భారత్‌నుప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దుతాయని ప్రధాని పదేళ్లుగా చెపుతున్నారు. మనదేశం ఐదోస్థానానికి మించి ముందుకువెళ్లడంలేదని ఆగ్రహం వ్యక్తంచేసారు. కాంగ్రెస్ నేతృత్వంలోనియుపిఎ అధికారంలో ఉన్నపుడు భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఉంటే బిజెపి దానిని ఐదో స్థానానికి తగ్గించిందన్నారు. బిజెపినేతలు ప్రగల్భాలేకానీ దేశానికిచేసిందేమీ లేదన్నారు. కేంద్రం పేదప్రజలను చిన్నచూపు చూస్తూ ధనవంతులకు గరిష్టప్రయోజనాలు, సౌకర్యాలు కల్పిస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ ఇండోర్‌లో గాంధీభారత్ అనే కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. దేశ స్వతంత్రతను దెబ్బతీస్తూ స్వాతంత్ర్య సమర యోధులను విమర్శిస్తూ బిజెపిచేస్తున్న కుట్రలను ప్రజలకు వెల్లడిస్తామన్నారు. ప్రధానిమోడీ పాలనలో స్వయంప్రతిపత్తికల ఎన్నికల సంఘం ఈడీ, సిబిఐ తదితర వాటిలో రాజకీయ జోక్యం ఆనవాయితీగా మారిందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అక్రమాలకు అడ్డులేకుండాపోతోందని ఖర్గే ఆగ్రహం వ్యక్తంచేసారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారరని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశధోరణి కారణంగా పార్లమెంట్ సమావేశాలు కూడా సరైన పద్ధతిలో జరగట్లేదని అన్నారు. ఎస్టీ, ఎస్సీ, ఒబిసి మైనార్టీలను రెండోతరగతి పౌరులుగా చూస్తున్నారని అన్నారు.

# గ్రీన్‌లాండ్ కోసం డెన్మార్క్ ప్రధానికి బెదరింపులు

## ఆ దేశాన్ని సుంకాలతో శిక్షిస్తానన్న ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 26:** అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన కొన్ని రోజులకే డొనాల్డ్ ట్రంప్ ఇతర దేశాలపై బల ప్రదర్శనకు దిగుతున్నారు. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్‌పై ట్రంప్ బెదరింపులకు పాల్పడ్డారని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. డెన్మార్క్‌ను సుంకాలతో శిక్షిస్తానని ట్రంప్ ఫోన్ కాల్‌లో హెచ్చరించినట్లు ఆ కథనం పేర్కొన్నది. ఇటీవల వీరిద్దరి మధ్య 45 నిమిషాలపాటు సాగిన ఫోన్ కాల్ సంభాషణలో అధ్యక్షుడు ట్రంప్ తప అభిప్రాయాలను ఘాటైన స్వరంతో వినిపించారని సంబంధిత అధికారులు చెబుతున్నారు. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ మాటన్ని డెన్మార్క్ ప్రధాని తోసిపుచ్చటంతో, ట్రంప్ మాటల ధోరణి వేరే విధంగా మారిందని, ఒక దశలో బెదరింపులకు పాల్పడ్డారని ఆ అధికారులు పేర్కొన్నారు. ఇద్దరి మధ్య వాగ్వాదం కూడా చోటుచేసుకుందని, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నామని ట్రంప్ చెప్పినట్లు సమాచారం. అయితే దానిని అమ్మడంపై తమకు ఎలాంటి ఆసక్తి లేదని డెన్మార్క్ ప్రధాని సమాధానమిచ్చారట. ఫోన్‌కాల్‌లో ట్రంప్ సంభాషించిన తీరుకు తాము దిగ్భ్రాంతికి గురయ్యాయమని అధికారులు వెల్లడించారు. డెన్మార్క్ తిరస్కరణతో అమెరికా నుంచి ప్రతీకార చర్యలు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

# అవినీతికేసులో రాజపక్ష కుమారుడి అరెస్టు



**కొలంబో, జనవరి 26:** అవినీతికేసులో శ్రీలంక మాజీ దేశాధ్యక్షుడు వమీంద రాజపక్స కుమారుడు యోషితా రాజపక్షను అరెస్టుచేసారు. ఒక స్థిరాస్థికొనుగోలు కేసులో యోషితా రాజపక్స పాత్ర ఉన్నట్లు ఆరోపణలున్నాయి. బెలియట్టాప్రాంతంలో తన స్వంత ఇంట్లో మాజీ నేవీ అధికారి అయిన యోషితాను అదుపులోకి తీసుకున్నారు. 2015 కంటే ముందు తండ్రి మహీంద రాజపక్ష అధికారంలో ఉన్న సమయంలో యోషితా ఒక స్థిరాస్థికొనుగోలు విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు అభియోగాలున్నాయి. కాగా మహీందకు ముగ్గురు కుమారులున్నారు. వారిలోయోషితా రెండో వ్యక్తి. ఇదే ఆస్థికొనుగోలు అంవంలోమరో మాజీ అధ్యక్షుడు గోటబయ రాజపక్షను కూడా విచారించారు. తనకు సెక్యూరిటీ కల్పించాలని కోరుతూ ప్రాథమిక హక్కుల కింద మహీంద రాజపక్ష సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు. ఈనేపథ్యంలో ఆయన కుమారుడిని అరెస్టు చేయడం శ్రీలంకలో సంచలనంగా మారింది. గత ఏడాది నవంబరులో అనురకుమార దిశనాయకే శ్రీలంక అధనయక్షుడుగా ప్రభుత్వం ఏర్పాటుచేసారు. మహీంద పెద్దకుమారుడు నమల్ రాజపక్షను కూడా వేరొక స్థిరాస్థికేసులో పోలీసులు విచారణచేసారు. మహీంద రాజపక్ష పదవీకాలం 2005నుంచి 2015 మధ్య ఎవరు అవినీతికి పాల్పడినట్లు రుజువయినా వారిని అదుపులోకి తీసుకుంటామని విచారణ అధికారులు చెపుతున్నారు.

# గణతంత్ర వేడుకలకు తొలిసారిగా మణ్ణన్ తెగ గిరిజన రాజు



**న్యూఢిల్లీ, జనవరి 26:** గణతంత్ర దినోత్సవ వేడుకలకు మొట్టమొదటిసారిగా ఒక కేరళ గిరిజన రాజు హాజరయ్యారు. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన ఈ వేడుకల్లో కేరళనుంచి ఒకగిరిజన రాజు సతీసమేతంగా హాజరయ్యారు. దేశ చరిత్రలో ఈ గిరిజన రాజు హాజరుకావడం ఇదే మొదటిసారి. ఆయనపేరు రామన్ రాజ మణ్ణన్. కేరళలో మణ్ణన్ తెగకు ఆయన రాజు. ఆదివారం భారత 76వ గణతంత్ర వేడుకలకు ఆయన అతిథిగా వచ్చారు. కేంద్రం తరపున షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు వెనుకబడిన తరగతుల సంక్షేమమంత్రి ఒఆర్‌కేలు ఆయనను వేడుకలకు ఆహ్వానించారు. ఒక గిరిజన రాజును భారత రిపబ్లిక్ వేడుకలకు ఆహ్వానించడం ఇదే తొలిసారి. రాజమణ్ణన్ కేరళలో ఉన్న ఏకైక గిరిజనరాజు. కేంద్రం ఆహ్వానంతో ఆయన తన సతీమణితో కలిసి ఢిల్లీకి చేరారు. ఢిల్లీలోని పలు ప్రాంతాలు కూడా సందర్శించారు. రిపబ్లిక్‌డే వేడుకల్లో పాల్గొన్న మణ్ణన్ తిరిగి ఫిబ్రవరి 2న కేరళకు వెళతారు. గిరిజన సంక్షేమశాఖ ఆయన ప్రయాణ ఖర్చులు భరిస్తున్నదని మంత్రి ఒఆర్‌కేలు చెప్పారు. కాగా వేడుకల్లో ఒఆర్‌కేసలు మణ్ణన్ సామాజికవర్గానికి చెందిన సాంప్రదాయ దుస్తుల్లో వచ్చారు. ఈ తెగకు చెందిన 300 కుటుంబాలకు రాజుగా రాజమణ్ణన్ కొనసాగుతున్నాడు. ఇడుక్కిజిల్లాలో ఆతడు నివసిస్తాడు. మణ్ణన్ తెగకు చెందిన వివిధ కార్యక్రమాలు పండుగల్లో రాజుకు ప్రత్యేక స్థానం ఉంటుంది. రామన్ రాజమణ్ణన్ 2012లో ఆర్యన్ రాజమణ్ణన్ మరణించిన తర్వాత తన తెగకు ఆయనేరాజుగా పాలిస్తున్నాడు. రాజయినా కూడా ఆడంబరాలకు పోని రాజమణ్ణన్ సాదాసీదా రైతుగానే కొనసాగుతున్నాడు. ఆతనికి రాజభవనంకానీ, రథం కానీలేవు. తన కుటుంబంతో కలిసి ఒక చిన్న ఇంట్లో ఉంటున్నాడు. స్థానికంగా తెగలో ఆయనకు ప్రత్యేక హక్కులు విధులు అంటూ ఏమీ ఉండవు. తెగ బయటి వారితో తెగకు సంబంధించిన వ్యవహారాలను మాత్రమే ఆయన పర్యవేక్షిస్తారు. అందుకు నలుగురు ఉపరాజులు, ఒక రాకుమారుడు, 50 మందిసభ్యుల మంత్రిమండలి తోడ్పాటునిస్తుంది.

# 100వ రాకెట్ సమయంలో డైరెక్టర్‌గా ఉండటం పూర్వజన్మ సుకృతం

## షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్

**శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి 100వ రాకెట్ ప్రయోగం జరుగుతున్న సమయంలో తాను ఇక్కడ డైరెక్టర్‌గా పనిచేయడం పూర్వజన్మ సుకృతమని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో ఎంతో ఉద్విగ్నతతో మాట్లాడారు. రాజరాజన్ ఆధ్వర్యంలో షార్ నుంచి ప్రపంచ అగ్ర దేశాలతో పోటీపడే రాకెట్ ప్రయోగాలు జరిగాయి. ఈ నెల 29న జీఎస్ఎల్‌వి-ఎఫ్15 పేరుతో 100వ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీహరికోట ఇంత అభివృద్ధి చెందడానికి కారకులైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ స్థలాన్ని ఎంపిక చేసిన అంతరిక్ష పరిశోధకులు, గతంలో పనిచేసిన ఛైర్మన్లు, డైరెక్టర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లు, ఎంతోమందికి రుణపడి ఉన్నట్లు చెప్పారు. షార్‌లో పనిచేయడం ఒక అదృష్టమని, అందులోనూ అత్యంత



శ్రీహరికోటలో మీడియాతో మాట్లాడుతున్న డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, సిఐఎస్ఎఫ్ గౌరవ వందనం స్వీకరిస్తున్న డైరెక్టర్

ప్రతిష్టాత్మకమైన 100వ రాకెట్ ప్రయోగ సమయంలో తాను డైరెక్టర్‌గా ఉండటం మరచిపోలేని జ్ఞాపకమన్నారు. 100వ రాకెట్ ప్రయోగం సందర్భంగా శ్రీహరికోటలో తుది ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఇక్కడ తాను డైరెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలోనే ఇస్రో కోసం కేంద్రప్రభుత్వం వేల కోట్లు నిధులు మంజూరు చేసిందని, అందులో మూడవ ప్రయోగ వేదిక ఒకటన్నారు. శ్రీహరికోట నుంచి కొత్త ఛైర్మన్ నారాయణన్ ఆధ్వర్యాన ప్రస్తుతం ఈ ప్రయోగం జరుపుతున్నామని ఆయన చెబుతూ గత ఏడాది స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానానికి శ్రీహరికోట నుంచి ప్రయోగించిన రాకెట్ విజయవంతం కావడం మరచిపోలేనిదన్నారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము రిపబ్లిక్‌డే సందర్భంగా ఈ గఘనవిజయాన్ని ప్రస్తావించారని గుర్తు చేశారు.

షార్‌లో జరిగే ప్రతి గగన్‌యాన్ పరిశోధనకు ప్రధాని నరేంద్రమోడీ వంటి వారు పూర్తి సహకారం అందిస్తు న్నారని చెప్పారు. రాజరాజన్ వెంట డిడి పి.గోపీకృష్ణ, పిఆర్‌ఓ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తబడ్జెట్‌లోనే నూతన లేబర్‌కోడ్‌ల ప్రతిపాదనలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** ప్రధాని మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రానున్న బడ్జెట్‌లో కొత్త కార్మిక స్మృతిని ప్రవేశపెడుతోంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రాబోయే బడ్జెట్‌లో ఈ లేబర్‌కోడ్‌లను దశలవారీగా అమలుచేసే ప్రణాళికను ప్రకటించవచ్చని అంచనా. కొత్త లేబర్‌కోడ్‌లు మూడుదశల్లో వస్తాయి. ఉద్యోగులకు రోజువారి పనిగంటలు పెరుగుతాయి. అలాగే వారానికి నాలుగురోజులే పని చేసే అవకాశం ఉంటుంది. పిఎఫ్‌కోసం కట్‌చేసే సొమ్ము పెరిగితే ప్రతినెలా వచ్చే జీతం తగ్గుతుంది. ఈ కోడ్‌లు అమలుకు మేనేజ్‌మెంట్లకు కొంత గడువు ఇస్తారు. మూడుదశల్లో అమలు చేస్తారు. 2025-26 బడ్జెట్‌లోనే ప్రభుత్వం ఈకోడ్‌లనుప్రకటిస్తే వచ్చే ఆర్థికసంవత్సరంలో అమలుకు వస్తుంది. ఈ లేబర్‌కోడ్‌లు అటు యాజమాన్యాలకు అనువుగా ఉండటమేకాకుండా ఇటు ఉద్యోగులకు మెరుగైన సామాజికభద్రత కల్పించగలవని చెపుతున్నారు.

మొదటిదశలో 500కంటే ఎక్కువమంది ఉద్యోగులున్న పెద్ద కంపెనీలు ఈకోడ్‌లను అనుసరించాలి. రెండో దశలో 100 నుంచి 500 మంది ఉద్యోగులున్న మధ్యతరహా కంపెనీలను ఈ పరిధిలోకి తెస్తారు. మూడోదశలో 100 మందిలోపు ఉద్యోగులున్న చిన్న కంపెనీలపై ఈ కోడ్‌లు అమలుచేస్తారు. ఈ లేబర్‌కోడ్ కొత్తనియమాలు పథకం ప్రకారం ఈ నిబంధనలు అమలుచేయడానికి చిన్న సంస్థలకు సుమారు రెండేళ్లు పడుతుంది. దేశ వ్యాపార నిర్మాణంలో 85శాతం ఎక్కువ వాటా ఎంఎస్ఎంఇలదే. ఈ కోడ్‌లు అమలుకు రాష్ట్రాలతో కేంద్రం చర్చలు జరుపుతోంది. పశ్చిమబెంగాల్, ఢిల్లీ వంటి రాష్ట్రాలతో ముసాయిదా నిబంధనలు ఖరారు చేసేపనిలో కార్మికశాఖ బిజీగా ఉంది. మొదటిదశలో వేతనాలు, సామాజిక భద్రత కోడ్‌ను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే మార్చినాటికి అన్ని రాష్ట్రాలతో ముసాయిదా నిబంధనలు ఖరారు చేయాలని కేంద్రం యోచిస్తోంది.

# పంజాబ్, హార్యానాల్లో రైతు ట్రాక్టర్ల ర్యాలీ



**చండీగఢ్, జనవరి 26:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా పంజాబ్‌రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. తమ పంటలకు కనీస మద్దతుధరపై కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్‌చేసారు. గణతంత్ర దినోత్సవం రోజున కేంద్రానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ట్రాక్టర్లతో రైతులు నిరసనలు తెలపాలని సంయుక్త కిసాన్‌మోర్చా జనవరి 8న పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఆదివారం పంజాబ్ హార్యానాలతోపాటు పలురాష్ట్రాల్లో రైతులు ట్రాక్టర్లతోర్యాలీ నిర్వహించారు. 2024 ఫిబ్రవరి 13నుంచి పంజాబ్ హార్యానా సరిహద్దులోని ఖనౌరిలో రైతులు నిరసన కొనసాగిస్తున్నారు. పంటలకు కనీస మద్దతు ధరతోపాటు రుణమాఫీ, రైతులు కార్మికులకు పింఛన్లు 2021లో లఖింపూర్‌ఖేరీ హింసా బాధితులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే 2020 నుంచి 2021వరకూ ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన నిరసనలకంటే పెద్దఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సంయుక్త కిసాన్‌మోర్చా మళ్లీ హెచ్చరించింది.

# జపాన్ టెక్నిక్‌తో కుంభమేళాలో స్వచ్ఛవాయువులు



**ప్రయాగరాజ్, జనవరి 26:** యూపిలోని ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలోజరుగుతున్న ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక మేళాకు యుపి ప్రభుత్వం స్వచ్ఛమైన గాలి వచ్చేందుకు కూడా ఏర్పాట్లు చేసింది. మహాకుంభమేళాకు కోట్లాదిభక్తజనం పోటెత్తుతున్నా స్వచ్ఛమైన గాలికి కొదవలేదు. కారణం జపనీస్ టెక్నిక్ అమలుచేస్తున్నారు. కుంభమేళా జనవరి 13న ప్రారంభం కాగా ఈ మహాఘట్టంకోసం యోగి సర్కారు రెండేళ్లక్రితమే కసరత్తుప్రారంభించింది. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ మియావాకి అనే జపనీస్ సాంకేతికతతో ప్రయాగరాజ్‌పరిధిలో చిట్టడివిని తయారు చేసింది. నగరంలో పదిచోట్ల 18.50ఎకరాల ఖాళీ భూమిలో ఐదు లక్షలకుపైగా 63 రకాల మొక్కలు నాటారు. ఆమొక్కలు ఇపుడు చెట్లుగా ఎదిగి ప్రతిరోజూ స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను వాతావరణంలోకి వదులుతున్నాయి. మియావాకి టెక్నిక్‌తో ప్రయా గరాజ్ మున్సిపాలిటీ సుమారు రూ.6కోట్లను ఖర్చుచేసింది. తక్కువప్రదేశంలో ఎక్కువ సం ఖ్యలో మొక్కలను నాటి పెంచడమే మియావాకి టెక్నిక్ ప్రత్యేకత. ఈ ప్రాజెక్టులో మర్రి, రావి, వేప, చింత, ఉసిరి, రేగి, వెదురు వంటి 63 రకాల చెట్లు ఉన్నాయి. వీటినిర్వహణ కాంట్రాక్టును మూడేళ్ల వ్యవధితో ఒక కంపెనీకి అప్పగించారు.

# తిప్పల దేవన్ రెడ్డికి సత్కారం

గాజువాక, జనవరి,20, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకునిగా నియమితులైన తిప్పల దేవన్ రెడ్డిని పార్టీ నేతలు ఆదివారం ఘనంగా సత్కరించారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో పలువురు ముఖ్య నేతలు దేవన్ రెడ్డిని అభినందించారు. అలాగే గాజువాక లోని పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై దేవన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు తాను అండగా ఉంటానని మరోసారి ఇచ్చారు.

# గాయపడిన నాయకుడికి భరోసా ఇచ్చిన చింతకాయల విజయ్

నాతవరం, జనవరి 26, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, అనకాపల్లి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు ఇటంశెట్టి సీతారాం ఇటీవల ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్, మండల పార్టీ నాయకులు కలిసి ఇటంశెట్టి సీతారాం ఇంటికి వెళ్లి, ఆయనను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అనంతరం, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సీతారాం కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల ప్రెసిడెంట్ నందిపల్లి రమణ, జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర పారుపల్లి కొండబాబు, నేతలు విజయ్ కుమార్, మాణిక్యం, మాజీ ఎమ్ పిపి లు, పలువురు పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుందరపు..

### స్థలం ఇచ్చిన దాతల పేర్లు గుర్తుండిపోయేలా ఉండాలి.. ఎమ్మెల్యే సుందరపు..

ఎలమంచిలి జనవరి 26 ప్రభాతవార్త:

పట్టణంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ విద్యార్థులకు పాల్గొన్న వారికి రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ స్థలం ఇచ్చిన దాతల పేర్లు గుర్తుండి పోయేలాగా ఉండాలని అంతేగాని ఎవరు ఉంటే వారి పేర్లు పెట్టరాదని దేవదాయ శాఖ వారికి సూచించారు. ఇకనైనా వెంటనే స్థలం ఇచ్చిన దాతల పేర్లను తప్పకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక మంచి కార్యక్రమం చేస్తే వారి పేరు ఎప్పుడూ చిరస్థాయిగా గుర్తు ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు30 మంది కి ఉచితంగా సైకిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కార్యనిర్వాహ అధికారి టి సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమా కుమారి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి ఉమాదేవి, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, గుర్రాల శేఖర్ , కూటమి నాయకులు ఆడారి ఆదిమూర్తి ఆడారి రమణబాబు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## టిడిపి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన హోం మంత్రి అనిత

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:



స్థానిక తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జాతీయ పతాక ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం న్యాయబద్ధమైన పాలన సాగిస్తోందని చెప్పారు. తాడితప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెడుతున్నామని ఆమె చెప్పారు. గడచిన ఐదు సంవత్సరాలలో రాజారెడ్డి రాజ్యాంగం నడిచిందని, ఇప్పుడు అంబేద్కర్ రాజ్యాంగం అమలు అవుతుందని అన్నారు. తెలుగువారికి పద్మ అవార్డులు రావడం గర్వకారణంగా ఉందని అన్నారు. తండ్రికి తగ్గ తనయునిగా బాలకృష్ణ సినీ, రాజకీయ,సేవా రంగాల్లో బాలకృష్ణ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. పద్మ అవార్డు పొందిన బాలకృష్ణకి మంత్రి అనిత శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే మంత్రి అనిత తన క్యాంపు కార్యాలయంలో కూడా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**బిజెపి కార్యాలయంలో..**

స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శపరశురామ రాజు ఆధ్వర్యంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు, ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్, సురేంద్ర మోహన్, నాగేంద్ర, సుహాసిని ఆనంద్, దిలీప్ వర్మ గారు, బిజెపి జిల్లా మండల మరియు వార్డు అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'ఏటికొప్పాక'కు హ్యాట్సాఫ్

### ఏపీ ఖ్యాతిని ఢిల్లీ గడ్డపై నిలిపిన ఏటికొప్పాక బొమ్మలు
### దేశ విదేశీయులను ఆకట్టుకున్న ఏటికొప్పాక శకటం
### ప్రధాని మనసు గెలిచిన ఏటికొప్పాక బొమ్మలు

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:

గణతంత్ర వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ శకటం అందరి మన్ననలు అందుకుంది. చాలాకాలం తర్వాత ఏటికొప్పాక బొమ్మల కళాకారుల నైపుణ్యాలతో అత్యంత అరుదైన గుర్తింపు ఆంధ్రప్రదేశ్ కు లభించింది. ఢిల్లీ కర్తవ్య పథ్ లో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఏటికొప్పాక బొమ్మల శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏటికొప్పాక బొమ్మలు ఆంధ్ర ప్రదేశ్ కీర్తి కిరీటంలో కలికి తురాయి అని చెప్పొచ్చు. అంకుడు కర్రతో తయారుచేసిన ఈ బొమ్మలు దేశ విదేశాలలో ఖ్యాతిని ఆర్జించాయి. ఈ కర్రను ఉపయోగించి విభిన్న ఆకృతులను ఎంతో నునుపుగా తయారు చేయగల సామర్థ్యం ఏటికొప్పాక కళాకారులకు మాత్రమే ఉందని అనేక సందర్భాల్లో నిరూపితమైంది. దేశ ప్రధాని మోదీ సైతం ఈ ఈ బొమ్మలను చూసి మంత్రముగ్ధులయ్యారట. ఈ బొమ్మలకు 2017 లోనే భౌగోళిక విశిష్ట గుర్తింపు దక్కింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఈ బొమ్మలకు డిమాండ్ పెరిగింది. హిందూ పురాణాలు ఇతిహాసాలలో ఉన్న పాత్రలకు ఏటికొప్పాక బొమ్మలు ప్రాణం పోసాయని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. . ఈ బొమ్మలకు సహజమైన రంగులు వాడడం వలన పర్యావరణ అనుకూలమైన వస్తువులుగా పరిగణిస్తున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందరి నోట శభాష్ అర్పించుకున్న ఈ కళాఖండాలకు మరింత ఖ్యాతి లభించాలని కోరుకుందాం.





గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని స్థానిక ఆఫీసర్స్ క్లబ్లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.అరుణకు జాయింట్ కలెక్టర్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతారామ్, ఎస్పీ రామకృష్ణ ప్రసాద్, డిప్యూటీ ఎస్పీ శ్రీనివాస్ (రిటైర్డ్) తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకు వెళదాం

### కలెక్టర్ హరేంధిర ప్రసాద్
### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
### అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు
### ఆకర్షణీయంగా ప్రగతి శకటాలు
### 446 మందికి ప్రతిభా పురస్కారాల ప్రదానం

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:

స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్లో లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి. స్వాంతత్ర్య సమరయోధులు, పద్మ అవార్డుల విజేతలు, రాజకీయ ప్రముఖులు, న్యాయ, పరిపాలనా అధికారులు వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా డీసీపీ మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ ఓపెన్ టాప్ వాహనంపై పోలీస్ సిబ్బంది పెరేడ్ ను సమీక్షించారు. అనంతరం పరేడ్ కమాండర్ ఎన్.వి. రమణ సారథ్యంలో మార్చ్ ఫాస్ట్ మొదలు కాగా పోలీస్ సిబ్బంది, ఎన్.సి.సి. క్యాడెట్లు కవాతు నిర్వహించారు. వారి నుంచి కలెక్టర్, వేదికపై ఆశీనులైన ఇతర అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. శాంతికి చిహ్నం, జాతి సమైక్యతను చాటి చెబుతూ జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు జాతీయ జెండా రంగులతో కూడిన బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో అన్ని మతాలు కులాలవారు సమానంగా



నిలవాలన్న లక్ష్యంతోనే రాజ్యాంగ రూపకల్పన జరిగిందని అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉండాలన్నదే బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయమని, దానిని అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. రాజ్యాంగం రూపొందించి నేటికి 76 సంవత్సరాల అయిందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత దేశ పౌరుపై ఉందని అన్నారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు మనమంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు పరేడ్ మైదానంలో ఆదివారం ఏర్పాటు చేసిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తిని, దేశ సమగ్రతను చాటి చెప్పాయి. దేశభక్తి గీతాలతో.. గేయాలతో.. నృత్యాలతో విద్యార్థినీ, విద్యార్థులు అందరినీ అలరించారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలోని ప్రగతిని తెలియజేస్తూ తొమ్మిది శకటాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాళ్లను ఏర్పాటు చేశారు. స్టాళ్లను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు సందర్శించారు.

**శకటాల ప్రదర్శనలో విజేతలు**

ప్రగతి విశేషాలను తెలుపుతూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ విశాఖపై జీవీఎంసీ తయారు చేసిన శకటం అందరినీ విశేషంగా ఆకట్టుకొని ప్రథమ స్థానంలో నిలిచింది. పేదరికం లేని సమాజమే – మన ప్రభుత్వ ఆశయంలి అనే అంశంపై డీఆర్డీఏ ప్రదర్శించిన శకటం ద్వితీయ స్థానం సొంతం చేసుకోగా, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యాచరణ అనే అంశంపై వీఎంఆర్డీఏ రూపొందించిన శకటం తృతీయ స్థానంలో నిలిచింది. ఇదిలా ఉండగా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రూపొందించిన శకటం ప్రోత్సాహక బహుమతి గెలుచుకుంది. కలెక్టర్ చేతుల మీదుగా ఆయా విభాగాల అధికారులు బహుమతులు అందుకున్నారు.

**446 మందికి ప్రతిభా పురస్కారాలు**

ఉత్తమ సేవలందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. ఐఏఎస్ అధికారులు కె.ఎస్. విశ్వనాథన్, కె. మయూర్ అశోక్, ఇమ్మడి పృథ్వీతేజ్, డిప్యూటీ కలెక్టర్లు కె. సంగీత్ మాథుర్, సుధాసాగర్, డి.ఎస్. సునీత, జె. మాధవి కలెక్టర్ నుంచి ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన 28 మంది జిల్లా స్థాయి అధికారులు, మిగిలిన కింది స్థాయి అధికారులు, సిబ్బంది పురస్కారాలు స్వీకరించారు.








# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్
### ప్రజలను అలరించిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు



అనకాపల్లి, జనవరి 26, ప్రభాత వార్త :

అనకాపల్లి ఎన్.టి.ఆర్. స్టేడియంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్.పి. తుహిన్ తుహిన్ సిన్హా తో కలిసి పోలీసు పెరేడ్ ను పరిశీలించారు. పరేడ్ కమాండరు మన్మథరావు సారధ్యంలో పోలీసు దళాలు కవాతు నిర్వహించి ముఖ్యఅతిధికి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ప్రసంగిస్తూ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. జిల్లాలో అభివృద్ధి, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రగతి గూర్చి తెలియజేసారు. కార్యక్రమంలో పోలీసు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎ.పి.ఐ.ఐ.సి, వైద్య ఆరోగ్యశాఖ, ప్రాధమిక రంగాలైన వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధకశాఖ, రోడ్లు భవనాలు శాఖ, ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్, గిరిజన సంక్షేమశాఖ, రవాణాశాఖ, ఎక్సైజ్ శాఖ, పౌరసరఫరాలశాఖ, విపత్తుల నిర్వహణశాఖ లు వారి శాఖల వారీగా అమలు చేస్తున్న పథకాలను తెలియజేస్తూ శకటాలను ప్రదర్శించగా ప్రాధమిక రంగాలైన వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధకశాఖ శకటానికి మొదటి బహుమతి, గిరిజన సంక్షేమశాఖ శకటానికి రెండవ బహుమతి , ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్ శకటానికి మూడవ బహుమతి లభించగా, కన్సులేషను బహుమతులలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శకటానికి మొదటి బహుమతి, ఎ.పి.ఐ.ఐ.సి, శకటానికి రెండవ బహుమతి, రవాణాశాఖ శకటానికి మూడవబహుమతి అందజేసారు. సాంస్కృతిక ప్రదర్శనలలో భాగంగా ఎం.జె.ఎ.పి.బిసి.డబ్ల్యు.అర్. పాఠశాల మరియు కళాశాల, తానాం, విద్యార్థినులు ప్రదర్శిచిన 'సమరభావన' నృత్యం, ఎ.బి.ఎస్. హై స్కూలు లేమర్తి, అగనంపూడి విద్యార్థులు ప్రదర్శించిన 'ఇదే మన భారతం' డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం, కొక్కిరాపల్లి విద్యార్థినులు ప్రదర్శించిన 'వందేభారతం' నృత్యం, కె.జి.బి.వి. దేవరాపల్లి విద్యార్థులు ప్రజర్శించిన 'మా తుదే సలాం' నృత్యం, డి.ఎ.వి. పబ్లిక్ స్కూలు, అనకాపల్లి వారు ప్రదర్శించిన 'మన దేశం' నృత్యం, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, తాటిపూడి, వి.మాడుగుల విద్యార్థినులు ప్రదర్శించిన 'దింసానృత్యం' కార్యక్రమాలతో అలరించగా, ఈ సంవత్సరం సాంస్కృతిక ప్రదర్శనలలో పాల్గొన్న విద్యార్థులు అందరూ విజేతలేనంటూ అందరికీ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేసారు. నర్సీపట్నం మండలం గురందొరపాలెం గ్రామానికి చెందిన శ్రీ అభయాంజనేయ స్వామి బృందం కోలాటం ప్రదర్శించారు. విపత్తుల నిర్వహణ శాఖ ప్రదర్శన ప్రజలను ఆకట్టుకొంది. ప్రమాదాలు జరుగునపుడు ఎదుర్కొనే విధానంపై ప్రదర్శన నిర్వహించారు. విద్యుత్ శాఖ, భూగర్భ గనులు శాఖ, జిల్లా క్రీడాసాధికారసంస్థ, మెప్మా, పరిశ్రమలశాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, జిల్లా గ్రామ పంచాయతీ శాఖ, గృహనిర్మాణ సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ, సర్వే మరియు భూమి రికార్డులు శాఖ, పాఠశాల విద్యాశాఖలు ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ విశేషంగా ఆకట్టుకొని, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉత్తమ ప్రతిభకనబరిచిన జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, రెవిన్యూ, ఇతర శాఖల సిబ్బందికి జిల్లా కలెక్టరు ప్రశంశా పత్రాలు అందజేసారు. చివరగా వివిధప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషను స్టాల్స్ జిల్లా కలెక్టరు సందర్శించారు. సర్వశిక్షా అభిమాన్ స్టాల్ నందు విద్యార్థులు ఏర్పాటు చేసిన నూతన ఆవిష్కరణల నమూనాల వివరాలను తెలుసుకొని, విద్యార్థులను ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా, సంయుక్త కలెక్టర్ ఎం. జాహ్నవి, ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి. పృద్వీతేజ్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, ఎ.పి. స్టేట్ హౌసింగు కార్పొరేషను చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, అనకాపల్లి, నర్సీపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారులు షేక్ ఆయిషా, వి.వి. రమణ, జిల్లా అధికారులు, ప్రజలు హాజరైనారు.

## బాలాభాను విద్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




మాధవధార:జనవరి 26 ప్రభాతవార్త

మురళి నగర్ లో గల బాలాభాను విద్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ శుభశ్రీ చేతులు మీదుగా జాతీయ పతాకం ఆవిష్కరించి,దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహాత్ములకు నివాళులు అర్పించి,జాతీయ గీతం ఆలపించారు. విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే దేశం భక్తి పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు భారత రాజ్యాంగం యొక్క విలువను కాపాడుతూ,రాజ్యాంగం మనకు ఇచ్చినటువంటి స్వేచ్ఛనవినియోగించుకుంటూ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు.స్వతంత్ర సమరయోధులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని దేశభక్తి చాటుకోవాలన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మనోరమణి,?వ్యాయామ సంచాలకులు,రమణ రావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో చెరగని సంతకం 'యువగళం'

యువగళం పాదయాత్ర సాగింది. రాయలసీమలో 48 డిగ్రీల మండుటెండల్లో సైతం మంత్రి లోకేష్ పాదయాత్రను ఆపలేదు. ఎండ, వాన, తుపానులను సైతం లెక్కచేయకుండా మంత్రి లోకేష్ పాదయాత్రను కొనసాగించారు.

**అరాచక పాలకుల్లో వణుకు పుట్టించిన యువగళం**

యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించడంతో అప్పటి ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యువనేత ప్రచారరథం నుంచి నిలబడే స్టూల్ వరకు అన్నీ లాగేసి గొంతునొక్కే ప్రయత్నం చేశారు. యువనేత లోకేష్ ఏ మాత్రం వెన్నుచూపకుండా కోట్లాదిమంది ప్రజల గొంతుకనే తనగళంగా వినిపిస్తూ రెట్టింపు ఉత్సాహంతో ముందుకుసాగారు. ఎంతలా వేధించినా, ఎన్ని తప్పుడు కేసులు బనాయించినా క్రమశిక్షణకు మారుపేరైనా లోకేష్ నేతృత్వంలో యువగళం బృందాలు మొక్కవోని పట్టుదలతో ముందుకు సాగాయి. యువగళాన్ని స్వాగతిస్తూ గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు చించడం, రాళ్లు రువ్వడం వంటి కవ్వింపు చర్యలకు పాల్పడినా పసుపు సైనికులు ఎక్కడా సంయమనం కోల్పోలేదు.

**రాయలసీమలో రికార్డు సృష్టించిన యువగళం**

ఉక్కు సంకల్పంతో యజ్ఞంలా సాగిన యువగళాన్ని అడ్డుకోవడం వైసిపి ముష్కరమూకల వల్లకాలేదు. చైతన్యానికి మారుపేరైన విజయవాడ వంటి నగరంలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి తెల్లవారుజాము 3.30వరకు ఎదురుచూడటం యువనేత లోకేష్ పై నెలకొన్న అభిమానంతోపాటు అప్పటి అరాచక ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకతకు అద్దం పట్టింది. యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుపార్టీ విజయదుందుభి మోగించడంతో అధికారపార్టీలో ప్రకంపనలు చెలరేగాయి. గతంలో ఏ నాయకుడు చేయని విధంగా రాయలసీమలో సుదీర్ఘ పాదయాత్రతో యువనేత లోకేష్ రికార్డు సృష్టించారు. 124రోజులపాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1587 కి.మీ మేర సీమలో యువగళం పాదయాత్ర కొనసాగింది.

చైతన్యానికి మారుపేరైన ఉభయగోదావరి జిల్లాల్లో 17 నియోజకవర్గాల పరిధిలో 23రోజులపాటు సాగిన యువగళం పాదయాత్ర జనజాతరను తలపించింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 8నియోజకవర్గాలు, 11రోజులు, 225.5 కి.మీలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 9 నియోజకవర్గాలు, 12రోజులు 178.5 కి.మీ.లు కలిపి మొత్తం 404 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర కొనసాగింది. పల్లెలు, పట్టణాలని తేడా లేకుండా అన్నివర్గాల ప్రజలు యువనేతకు ఆత్మీయస్వాగతం పలికారు. రాజోలు, పి.గన్నవరం, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ, పెద్దాపురం, పిఠాపురం, తుని నియోజకవర్గాల మీదుగా యువగళం ముందుకు సాగింది.పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో 79రోజులపాటు సుదీర్ఘ విరామానంతరం రాజోలు నియోజకవర్గం పొదలాడ వద్ద నవంబర్ 27న పునఃప్రారంభమైన యువగళం 2.0లో ప్రజలు గతం కంటే రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇచ్ఛాపురం వరకు చేయాలనుకున్న యువగళం పాదయాత్రను యువనేత లోకేష్ అనివార్య పరిస్థితుల్లో విశాఖ జిల్లా అగనంపూడి వద్దే ముగించాల్సి వచ్చింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో 7రోజులు, 113 కి.మీ.లు మాత్రమే యాత్ర కొనసాగినప్పటికీ ప్రజలు అడుగడుగునా యువనేతకు బ్రహ్మరథం పట్టారు. లక్షలాది ప్రజలు, అభిమానులు, మహిళలు, టిడిపి–జనసేన కార్యకర్తలు యువనేతకు నీరాజనాలు పట్టారు.

**పదునైన ప్రసంగాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు**

యువనేత లోకేష్ తాను పాదయాత్ర నిర్వహించే అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో బహిరంగసభలు నిర్వహించి మాటల తూటాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారు. యువగళం పాదయాత్ర సాగిన 97అసెంబ్లీ నియోజకవర్గాల్లో 70 చోట్ల యువనేత లోకేష్ బహిరంగసభల్లో ప్రసంగించారు. రాష్ట్రంలో నాలుగేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనా వైఫల్యాలు, దోపిడీ విధానాలను ఎండగట్టడమేగాక, ప్రతి బహిరంగసభలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని ఆధారాలతో సహా బట్టబయలు చేయడంతో అధికారపార్టీ నేతలకు ముచ్చెమటలు పట్టాయి. సమాధానం చెప్పలేని అధికారపార్టీ ఎమ్మెల్యేలు వ్యక్తిగత దూషణలతో ఎదురుదాడికి దిగారు.యువగళం పాదయాత్ర సందర్భంగా తమను కలిసే అభిమానులను నిరాశపర్చకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. యువనేతతో సెల్ఫీ దిగిన వారి ఫోటోలను స్కానింగ్ చేయించి, ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా వారి ఫోన్లకే చేరేవిధంగా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు ఫోటోలను అప్ లోడ్ చేశారు. సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంతోపాటు దారిపొడవునా తనను కలిసేందుకు వచ్చిన ఏ ఒక్కరినీ నిరాశపర్చకుండా ఓపికగా ఫోటోలు దిగారు. ప్రతిరోజూ తనను కలవడానికి వచ్చే కార్యకర్తలు, అభిమానులతో సెల్ఫీ విత్ లోకేష్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి అనూహ్య ఆదరణ లభించింది. సుదీర్ఘ యువగళం పాదయాత్రలో యువత, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా యువనేత నారా లోకేష్ అనేక హామీలను ఇచ్చారు. ముఖ్యంగా సీమ ప్రజల కోసం కడపలో మిషన్ రాయలసీమపేరుతో డిక్లరేషన్ ను ప్రకటించారు. యువనేత లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను ప్రతిబింబిస్తూ ఎన్ డిఏ కూటమి సూపర్ సిక్స్ పేరుతో మ్యానిఫెస్టో ప్రకటించింది. పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోంది.

## విశాఖ ఓల్డ్ మోటార్ పార్ట్స్ స్కూటర్, స్క్రాప్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:

స్థానిక విశాఖ ఓల్డ్ మోటార్ పార్ట్స్ స్కూటర్, స్క్రాప్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సర్వసభ్య సమావేశంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ యూనియన్ కార్యకలాపాలకు భవన నిర్మాణం తన దృష్టిలో వుందని త్వరలో సమగ్ర ప్రణాళిక ద్వారా ఎన్నికలలో ఇచ్చిన పనులను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ముస్లిం సోదరుల అడిగిన పలు అంశాలపై త్వరలో నిర్ణయం తీసుకొని, అమలు చేస్తానని అన్నారు. అనంతరం క్రికెట్ టోర్నీ లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ రహ్మాన్ గారు, పెద్దలు జహంగీర్, పెద్దలు భాష, పెద్దలు అమిల్ హుళ్ళ ఖాన్, పెద్దలు చిన్న రెహమాన్, యూనియన్ కార్యదర్శి సలాం అబ్దుల్ సలాం, పార్టీ నేతలు సౌత్ పాంట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి, పిల్లి వరలక్ష్మి, లంకా త్రినాధ్, కార్యవర్గ సభ్యులు, యూనియన్ నేతలు పాల్గొన్నారు.



గాయపడిన నాయకుడికి భరోసా ఇచ్చిన చింతకాయల విజయ్ 6 లో




# తిప్పల దేవన్ రెడ్డికి సత్కారం

6 లో

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త 26
సోమవారం 27 జనవరి 2025



## వి.ఎస్.ఈ.జెడ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



**విశాఖపట్నం, జనవరి26, ప్రభాతవార్త:** విశాఖపట్నం స్పెషల్ ఎకనమిక్ జోన్ లో గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జోనల్ డెవలప్మెంట్ కమిషనర్ ముప్పాల శ్రీనివాస్ జాతీయ పతాక ఆవిష్కరించి, గౌరవ వందన స్వీకరించారు. ఎస్సీ జడ్ లో తదికారులు సిబ్బంది కృషి ఫలితంగా 1,77,533 కోట్ల రూపాయల ఎగుమతులు జరిగాయని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులను సిబ్బందిని ఆయన అభినందించారు



## రాజకీయాల్లో చెరగని సంతకం

# ‘యువగళం’

### చారిత్రాత్మక యువగళం పాదయాత్రకు రెండేళ్లు

### రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువనేత లోకేష్

**విశాఖపట్నం, జనవరి26, ప్రభాతవార్త:** అయిదేళ్ల అరాచక పాలనపై సమరశంఖం పూరించిన రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర ప్రారంభమై రేపటికి రెండేళ్లు పూర్తయింది. రాష్ట్రంలో 5కోట్లమంది ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27వతేదీన పాదయాత్రగా ప్రజల్లోకి వెళ్లిన యువనేత నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్నే మార్చేశారు.నిరాశ,నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు నేనున్నానంటూ యువనేత నారా లోకేష్ ఆనాడు జనంలోకి వెళ్లారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో97 అసెంబ్లీ నియోజకవర్గాలు,232 మండలాలు/మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణ విజయం సాధించింది.

**ప్రతికూల వాతావరణంలోనూ అడుగు ముందుకే!**

యువగళం సాగిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారంటే పాదయాత్ర ఎంతటి తీవ్రమైన ప్రభావాన్ని చూపిందో అర్థం చేసుకోవచ్చు. యువగళం యాత్ర జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర మాదిరి శని,ఆదివారాల్లో వీక్లీ ఆఫ్ లతో ఆషామాషీగా సాగలేదు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, తారకరత్న మరణం వంటి అనివార్యమైన పరిస్థితుల్లో మినహా ఎటువంటి విరామలేకుండా

వివరాలు 6లో..



## నగరానికి చేరుకున్న మంత్రి లోకేష్





**విశాఖపట్నం, జనవరి26, ప్రభాతవార్త:** సాక్షిపై పరువునష్టం కేసులో 3వసారి క్రాస్ ఎగ్జామినేషన్ కు హాజరయ్యేందుకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదివారం నగరానికి చేరుకున్నారు. సోమవారం అయినా విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకి హాజరు కానున్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఏర్పాటు చేరుకున్న లోకేష్ సెవెన్ హిల్స్ ఆస్పత్రి వెనుక ఉన్న పార్టీ కార్యాలయానికి వెళ్లి బస చేస్తారు. సోమవారం కోర్టు పనులు ముగించుకుని అనంతరం సాయంత్రం 4.30 గంటలకు విజయవాడ బయలు దేరి వెళతారు.



## హెచ్పిసిఎల్‌లో...

**విశాఖపట్నం, జనవరి,20, ప్రభాతవార్త** హెచ్పీసీఎల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ రామకృష్ణన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సిఐఎస్ఎఫ్ జవానుల గౌరవం స్వీకరించారు. చాలాకాలంగా హెచ్పిసిఎల్ లో సేవలందిస్తున్న వారందరికీ సర్వీస్ సర్టిఫికెట్ అందజేశారు ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ - ఈ డీ - వీ ఆర్ ఎం పీ అభిషేక్ త్రివేది, చీఫ్ జనరల్ మేనేజర్ - ఎచ్ ఆర్ జీ కిరణ్ కుమార్ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



## మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకు వెళదాం

- మిగతా 6 లో..

కలెక్టర్ హరేంధిర ప్రసాద్

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

ప్రజలను అలరించిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు

6 లో..



## స్వర్ణాంధ్ర సాధనలో అల్లూరి జిల్లా అన్ని రంగాల్లో ముందుకు..

76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో...

అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:

11 లో..

## విశాఖపట్నం పోర్ట్‌లో ..



**విశాఖపట్నం, జనవరి,20, ప్రభాతవార్త** విశాఖపట్నం పోర్ట్ లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని స్థానిక పోర్ట్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. పోర్టు ఛైర్పర్సన్ డాక్టర్ ఎం. అంగముత్తు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోర్టు సిఐఎస్ఎఫ్ ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించి పరేడ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మౌలిక వసతులను కల్పించడం ద్వారా పోర్టు అభివృద్ధితో పాటు విశాఖ అభివృద్ధికి పోర్టు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పోర్టును అభివృద్ధి పరిచే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానికంగా ఉన్న కేంద్ర ఫ్రభుత్లవ రంగ సంస్ధలతో కలిసి పని చేస్తున్నట్లు వెల్లడించారు.




## ‘ఏటికొప్పాక’కు హ్యాట్సాఫ్

ఏపీ ఖ్యాతిని ఢిల్లీ గడ్డపై నిలిపిన ఏటికొప్పాక బొమ్మలు

దేశ విదేశీయులను ఆకట్టుకున్న ఏటికొప్పాక శకటం

ప్రధాని మనసు గెలిచిన ఏటికొప్పాక బొమ్మలు

6 లో

## విశాఖ ఓల్డ్ మోటార్ పార్ట్స్ స్క్రూటర్, స్క్రాప్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

- వార్త 6లో..




## శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ లో..




**విశాఖపట్నం, జనవరి,20, ప్రభాతవార్త** శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ లో గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి ఈ వేడుకలు విద్యార్థులలో దేశభక్తిని ఐక్యతను పెంపొందించే విధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమానికి పరమ విశిష్ట సేవా మెడల్, విశిష్ట సేవా మెడల్ గ్రహీత మేజర్ జనరల్ బొల్లిన వెంకటరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే విశాఖపట్నం పరిశోధన కేంద్రంలోని ఐ సి ఏ ఆర్ టెక్నాలజీ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ యు శ్రీధర్, ప్రముఖ స్టాంప్ సేకరణ వ్యక్తి సుబ్రహ్మణ్యం అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ నేటి విద్యార్థులు బాధ్యతగల పౌరులుగా తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుందరపు..

స్థలం ఇచ్చిన దాతల పేర్లు గుర్తుండిపోయేలా ఉండాలి.. ఎమ్మెల్యే సుందరపు..

తరువాయి 6లో..

అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో భాగంగా జాయింట్ కలెక్టర్ జాహ్నవి జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం



# జాతీయ జెండాకు అవమానం...?

**గణతంత్ర వేడుకలకు ఆ పంచాయతీలు దూరం!!!**
**పార్టీల మధ్య కుమ్ములాటలే కారణం ?**
**గ్రామ కార్యదర్శులపై డీపీవో ఆగ్రహం**



**అనకాపల్లి, జనవరి 26, (ప్రభాత వార్త) :**

అనకాపల్లి, జనవరి 26, మేజర్ న్యూస్: జాతీయ జెండాకు అవమానం జరిగింది.... రాజకీయ పార్టీల నడుమ ఆధిపత్య పోరు కారణంగా అనకాపల్లి మండలంలో సుమారు 13 పంచాయతీల్లో గణతంత్ర వేడుకలు జరగకపోవడం విశేషం. జాతీయ జెండా పండుగ అంతా కలిసి ఐకమత్యంగా చేసుకునేది. మండలంలో అధికశాతం పంచాయతీ లు గత ఎన్నికల్లో వైసీపీ గెలుచుకుంది. గత ఏడాది అన్ని గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగానే జరిగాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో సమీకరణాలు మారాయి. కూటమి ద్వితీయ శ్రేణి నాయకులు చక్రం తిప్పడం మొదలుపెట్టారు. ఇపుడు గణతంత్ర వేడుకలు కొన్ని గ్రామాల్లో జరగకపోవడానికి ఈ ఆదిపత్య పోరు కారణంగా తెలుస్తోంది. గ్రామ ప్రథమ పౌరుడిని జెండా ఆవిష్కరణ చేయకుండా కూటమి నాయకులు అడ్డు తగులినట్లు భోగట్టా. పోనీ రాజకీయ పార్టీల నడుమ ఆధిపత్య పోరు జరిగిందనే అనుకుందాం. మరి పంచాయతీ కార్యదర్శులు ఏం చేస్తున్నట్లు ? ఎవరితో సంబంధం లేకుండా పంచాయతీ సిబ్బంది తో కలిసి జెండా పండగ జరపాలిగా ? వారెందుకు మరి చేయలేదు ? జాతీయ జెండా ముందు ఎవరు ఎక్కువ కాదుగా ? జెండా కోసం దేశ సరిహద్దులలో ప్రాణాలు అర్పిస్తున్న జవాన్ల స్ఫూర్తి మనకు ఎందుకు కొరవడింది ? పంచాయతీలో జెండా ఎగురవేసే పరిస్థితి లేకుంటే ఆ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి, కాని పంచాయతీ కార్యదర్శులు ఆ పని ఎందుకు చేయలేదు ? ఏది ఏమైనప్పటికీ ఒక చెడు సంస్కృతికి అనకాపల్లి లో బీజం పడింది. దీనికి ఉన్నతాధికారులు చెక్ పెడతారా ? లేక రాజకీయ పలుకుబడికి తలొగ్గుతారా ? వేచిచూద్దాం.

**డీపీవో ఆగ్రహం....**

అనకాపల్లి మండలంలో పలు పంచాయితీలలో గణతంత్ర వేడుకలు జరపని విషయమై జిల్లా పంచాయతీ అధికారిణి ని వివరణ కోరడం జరిగింది. గణతంత్ర వేడుకలు అన్ని గ్రామాల్లో తప్పనిసరిగా జరపాలి. గణతంత్ర వేడుకలు జరపని ఆయా పంచాయతీ కార్యదర్శులపై చర్యలు చేపడతామంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్



**మాధవధార :జనవరి 26 ప్రభాతవార్త**

విశాఖలో పోలీస్ పరేడ్ మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పాల్గొని జాతీయ పతకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.అనంతరం జిల్లాలో ఉత్తమ ప్రతిభా కనబర్చిన అధికారులు మరియు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఇందులో భాగంగా వేరువేరు కేసుల్లో ముద్దాయిలను కనుగొనబడి వారిని అరెస్ట్ చేసి ప్రాపర్టీని రికవరీ చేసిన మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నానుపాత్రుని శ్రీనివాస్ రావు కు కలెక్టర్ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.అయితే విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను శ్రీనివాస్ రావు కు గతంలో విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి పురస్కారం అందజేసి అభినందించారు.

## పద్మనాభం మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పద్మనాభం, జనవరి 26, ప్రభాతవార్త :**





పద్మనాభం మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలలోను, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ విజయకుమార్, తహాశీల్దారు ఆనందరావు తహాసీల్దారు కార్యాలయం వద్ద జాతీయ జెండాలను ఎగురవేసారు. అనంతరం ఎంపీపీ రాంబాబు, ఎంపిడిఒ, ఎమ్మార్వోలు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం, మహనీయుల త్యాగాలు, భారత రాజ్యాంగం గురించి వివరించారు.అలాగే ఉత్తమ సేవలను అందించిన ఎమ్మార్వో ఆఫీసుకి చెందిన 9 మంది సిబ్బందికి ఎమ్మార్వో ఆనందరావు ఉత్తమ అవార్డులను అందజేసారు. ఇలాగున మండల స్థాయిలో అవార్డుల సేవలను గుర్తించి అవార్డులు ఇవ్వడం మండల చరిత్రలో ఇదే మొదటిసారని రాంబాబు అన్నారు. ముందుగా అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీనాయుడు, మాజీ జెడ్పీటీసీ దాము, సన్యాసినాయుడు ఎర్రినాయుడు, సర్పంచ్ వెంకటరమణ పాల్గొన్నారు.

## మేజర్ డిఫెన్స్ అకాడమీలో ఘనంగా 76వ రిపబ్లిక్ డే వేడుకలు



**పెందుర్తి జనవరి 26 ప్రభాతవార్త :**

మండలంలోని మేజర్ డిఫెన్స్ అకాడమీ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా జరిగాయి. పెందుర్తి ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అకాడమీ చైర్మన్ దిలీప్ కుమార్ డైరెక్టర్ శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు జాతీయ జెండాను పట్టుకొని ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించి దేశభక్తి చాటుకున్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థుల ర్యాలీగా డిఫెన్స్ కాలేజీ నుండి పెందుర్తి స్టేషన్ వరకు సుమారు 500 మీటర్ల జెండాను పట్టుకొని ర్యాలీ చేశారు.అకాడమీ విద్యార్థులు ఉద్యోగులు దాదాపు అర కిలోమీటరు పొడవు గల జాతీయ జెండాను ప్రదర్శించి తమలోని జాతీయ భావాన్ని చాటుకున్నారు. పెందుర్తి ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించి విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

## సమాచార శాఖ కార్యాలయంలో..



**విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక మురళీనగర్ లోని ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్ ఆదివారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు.

## ప్రతి ప్రత్యక్ష క్షణాన్ని క్యాప్చర్ చేయండి: ఒప్పో రెనో 13 సిరీస్ విడుదలైంది

**విశాఖపట్నం, జనవరి 26 (ప్రభాత వార్త) :**

ఎంతో ఆసక్తి గా ఎదురుచూస్తున్న రెనో 13 సిరీస్ 5Gని ఒప్పో ఇండియా అధికారికంగా విడుదల చేసింది. స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని పునర్నిర్వచించేలా దీన్ని తయారు చేశారు. దీనిలోని మీడియా టెక్ డిమెన్సిటీ 8350 ఎస్ఓసి తో శక్తినిచ్చే ఫ్లాగ్‌షిప్–స్థాయి కెమెరా సిస్టమ్‌ను కలిగి ఉంది. ఇమిజింగ్, ప్రొడక్టివిటీ రెండింటినీ అందించేలా అత్యాధునిక ఏ ఐ ఫీచర్లు కలిగిన, రెనో 13 సిరీస్ అసాధారణమైన పనితీరును అందించేలా తయారు చేశారు. తన అల్ట్రా–డ్యూరబుల్ డిజైన్‌తో, ఈ సిరీస్ – రెనో 13 మరియు రెనో 13Proతో సహా – నీరు మరియు ధూళి నిరోధకత కోసం IP66, IP68 మరియు IP69 సర్టిఫికేషన్లను కూడా కలిగి ఉంది. ఇది శైలి మరియు మన్నిక రెండింటినీ విలువైన వారికి సరైన పరికరంగా ఉంటుంది. అదనంగా, Reno 13 సిరీస్ 80W సూపర్‌ఉక్ ఫాస్ట్–ఛార్జింగ్‌ను అందిస్తుంది. ఇది విస్తరించిన వినియోగానికి కోసం సరైన శక్తిని నిర్ధారిస్తుంది. స్మార్ట్‌ఫోన్‌లు ఇప్పుడు మెయిన్‌లైన్ రిటైల్ అవుట్‌లెట్‌లు, ఒప్పో ఇ–స్టోర్ మరియు ఫ్లిప్ కార్ట్ ద్వారా కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయి. ధరలు రూ. 37,999 నుంచి ప్రారంభమవుతాయి. అండర్ వాటర్ ఫోటోగ్రఫీతో సృజనాత్మకతను పొందండి" పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న దుమ్ము ప్రవేశం, నీటి నిరోధక రేటింగ్‌లు నీటి అడుగున ఫోటోగ్రఫీకి కొత్త అవకాశాలను Reno13 తెరుస్తుంది. దీనిలోని IP66, IP68 మరియు IP69 సర్టిఫికేషన్లు పరికరం ఉపరితలం పైన, కింద అద్భుతమైన క్షణాలను క్యాప్చర్ చేస్తుందని నిర్ధారిస్తుంది. నీటి అడుగున చిత్రాలను మెరుగుపరచడానికి AI అడ్జెస్ట్‌మెంట్లు ఉంటాయి.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, విశాఖపట్నంలో జరిగిన రక్తదాన శిబిరం

**విశాఖపట్నం, జనవరి 26 (ప్రభాత వార్త) :**



"రక్తం దానం చేయడం అంటే ఎవరో ఒకరి జీవితానికి ఇచ్చే ఓ బహుమతి" అని మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ శ్రీ వరదా రవి కుమార్ గారు విశాఖపట్నం ద్వారకానగర్ బ్రాంచ్లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం ప్రారంభించేటప్పుడు అన్నారు. ఆయన మాట్లాడుతూ, భారతదేశ గణతంత్ర దినోత్సవం దేశ స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు, విలువలు, మరియు వారి ఆత్మవిశ్వాసం యొక్క చిహ్నంగా నిలిచింది అని, ఈ రోజు భారతదేశానికి అత్యంత చారిత్రక మరియు సంకేతాత్మకమైన గొప్ప రోజు అని పేర్కొన్నారు. ఆయన 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం యొక్క అంశం "స్వర్ణిం భారత్: వారసత్వం మరియు అభివృద్ధి" అని పేర్కొన్నారు. ఇది భారతదేశం యొక్క సంప్రదాయాలను, సంస్కృతిని గౌరవించడమే కాకుండా, అభివృద్ధి మరియు ఆధునికీకరణలో కూడా దేశం చేసిన పురోగతిని సూచిస్తుంది అన్నారు . రక్తదాన శిబిరంలో మాట్లాడుతూ, ఒక్క రక్తపు చుక్క ఒకరి జీవితంలో అద్భుతమైన మార్పు తీసుకురావచ్చు, రక్తదానం చేయండి, అని ఆయన పేర్కొన్నారు. రక్తదాన దాతలకు ధన్యవాదాలు తెలిపారు మరియు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. "ప్రతి సంవత్సరము గణతంత్ర దినోత్సవం మరియు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్లో సామాజిక భద్రతా కార్యక్రమాలు నిర్వహించడం సంప్రదాయంగా ఉంది" అని మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ హెచ్.ఆర్ మేనేజర్ శ్రీమతి బి. దివ్య జ్యోతి తెలిపారు. ఈ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మిల్లేనియం, విశాఖ రక్త కేంద్రం (Visakha Blood Centre) తో కలిసి ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించిందని పేర్కొన్నారు. మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్లో 175 మందికిపైగా ఉద్యోగులు మరియు విద్యార్థులు రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతను చాటారు . ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు శ్రీ డి. రామ్ రవి శంకర్, ప్రాజెక్ట్ డైరెక్టర్, డాక్టర్ యుగంధర్ , విశాఖ రక్త కేంద్రం మరియు అన్ని రక్తదాన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. విశాఖ రక్త కేంద్రం మరియు మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## పలువురు ఉద్యోగులకు ఉత్తమ ప్రతిభ పురస్కారాలు



**ఆనందపురం జనవరి 26, ప్రభాతవార్త**

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పలువురు మండల అధికారులు జిల్లా కలెక్టర్ హరిందీర ప్రసాద్ చేతులు మీదుగా ఆదివారం ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. తహసిల్దార్ పి. శ్యామ్ ప్రసాద్, ఎంపీడీవో వి. జానకి, ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. గంగునాయుడు, స్టాఫ్ నర్సు ఆర్. రామలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ బి. కోటేశ్వరరావు, కేజీబీవీ బయాలజి టీచర్ పి.ఎస్తేరులకు రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా స్థాయి అవార్డులు లభించాయి. ఈ మేరకు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు అవార్డులు అందుకున్న వారిని అభినందించారు.

## వైసిపి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**



**విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:**

రాష్ట్ర మత్స్యకార విభాగం అధ్యక్షులు పేర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు జరగడం లేదు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజల హక్కులను వైయస్ఆర్సీపీ కాపాడుతుందని ఆయన అన్నారు. సాయి రెడ్డి రాజీనామా గురించి అమర్నాథ్ మాట్లాడుతూ ఆయన వ్యక్తి గత కారణాలతో రాజీనామా చేశారని చెప్పారు. పార్టీ మారే వారిని వద్దని చెబుతాము తప్ప వారు కాళ్లు పట్టుకొని ఆపమని అన్నారు. నాయకులను ఏ విధంగా తయారు చేయాలో వైఎస్ జగన్ కు తెలుసు. వైయస్ జగన్ ఒక టార్చ్ బేరర్. చంద్రబాబు మీద నమ్మకం లేకనే గతంలో టిడిపి రాజ్యసభ సభ్యులు నలుగురు టిడిపిని వీడిపోయారా. నాయకులు మీద రాజకీయంగా ఒత్తిడి ఉంటుంది. కొంతమంది తట్టుకుంటారు మరి కొంతమంది తట్టుకోని నిలబడలేరు అని అమర్నాథ్ పేర్కొన్నారు. పెట్టుబడును రాకపోయేసరికి దావోస్ పై చంద్రబాబు మాట మార్చారు. దావోస్ పర్యటన ఒక మిధ్య అంటూ మాట్లాడుతున్నారు. పదిసార్లు దావోస్ వెళ్లి వచ్చిన తరువాత అది మిధ్య అని తెలిసిందా అని తెలిసిందా? అని అమర్నాథ్ ప్రశ్నించారు.

## స్వచ్ఛంద సేవలో యువత ముందుండాలి



**ఆనందపురం జనవరి 26, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రామవరం లిఖిత ప్రాథమిక చికిత్స కేంద్రం వద్ద ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వచ్ఛంద సేవలో ముందుండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణుల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలన్నారు. ఈ వైద్య శిబిరం ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఆర్ఎంపి వైద్యుడు లోగిస గణేష్ కు శాలువా కప్పి సత్కరించారు. ఈ శిబిరంలో 250 మందికి ఉచితంగా పరీక్షల నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 100 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ బ్లడ్ బ్యాంక్, అక్షయ హాస్పిటల్, విజన్ ట్రీ ఐ హాస్పిటల్ బోగేష్ తో కూడిన బృందం ఆరోగ్య సేవలు అందించగా స్థానిక సర్పంచ్ ఎర్ర రాజు, తర్లువాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, చందక మాజీ సర్పంచ్ పాంద్రంకి అప్పలరాజు, కోరుకొండ మూర్తి, వైకుంఠ సహాయ సహకారాలు అందజేశారు.

## ప్రకృతి వ్యవసాయ సాగుని పరిశీలించిన నెథర్లాండ్ బృందం



**ఆనందపురం జనవరి 26, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలోని పాలవలసలో ప్రకృతి వ్యవసాయ సాగు భూములను నెథర్లాండ్ కు చెందిన ప్రెసిడెంట్ ఆఫ్ వేజనింజన్ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ ఐఆర్ స్తొజ్కీ హీమోవార, అకౌంట్ మేనేజర్ జి.కె.డి కళ్యాణ్ చక్రవర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాలను సందర్శించి వ్యవసాయంలో పాటించే పద్ధతులు, పెట్టుబడి విధానాలు, పండిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తర్లువాడ గ్రామంలో అవని ఆర్గానిక్ స్టోర్ ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయం అధికారి మోహనరావు భీమిలి ఏడిఏ విజయేంద్ర ప్రసాద్ ,ఆనందపురం మండల ఏవో సంధ్య రత్న ప్రభ, విహెచ ఏ దీపిక రైతులు పాల్గొన్నారు.

## విశాఖ సెంట్రల్ జైల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆరిలోవ, జనవరి 26, ప్రభాతవార్త**

విశాఖ సెంటర్ జైల్ ప్రాంగణంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జైలు పర్యవేక్షణ అధికారులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. పరేడ్ కమాండర్ గా సిహెచ్ రాజశేఖర్రెడ్డి, ప్లటూన్ కమాండర్స్ గా ఎల్ వి ఎస్ నాయుడు జి కనకరాజు వై ఎస్ ఎన్ నాయుడు సిబ్బందితో కవాతు ప్రదర్శించారు. జాతీయ గీతాలాపన అనంతరం గణతంత్ర దినోత్సవం యొక్క ఆవశ్యకత గురించి పర్యవేక్షణ అధికారి వారు సిబ్బందికి తెలియజేశారు. ఈ సందర్భంగా వృత్తిరీత్యా ప్రతిభ కనపరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి, కలెక్టర్ అవార్డుల గ్రహీతలలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప పర్యవేక్షణ అధికారులు ఎన్ సాయి ప్రవీణ్, సిహెచ్ సూర్య కుమార్ ఇతర జైలు అధికారులు, ఏపీ ఎస్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఐకాన్ అవార్డు పురస్కారానికి ఎంపికైన సోమేష్ గురుస్వామి



**ఆరిలోవ, జనవరి 26, ప్రభాతవార్త**

స్థానిక తొమ్మిదో వార్డ్ విశాలాక్షినగర్ కు చెందిన శ్రీరామ అయ్యప్ప అన్నదానం ట్రస్ట్ చైర్మన్ సోమేష్ గురు స్వామికు కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ మరియు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు పురస్కారాలకు ఎంపికైనట్టు ఆ సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఫిబ్రవరి 02వ తారీఖున విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఈ పురస్కారాన్ని అందజేయునట్లు పేర్కొన్నారు. కార్తీక మాసంలో అయ్యప్ప భక్తులకు ప్రతీ రోజు అన్నదానం చేసి విశిష్ట సేవలందించిన శ్రీరామ అయ్యప్ప అన్నదానం ట్రస్ట్ చైర్మన్ సోమేష్ గురు స్వామి కు జాతీయ స్థాయిలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డుకి ఎంపికయ్యానన్నారు.

## మహనీయుల త్యాగఫలమే గణతంత్ర దినోత్సవం

**-ఏపీఈపీడీసీఎల్ విజిలెన్స్ ఎస్పి సిహెచ్ రామకృష్ణ**



**జగదాంబ జనవరి 26 ప్రభాతవార్త**

పోలీస్ రిజర్వ్ బ్యారెక్స్ క్వార్టర్స్ లో గల పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ ( పాపా హోమ్ ) ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీఈపీడీసీఎల్ విజిలెన్స్ ఎస్పి సిహెచ్ రామకృష్ణ ప్రసాద్ జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు . అనంతరం ఆయన పాపా హోమ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహనీయుల త్యాగఫలంతోనే గణతంత్ర దినోత్సవం లభించిందని అన్నారు . మన భారతదేశ ఘన కీర్తికి చిహ్నంగా గణతంత్ర దినోత్సవం నిలిచిందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డి సూర్య ప్రకాశ రావు , ఉపాధ్యక్షులు పి వెంకటేశ్వరరావు , కార్యదర్శి వి ఎస్ ప్రకాశరావు , కోశాధికారి రమేష్ చంద్ జైన్ , భాస్కర్ శ్రీనివాస్ మీడియా ఇంచార్జ్ ఎం వి రాజశేఖర్ , పాపాహోమ్ విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు .

## హైస్కూల్‌కు పూర్వ విద్యార్థులు వాటర్ డిస్పెన్సర్ బహూకరణ

**ఆనందపురం జనవరి 26, ప్రభాతవార్త**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆనందపురం హైస్కూల్ లో 2011-2012 విద్యా సంవత్సరం లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వాటర్ డిస్పెన్సర్ ను హైస్కూల్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి రాష్ట్రపతి అవార్డు గ్రహీత ధనియాల సాయి, దుక్క భాస్కరరావు, టి చంద్రశేఖర్, పి సాయి పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంకులో 76వ గణతంత్ర దినోత్సవం



**విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య అమరవీరుల త్యాగఫలమే మనకు స్వాతంత్రం వచ్చిందని ఆ ఫలాలు ప్రతి ఒక్కరు అనుభవిస్తున్నారని ఏజీఎం ఎస్. కామాక్షి ప్రసాద్ అన్నారు. ఆదివారం స్టేట్ బ్యాంక్ హెడ్ లోన్ సెంటర్ -2 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిర్ ఫోర్స్ లో సేవలు అందించి పదవి విరమణ పొందిన సాహా ఆధ్వర్యంలో ఏజీఎం పతాక ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా ఆయన బ్యాంకు ఉద్యోగులు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు వినియోగదారులకు అన్ని విధాలా సేవలు అందించాలని ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ జీవన్ కుమార్ తో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాలలో ఘనంగా ముగిసిన భారీ వైజ్ఞానిక ప్రదర్శన.

**పద్మనాభం, జనవరి 26, ప్రభాతవార్త:**





మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాలలో 21వ వార్షికోత్సవం సందర్భంగా గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న భారీ వైజ్ఞానిక ప్రదర్శన ఆదివారం తో ముగిసింది. విద్యార్థుల పలు అంశాలపై ఏర్పాటు చేసిన సుమారు 500 వైజ్ఞానిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.అలాగే పిల్లలలో ప్రశ్నించే విధానం అలవాటు అవడానికి ఏర్పాటు చేసిన పార్లమెంట్ అనకరణ కార్యక్రమంపై తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.ఎస్.టి.ఎల్.అధ్యక్షత పి.కలపాల మాట్లాడుతూ పిల్లలలో దాగివున్న విజ్ఞానంను వెలికి తీయడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన దోహదపడుతుందని,లక్ష్యాన్ని చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. పాఠశాల ప్రగతిని పాఠశాల కరస్పాండెంట్ అలీవరరాయ్ వివరించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేంద్ర పురస్కారగ్రహీతలకు అభినందనలు



**జగదాంబ జనవరి 26 ప్రభాతవార్త**

భారత ఘణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర టిడిపి శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్, సామాజిక సమస్యలపై నిరంతర ఉద్యమాలకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం "పద్మశ్రీ" పురస్కారాలు అందజేయడం అభినందనీయమని రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ దా"ఈతలపాక సుజాత కొనియాడారు. ఈ సందర్భంగా ఎల్ ఐ సి బిల్డింగ్ దగ్గర గల భారత రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహారులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తెలుగు మహిళలు శ్రీదేవి, సౌజన్య, పద్మ తదితరులు పాల్గొన్నారు

## గాజువాకలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గాజువాక,జనవరి 26,ప్రభాతవార్త :**





గాజువాక లో 76వ గణతంత్ర వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. కులమతాలకు,రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ,ప్రయివేట్ కార్యాలయాలలో,పరిశ్రమలలో, పోలీస్‌స్టేషన్ లలో ఈ వేడుకలు నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. భారత రాజ్యాంగం నిర్మాణంలో పాల్గొన్న ప్రతినిధులు డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ తో సహా అందరికీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను,భరతమాతముద్దుబిడ్డల సేవలను స్మరించుకుంటూ మిఠాయిలు పంచి ఒకరికొకరు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరికి జీవించే హక్కును కల్పించిన రోజే రిపబ్లిక్ డే అని వక్తలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలకు చెందిన అధికారులు,ఉద్యోగులు,జోనల్ అధికారులు,సిబ్బంది పోలీస్ అధికారులు సిబ్బంది, పలువురు రాజకీయ నాయకులు,దేశభక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో 76 వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనముగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎం జ్ఞానసుందరం జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమం లో సంస్థ అధికారులు రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు , పిల్ల నారాయణ పాత్రుడు,శ్రీకాంత్ అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయ నకు సంబంధించిన కరపత్రాలు, సిఎస్ఆర్ కు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. 72వ వార్డు పాతకర్లపాలెం సచివాలయం వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. జనవరి 26 భారత రాజ్యాంగం అమలు జరిగిన రోజని అన్నారు. రవీంద్ర స్కూల్ విద్యార్థులకు పెన్నులు చాక్లెట్లు పంపిణీ చేశారు. 68వ వార్డ్ పంచవటి కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ , వైయస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.

## పద్మనాభం ఎమ్మార్వో ఆనందరావుకు ఉత్తమ అవార్డు



**పద్మనాభం, జనవరి 26, ప్రభాతవార్త :**

పద్మనాభం తహాశీల్దారు కె.ఆనందరావు మండల ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ హరీందరప్రసాదు ఉత్తమ అవార్డును ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఈ అవార్డును కలెక్టర్ హరీంద్రప్రసాదు చేతుల మీదుగా ఆనందరావు అందుకున్నారు.ఎమ్మార్వో ఆనందరావును సిబ్బంది అభినందించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జగదాంబ జనవరి 26 ప్రభాతవార్త**



శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ రిపబ్లిక్ డే కార్యక్రమానికి వివేకనంద సంస్థ డాక్టర్.C.M.A. జహీర్ అహ్మద్, ఆంధ్ర, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల చైర్మన్ మక్సుద్ అహ్మద్ జెండా వందనం నిర్వహించారు. అనంతరం వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా డాక్టర్ అహ్మద్ మాట్లాడుతూ దీనినే గణతంత్ర దినోత్సవంగా భారతదేశం మొత్తం వేడుకలను నిర్వహిస్తారని తెలియజేశారు. డాక్టర్ అహ్మద్ , మక్సూద్ , సంస్థ అధ్యక్షులు అప్పారావు ,సంస్థ సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు భారతమాతకు జేజేలు అంటూ నినాదాలతో సైకిళ్లతో ర్యాలీని నిర్వహించారు. పిల్లలకు పుస్తకాలను, చాక్లెట్లు ,బిస్కెట్లను పంచారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, మహిళా సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## టీవీ దొంగలు అరెస్ట్



**ఆరిలోవ, జనవరి 26 ప్రభాతవార్త**

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పార్వతి నగర్ లో ఓ ఇంట్లో దొంగలు చొరబడి టీవీ ని దొంగలించి ఆరిలోవ క్రైమ్ సిబ్బందికి పట్టుబడ్డారు. ఆరిలోవ క్రైమ్ ఎస్ఐ హరికృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం ఆరిలోవ పార్వతి నగర్ లో నివాసం ఉంటున్న బెల్లపు సంతోష్ కుమార్ అనే వ్యక్తి తన ఇంటికి తాళం వేసి సంక్రాంతి పండుగకు బొబ్బిలి వెళ్లారు. ఇంటి యజమాని తనకు ఫోన్ చేసి మీ ఇంటి వేసిన తాళాలు తీసి ఉందని చెప్పడంతో కంగారుపడి ఊరు నుండి వచ్చి చూసేసరికి ఇంట్లో వస్తువులు చిందరవందరగా ఉండడంతో పాటు ఇంట్లో టీవీ దొంగతనం అయినట్లు గుర్తించారు. దీంతో ఆరిలోవ క్రైం సిబ్బందికి ఫిర్యాదు చేయడంతో రంగంలో దిగిన పోలీసులు ఆ ప్రాంతంలో ఉన్న సిసి ఫుటేజ్లు ద్వారా నిందితులైన కిల్లంపల్లి గోవిందరాజు, పడాల రఘుదేవ్ అనే వ్యక్తులుగా గుర్తించి అదుపులో తీసుకున్నారు. వీరితోపాటు ఒక మైనర్ బాలుడిని అదుపులో తీసుకొని జువైనల్ హోమ్ లో భద్రపరిచారు. 32 ఇంచెస్ రెడ్మీ టీవీని స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై తెలిపారు .

## యువతతోనే దేశ భవిష్యత్తు

**ఆనందపురం జనవరి 26, ప్రభాత వార్త**



యువత దేశానికి ఎంతో ముఖ్యమని అఖిల భారత విద్యా భారతి విద్యాలయాల అధ్యక్షుడు దూసి రామకృష్ణ అన్నారు. ఆదివారం ఆనందపురం ఖండ ఓ ఆధ్వర్యంలో భారతాంబిక ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ యువతతోనే భారత అభివృద్ధి సాధ్యమన్నారు. ఆర్ఎస్ఎస్ లక్ష్యం వ్యక్తి నిర్మాణం అని, వ్యక్తి నిర్మాణం ద్వారా సమాజాన్ని జాగృతం చేయడం ద్వారా దేశ గణతంత్రాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని యువత భారత్ లో ఉన్నారని. విద్య వ్యక్తికి సంపద, యువత దేశానికి సంపదని తద్వారా పృథ్వి లో భారత ఉనికిని చాటాలన్నారు. దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులు అని గురజాడ గారు చెప్పినటువంటి పద్యాలను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధి కోసం యువత పనిచేయాలన్నారు. ఈసందర్భంగా ఆనందపురం కూడలిలో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం ఖండ కార్యవాహ బాలి రవికుమార్, తమ్మిన నరసింహారావు, దుక్క అప్పలరాజు, దారి సతీష్, ఉమామహేశ్వరరావు, కేశవ నాయుడు, బి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్ బాలకృష్ణకు ఉత్తమ అధికారి అవార్డు



మాకవరపాలెం జనవరి 26 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం విద్యుత్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డు వరించింది. ఈ మేరకు ఆదివారం జిల్లా ఈపీడీసీఎల్ సిఎండి పృద్వితేజ్ చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డు అందుకున్నారు. బాలకృష్ణ మాకవర పాలెంలో విద్యుత్తు ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్న నాటినుండి మండల ప్రజలు మన్ననలు పొందుతున్నారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలోనూ రాజకీయాలకు వర్గాలకు అతీతంగా నాయకులు అందరూ ముక్తకంఠంతో ఇంజనీర్ బాలకృష్ణ అందిస్తు ఆయన సేవలను కొనియాడడం గమనార్హం. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అధికారి అవార్డు స్వీకరించిన బాలకృష్ణ సందర్భంగా మాట్లాడుతూ ఈపీడీసీఎల్ సిఎండి పృద్వితేజ్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నాకు ఈగుర్తుకు కారణమైన సబ్ స్టేషన్ పరిధిలోని ఉద్యోగి సహకారం ఎంతో ఉందన్నారు. బాలకృష్ణకు అవార్డు స్వీకరించిన పట్ల లైన్ ఇన్స్పెక్టర్ మాణిక్యాలరావు తోటి సిబ్బంది అభినందనలు వ్యక్తపరుస్తున్నారు. బాలకృష్ణ అవార్డు అందుకోవడం పట్ల టిడిపి,వైసిపి,జనసేన,బిజెపి నాయకులు హర్షం వ్యక్తపరుస్తున్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

అనకాపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



నాగులాపల్లి ఆర్ఎస్ఎస్ వివేకానంద శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గంతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భముగా గ్రామం మొత్తం తిరిగి పదసంచలన్ చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానందబాల శాఖ శిక్షక్ కర్రి వాసు మాట్లాడుతూ క్రమశిక్షణకు, దేశభక్తికి ఆర్ఎస్ఎస్ మారుపేరని అన్నారు. బాలలకు చిన్నతనం నుంచి ఆర్ఎస్ఎస్ కు అనుబంధం ఉండాలని, అపుడే వారు మంచి దేశభక్తితో పెరుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మల్ల కాళేశ్వరావు, ఆర్ఎస్ఎస్ నాయకులు కొణతాల వెంకట్రావు, ఆర్ఎస్ఎస్ బాల సైన్యం పాల్గొన్నారు.

## బాలకృష్ణకు పద్మభూషణ్ హర్షణీయం



అనకాపల్లి, జనవరి 26, ప్రభాతవార్త

ప్రముఖ సినీ హీరో బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు దక్కడం హర్షణీయమని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. కెమెరా ముందుకు వచ్చి 50 ఏళ్లుగా ఆ బాల గోపాలాన్ని అలరిస్తూ తన నటన ప్రయాణాన్ని సాంఘిక జానపద పౌరాణిక చిత్రాలలో తన నటనా చాతుర్యంతో పాటు ప్రేక్షకులను అలరిస్తూ, ఇటు ప్రజాక్షేత్రంలో సేవలు అందిస్తూ మూడు పర్యాయాలు హిందూపూర్ శాసనసభ్యుడిగా ఎన్నికైన బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ అందివ్వడం హర్షణీయమని అన్నారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నందమూరి తారకరామారావు తర్వాత అటు జానపదాలు, పౌరాణికాలు, సాంఘిక చారిత్రక పాత్రలు పోషించడం తనకు తానే సాటి అని తండ్రికి తగ్గ తనయుడని పద్మభూషణ అవార్డుతో బాలకృష్ణ నిరూపించుకున్నారని అన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

అనకాపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



జిల్లా పోలీసు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వారి సతీమణి జూనియర్ సివిల్ జడ్జి నిఖిత సిన్హా జాతీయ పతాకావిష్కరణ చేసి, గౌరవ వందనం చేసి సిబ్బందికి గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గణతంత్ర దినోత్సవ విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.దేవ ప్రసాద్, అదనపు ఎస్పీ (క్రైమ్) ఎల్.మోహన్ రావు, ఎస్.బి డిఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ శ్రావణి, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఈ.శ్రీనివాసులు, డి.టి.సి డిఎస్పీ మోహన్ రావు, ఎ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.వో ఎ.రామకుమార్, ఇన్స్పెక్టర్లు/ఆర్.ఐలు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, రామకృష్ణారావు, మన్మధరావు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అనకాపల్లి పట్టణం, ఎన్.టి.ఆర్ మైదానం నందు ముందుగా పోలీసుల నుండి జిల్లా కలెక్టర్, ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్ మైదానంలో జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఎగురవేసి, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై జిల్లా కలెక్టర్ ఎస్పీ పోలీసు పరేడ్ ను పరిశీలించారు. పరేడ్ కమాండర్ ఎల్.మన్మధరావు ఆధ్వర్యంలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది నిర్వహించిన కవాతు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. వివిధ శకటాల ప్రదర్శనలో జిల్లా పోలీసు తరఫున మాబ్ ను కంట్రోల్ చేసే వజ్ర వాహనం, ఫోక్సో కేసు దర్యాప్తు నిమిత్తం మహిళా పోలీస్ స్టేషన్ కు చెందిన ప్రత్యేక వాహనం పాల్గొన్నాయి. జిల్లా పోలీస్ శాఖ చెందిన జాగిలాలు కలెక్టర్ కి, ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికాయి. అనంతరం జాగిలాలు గోల్డీ, రీటా, ఫ్లో, లక్కీ జాగిలాలతో షో నిర్వహించారు. జాతీయ సమైక్యతను చాటేలా వివిధ పాఠశాలలు మరియు కళాశాల విద్యార్థులు, కళా బృందాల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ విజయ కృష్ణన్ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసులకు విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన మొత్తం 70 మంది పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేశారు.

**ప్రశంసా పత్రాలు పొందిన అధికారులు:**

అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు ఎస్.లక్ష్మణ మూర్తి, షేక్ గఫూర్, ఎస్.గణేష్, పి.పైడపు నాయుడు, ఎల్.రేవతమ్మ, టి.కళ్యాణి, టి.వి.విజయకుమార్, బి.రామకృష్ణారావు, ఎల్.మన్మధరావు, ఎస్సైలు సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కె.బాలసుబ్రమణ్యం, జూనియర్ అసిస్టెంట్ టి.వెంకటరమణ, 10వ ఎ.డి.జె కోర్టు, 9వ ఎ.డి.జె కోర్టు, చోడవరం, పి.పి యా.వెంకట్రావు, పోలీసు సిబ్బంది ప్రశంసా పత్రాలు కలెక్టర్ నుండి స్వీకరించారు.

## అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..!

నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో సచివాలయాలు కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహాత్ముల విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎండిఓ కార్యాలయం వద్ద ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, 50 పడకల ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ జయలక్ష్మి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ అన్నే నరసింహమూర్తి, నక్కపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ కె. కుమార్ స్వామి, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ సువర్ణ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ శ్రీదేవి, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ శ్రీదేవి, కేజీబీవీ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ సలీమా, నక్కపల్లి సచివాలయం వద్ద కార్యదర్శి మూర్తితోపాటు మండలంలోని జిల్లా పరిషత్, ఎలిమెంటరీ పాఠశాలలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముల త్యాగ ఫలితంగా సాధించిన ఈ గణతంత్ర దినోత్సవాన్ని మనం జరుపుకోవడం సంతోషంగా ఉందని, ఆ మహాత్ముల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేసినప్పుడు సమాజాన్ని ముందుకు నడిపించగలుగుతామని అన్నారు. ఎస్సై సన్నీ బాబు, ఎంఈఓ నరేష్, డిటి అన్నాజీరావు ,ఎలక్షన్ డిటి నారాయణరావు, ఇన్చార్జ్ ఆరై కన్నబాబు, జూనియర్ అసిస్టెంట్ మూర్తి ,ఎనర్జీ ఏపిఎం భాగ్యలక్ష్మి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు( పెంకుల రాజు) తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ర్యాలీ

నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాయక రావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి కేంద్రంగా పట్నంలోని తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి ఆధ్వ ర్యంలో నక్కపల్లి పట్టణంలోని శనివారం అవగా హన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, టిడిపి మండలశాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఎలక్షన్ డీటీలు నారాయణరావు, అన్నాజీరావు, ఇన్చార్జి ఆర్ఐ కన్నబాబు, ఇంచార్జ్ ఈవో పిఆర్డి మజ్జి శ్రీనివాసరావు, వీఆర్వో కామరాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోసూరి నాని బాబు, స్కూల్ చైర్మన్ శ్రీను, కోసూరి శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.



**నక్కపల్లి సచివాలయం వద్ద గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కార్యదర్శమూర్తి తోపాటు సర్పంచి నేతల జయ రత్నకుమారి రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ,కూటమి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, అడ్డూరి లోవరాజు, పోలినాటి నానాజీ, బీసీ నాయకులు కోసూరు శ్రీను, అల్లాడ తాతారావు, సంఘ సేవకులు నవర నూకరాజు శర్మ లు ఉన్న దృశ్యం... (నక్కపల్లి ,ప్రభాతవార్త)**

## స్వతంత్ర సమరయోధులకు సత్కారం



నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త

జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా పాయక రావుపేట నియోజకవర్గ స్థాయిలో నక్కపల్లి కేంద్రంగా శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్పీసీఎల్ డిప్యూటీ కలెక్టర్ సనపల సుధా సాగర్ ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆర్. నరసింహ మూర్తి సారథ్యంలో శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా పట్నంలోని ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఓటు హక్కుపై అవగాహన కలిగించే ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి ,ఎండిఓ దెందుకూరు సీతారామరాజులు మాట్లాడుతూ భారతదేశం యొక్క రాజకీయ వ్యవస్థను నిలబెట్టేందుకు ఓటు అనే ఆయుధం చాలా ప్రాముఖ్యత కలిగినదని, అది ఏమాత్రం సక్రమమైన రీతిలో ఉపయోగించుకోకపోతే ఎంతో నష్టం వాటిల్లుతుందని, అందుకే ఆ హక్కును దుర్వినియోగం చేయకుండా సద్వినియోగ పరచుకోవాలని కోరారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఓటు ఈ దేశ దిశ దశలను మార్చేస్తాదని, అందుకే ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఆ విధంగా వినియోగించుకోవడం వల్ల దేశానికి, మన ప్రాంతానికి ఉపయోగ ఉంటుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందితే ఎంతో ఉపయోగ ఉంటుందని, ఒక ఓటు ఎన్నో మార్పులు తీసుకొస్తాదని అన్నారు. సీనియర్ సిటిజనులైన దేవవరపు కొండల రావు, నున్న సుబ్రమణ్యం, అడ్డూరి ఈశ్వరరావులను ఎలక్షన్ డిటి నారాయణరావు, ఇన్చార్జ్ ఆరై కన్నబాబుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, పాఠశాల చైర్మన్ శ్రీను, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోసూరి నాని బాబు, బీసీ నాయకులు కోసూరు శ్రీను, వీఆర్వో కామరాజు, ఇన్చార్జి ఈవో పిఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మూర్తి, పివిపి రాజశేఖర్ సచివాలయ సిబ్బంది సురేష్ ,గణేష్ లతో పాటు పలువురు రెవిన్యూ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో మాంసం విక్రయాలు... పట్టించుకోని అధికారులు...

ఎలమంచిలి, జనవరి 26, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో పట్టణములోని రిపబ్లిక్ డే రోజున మాంసం విక్రయాలు జరగకుండా చూడవలసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఎక్కడ చూసిన మాంసం విక్రయాలు చేపల యదేచ్చగా జరిగాయి. కనీసం అధికారులు అటుగా కూడా చూడకపోవడంతో విక్రయించేవారు ఎవరికీ భయపడకుండా విక్రయాలు జరిపారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు సంబంధిత అధికారులు రిపబ్లిక్ డే రోజున విక్రయాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

ఎలమంచిలి ,జనవరి 26, ప్రభాతవార్త



నియోజకవర్గ రాంబిల్లి మండలం వెంకటాపురంజనసేన పార్టీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని గౌరవ వందనం చేశారు. అనంతరం పార్టీ శ్రేణులకు స్వీట్లు తినిపించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి, స్వేచ్ఛ, ప్రజాస్వామ్య, సార్వభౌమాధికారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఆనద దాయకం అని అన్నారు. దేశ అభివృద్ధికి ,పురోగతికి రాజ్యాంగాన్ని తయారు చేసుకుని పరిపాలన చేసుకున్న గొప్ప రోజు అని తెలిపారు. కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు, వీర మహిళలు శ్రేణులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు

నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవ సందర్భంగా డాక్టర్ అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సన్నీ బాబుతో పాటు తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఎంఈఓ నరేష్ ఏపీవో భాగ్యలక్ష్మి రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. శ్రీపాద ప్రసాద్, ఆర్ఐ కన్నబాబు, జూనియర్ అసిస్టెంట్ మూర్తి పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం వద్ద

నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండలం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో 76వ గణతంత్రదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బోడపాటి శివదత్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కాగిత ఎంపీటీసీ జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, జాయింట్ సెక్రటరీ కురందాసు అప్పలరాజు, జిల్లా ప్రోగ్రాం కోర్డినేషన్ నాయకులు పిక్కి స్వామి, ఉపమాక పంచాయతీ పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, పిక్కి గోవిందు, ఏరిపల్లి చిన్న, విత్తనాల సతీష్, రాజు బంగారి, చీడిపల్లి ఎర్రయ్య దొర, సుంకర సాయి, రాజు, లోవరాజు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల చోడవరంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

చోడవరం, జనవరి 26, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతదేశ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం ఒకటి, రెండు, మూడు వారి ఆధ్వర్యంలో ఎన్సిసి క్యాడెట్స్ స్వాగతంతో కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా 76వ జాతీయ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను అధ్యాపకులు విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత మన కంటూ పరిపాలన కొరకు ఒక రాజ్యాంగ రూపకల్పన రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసుకొని జనవరి 26 1950 న అమల్లోకి రాజ్యాంగాన్ని తీసుకురావడం జరిగింది.ఈ రాజ్యాంగం ద్వారా భారత దేశ పౌరులకు విధులతోపాటు హక్కులు ఇవ్వబడ్డాయి.ఈ రాజ్యాంగంలో పొందుపరచబడిన విషయాలను ప్రతి విద్యార్థి తెలుసుకో వలసిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు. గణతంత్ర దినోత్సవ ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలలో కళాశాలలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల పొందిన విద్యార్థులకు బహు మతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ డే దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కూడా అభినందనలు తెలియజేశారు. ఉమెన్ అండ్ పవర్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్న భారతి ,ఎన్ ఎస్ ఎస్ టీం ప్రోగ్రాం ఆఫీసర్స్ డి మాల్యాద్రి, పిచ్చమ్మ, వి అప్పలనాయుడు, హెచ్ సుధీర్, డాక్టర్ రాధాకృష్ణ, ఎస్ ఎం రఫీద్దీన్, డాక్టర్ మల్లి బాబు, డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ జ్యోతి, జి వెంకటేష్, ఆఫీస్ సూపర్నెంట్ శ్రీనివాసరావు రామలక్ష్మి పాల్గొన్నారు

## రహదారు పనులకు శంకుస్థాపన..!

నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలలోని గునుపూడి నుంచి పాయకరావుపేట మండలం గోపాలపట్నం వరకు నిర్మించే బీటీ రోడ్డు కు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ శంకుస్థాపన చేశారు. ఆయనతోపాటు సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) తోపాటు ఎంపిటిసి చేపల రాజ గురువులు, గింజల లక్ష్మణ రావు, పిట్ల కృపానందం ఆ ప్రాంతపు టిడిపి నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో కోటి ముప్పై ఐదు లక్షలతో ఈ రహదారి నిర్మిస్తున్నామని కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు.

## అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు..

ఎలమంచిలి, జనవరి 26, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం భోగాపురం జంక్షన్ ఎస్సీ జెడ్ కాలనీ ప్రాంతంలో బెల్ట్ షాపుపై ఎక్సైజ్ సీఐ తేజ వెంకట కుమార్ ఎస్సై సోమయ్య ఆదివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో 46 మద్యం సీసాలను కలిగి ఉండడంతో ఒక వ్యక్తిని అదుపులోకి అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.




## గుర్రపు పందాలు ప్రారంభించిన స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు

చోడవరం, జనవరి 26, ప్రభాతవార్త



చోడవరం మండలం సీమనపల్లి లో సీతారాముల వారి తీర్థ మహోత్సవంలో గుర్రపు పందాలను స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు ప్రారంభించారు ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ జరపడం చాలా సంతోషదాయకము అని అలాగే ఇటువంటి ఆ సంఘ ఆ సాంఘిక కార్యక్రమాలు లేకుండా తీర్థ మహోత్సవము కమిటీ సభ్యులు గ్రామస్తులు జరపడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, దాడి రమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



ఎలమంచిలి, జనవరి 26, ప్రభాతవార్త

పట్టణంలోని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ తేజ వెంకట కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవం వందనం చేశారు. అనంతరం సిఐ తేజ వెంకట కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి స్వేచ్ఛ ప్రజాస్వామ్య సార్వభౌమాధికారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

ఎలమంచిలి జనవరి 26 ప్రభాతవార్త



పట్టణంలోనే మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ బోదుపు గోవింద్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం అధికారులకు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదుపు గోవింద్ మాట్లాడుతూ దేశాభివృద్ధి పురోగతి రాజ్యాంగాన్ని తయారు చేసుకొని పరిపాలన చేసుకున్న గొప్ప రోజు అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## నక్కపల్లి మండలానికి ప్రశంసా పత్రాల పంటు అందుకున్న పలువురు అధికారులు..!



నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త

ఎన్నడూ ఊహించని విధంగా ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నక్కపల్లి మండలానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకునే పంట..! విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించడం పట్ల గుర్తింపు పొందిన నక్కపల్లి తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఎంఈఓ నరేష్ ,మండల సర్వేయర్ పొడగట్ల సత్తిబాబు, సర్వేర్ శోభ, వీఆర్వోలు రమేష్ (వేంపాడు )మణికంఠ (రాజయ్యపేట )లు ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నక్కపల్లి మండలంలో పనిచేస్తున్న అధికారులకు అవార్డులు రావడం పట్ల మండలానికి చెందిన ప్రతిపక్ష, కూటమి నాయకులు, పలువురు అధికారులు వారిని అభినందించారు.

## గ్రామాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం

నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా ఒవెన్యూ కార్యదర్శులు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఎలక్షన్ డిటి నారాయణరావు ,డిటి అన్నాజీ రావుల సారథ్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞలు ర్యాలీలు పలు పోటీలు నిర్వహించి అవగాహన కల్పించారు. పెద్ద తీనార్ల గ్రామంలో వీఆర్వో చిట్టిబాబు సమక్షంలో ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావులతోపాటు గ్రామస్తులు, యువకులు చేతుల మీదుగా వృద్ధులను సన్మానించారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

గొలుగొండ జనవరి 26, ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో ఘనంగా నిర్వహిం చారు. తాహశీల్దార్ కార్యాలయం వద్ద తాహశీల్దార్ పి శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో మేరీ రోజ్, ఎంపీపీ గజ్జలపు మణికుమార్తో కలిసి జెండా ఎగరవేశారు. గొలుగొండ, కృష్ణా దేవి పేట పోలీస్ స్టేషన్లో ఎస్సై తారకేశ్వరరావు, సిబ్బందితో కలిసి జెండా వందనం నిర్వహించారు. మండలంలో ఉన్న ఏడు హై స్కూల్, ప్రాథమిక పాఠశాలలో తోపాటు పంచాయితీ కార్యాలయాలు వద్ద అధికారులు జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగంతో సిద్ధించిన స్వతంత్రం అనంతరం స్వేచ్ఛ జీవన విధానానికి ఏర్పాటుచేసిన రాజ్యాంగం ద్వారా ఆవికృతమైన రోజుగా గణతంత్ర దినోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. పిల్లలంతా ఈరోజు యొక్క ప్రాముఖ్యతను తెలుసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సర్పంచ్ కసిపెల్లి అప్పారావు, డిటి చైన్లు,ఆర్ఐలు నర్సింగరావు కొండబాబు, రిసర్వే డ్యూటీ కొండబాబు, మండల సర్వే సత్యనారాయణ, ఈసీ రాధిక,వీఆర్వోలు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పాకలపాడులో గణతంత్ర దినోత్సవం

గొలుగొండ జనవరి 26, ప్రభాతవార్త



పాకలపాడు గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా వాసవి క్లబ్ యూత్ ఏటిగైరంపేట సభ్యులు పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ పిలుపుమేరకు గణతంత్ర దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యప్రసాద్ జెండా ఆవిష్కరణ చేసి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వాసవి క్లబ్ సభ్యులు విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచారు. అలాగే ఉత్తమ విద్యార్థులను అభినందిస్తూ పరీక్షా మెటీరియల్ ప్లాంక్, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా యూత్ ఏటిగైరం పేట వాసవి క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు గౌరవించడం మన అందరి బాధ్యత అని వారు స్వేచ్ఛగా తిరిగినప్పుడే మనకు నిజమైన స్వతంత్ర వచ్చినట్లని అన్నారు . యువత ముఖ్యంగా మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని యువత మంచి మార్గంలో నడవాలని మీ తల్లిదండ్రులకు ఈ సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని అన్నారు. గౌరవంతో యువత ముఖ్యంగా మంచి మార్గంలో నడిచినప్పుడే మీ విజయాన్ని సాధించవచ్చని అన్నారు. ఆడవారిని గౌరవించడం మన సాంప్రదాయం అని పేర్కొన్నారు. 10వ తరగతి స్పెషల్ క్లాస్ లో పాల్గొంటున్న విద్యార్థిని విద్యార్థులకు వాసవి క్లబ్ వారు ఐదు రోజులు పాటు ఫలహారాన్ని అందిస్తున్నట్లు తెలియజేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ప్రభాకర్, సత్తిబాబు, వాసవి క్లబ్ సెక్రటరీ సంజీవరావు ,సూరిబాబు, కేతవరపు భాస్కరరావు, వెచ్చ సత్యనారాయణ, గవరరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర వేడుకలు

డుంబ్రిగుడ రూరల్, జనవరి 26, ప్రభాతవార్త

మండలంలోని 76 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా స్వాతంత్ర వేడుకలను నిర్వహించారు. మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ముజీబ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, సిడిపిఓ కార్యాలయంలో పిఓ నీలిమ, మండల క్లుప్తంగా ఉన్న 16 గ్రామ సచివాల కార్యాలయల్లో జెండాను ఆవిష్కరించారు.

## రాజ్యాంగ సంక్షేమ ఫలాలు పేదవాడికి అందించడమే లక్ష్యం: కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,జనవరి26,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు జిసిసి డివిజనల్ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర జిసిసి ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మువ్వ న్నెల జాతీయ జెండా ను నింగికి ఎగురవేసి గౌరవ వందనం చేసారు. ఈ సందర్భంగా జిసిసి ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిన శుభదినం నేడు. కుల, మత, లింగ వర్ణ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను కల్పిస్తూ, ప్రతి పౌరుడు దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడేల ఉండాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగని రచించారని అటువంటి "భారత రాజ్యాంగం"అమలులోకి వచ్చిన రోజే గణతంత్ర దినోత్సవం. ఈ సందర్భంగా స్వాతంత్ర్య కోసం ప్రాణత్యాగాలు,పోరాటాలు చేసిన నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఛైర్మన్ శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ దినోత్సవ వేడుకల్లో జిసిసి డీఎమ్ సింహాచలం, మేనేజర్ బుక్క వెంకటేష్, సూపర్డెంట్ సత్యనారాయణ, సర్పంచ్‌లు పాంగి పాండురంగ స్వామి, తమార్ల సత్యనారాయణ, ఎస్ఎస్‌టి సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, డుంబ్రిగూడ మండల నాయకులు త్రినాధ్, మహేష్, బుక్క జగదీష్, అచ్చిబాబు, రాజు, అలానే నర్సింగ్ విద్యార్థినులు, జిసిసి ఉద్యోగస్తులు పాల్గోన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా కృష్ణకుమారి

అరకులోయ, జనవరి 26, ప్రభాతవార్త



అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం కేజిబివిలో ఆంగ్లం ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న కె.కృష్ణ కుమారి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆదివారం పాడేరులో జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కృష్ణ కుమారికి ఉత్తమ ఉపాధ్యాయురాలు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ తనకు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కాగా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కృష్ణకుమారి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడంతో ఆమెను కె జి బి వి సిబ్బంది అభినందించారు.

## జిల్లా కలెక్టర్ చేతులు విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకొన్న ఎస్.ఐ

రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాత వార్త



ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం పాడేరులో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతులు మీదుగాఎస్. పి. అమిత్ బర్ధర్ సమక్షంలో జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకొన్నారు. రాజవొమ్మంగి సి.ఐ. సన్యాసినాయుడు, రాజవొమ్మంగి ఎస్.ఐ నరసింహామూర్తి, రెండు పోలీస్ స్టేషన్ల సిబ్బంది జడ్డంగి ఎస్.ఐ.కి అభినందనలు తెలిపారు. జిల్లాకలెక్టర్ చేతులు మీదుగా తహసీల్దారు ఏ. సత్యనారాయణ,రాజవొమ్మంగి పశువైద్యాధికారి తరుణ్ కుమార్, రాజవొమ్మంగి సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ కొచ్చా ప్రదీప్, జూనియర్ అసిస్టెంట్ సచిన్ కుమార్, చికిలింత సచివాలయ మత్య శాఖ సహాయకులు దంతులూరి శివసాయి పురస్కారాలను అందుకోవడం జరిగింది. రంపచోడ వరం డివిజన్ స్థాయిలో ఐటిడిఏ పిఓ కె.సింహాచలం, ఎమ్మెల్యే శిరీషాదేవి, సబ్ కలెక్టర్ శుభశ్రీ ల చేతు లు మీదుగా 11 మంది, డి ఎస్ పి చేతులు మీదుగా ఐదుగురు విశిష్ట సేవా పురస్కారాలను అందు కున్నారు. వాతంగి కార్యదర్శి మోటుకూరి శ్రీనివాస్, ఎంపిడిఓ కార్యాలయ కంచెం మనోహర్, విద్యా శాఖ సి.ఆర్పీ చవల సతీష్, రాజవొమ్మంగి. 1 అంగన్వాడీ హెల్పర్ కుంజం రాధాకుమారి, రాజ వొమ్మంగి సచివాలయ మత్య శాఖ సహాయకులు జర్తా సత్యవతి, హార్టీ కల్చర్ సహాయకులు బి.అప్పల స్వామి, రూరల్ వాటర్ సప్లై ఏ.ఇ సీతారామయ్య, విద్యుత్ శాఖ లైన్ ఇన్ స్పెక్టర్ కె.వి.వి.కిరణ్ కుమార్, జి.సి.సి. సేల్స్ మెన్ పి.అబ్బాయిరెడ్డి, 108 ఇ.ఎం. టి.చిట్టిబాబు రాజవొమ్మంగి పి. హెచ్.సి. వైద్యాధికారి డా.సుష్మ ఉత్తమ పురస్కారాలను అందుకోవడం జరిగింది. రంపచోడవరం డి.ఎస్.పి సాయి ప్రశాంత్ చేతులు మీదుగా జడ్డంగి పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శాస్త్రి, కానిస్టేబుల్ జయరామ దొర, లింగేశ్వర, సర్కిల్ కార్యాలయ కానిస్టేబుల్ మీనాకుమారిలు పురస్కారాలను అందుకున్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకల్లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పాడేరు,జనవరి26,ప్రభాతవార్త



స్థానిక తలారి సింగి ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కొయ్యూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మల్ల కంబ ప్రదర్శనలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. శ్రీ గౌతమి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం, హుకుంపేట మండలం ఉప్ప ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు తృతీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. ఏజెన్సీలోని 25 పాఠశాలల విద్యార్థులు చేశారు.

### వ్యవసాయ శకటానికి ప్రథమ బహుమతి

వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యానవన శాఖ, సెరికల్చర్ శాఖలు ఏర్పాటుచేసిన శకటానికి ప్రథమ బహుమతి లభించింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ శకటానికి ద్వితీయ బహుమతి, రహదారులు భవనాలు శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ లు సంయు క్తంగా ఏర్పాటు చేసిన శకటానికి తృతీయ స్థానం లభించింది. వ్యవసాయ శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రెడ్ క్రాస్ సొసైటీ, ఐసిడిఎస్, గృహ నిర్మాణ శాఖ, ఏపీ ట్రాన్స్‌కో, పౌరసరఫరాలు, బ్యాంకులు, రహదారులు భవనాలు, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సంయుక్తంగా సకటాన్ని ఏర్పాటు చేశారు. అగ్నిమాపక శకటాన్ని ప్రదర్శించారు.

### స్టాల్స్ ఏర్పాటు

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుపై స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. పోలీస్, వైద్యానికి శాఖ, ఐటీడీఏ-డిఆర్డిఏ సంయుక్తంగా విడివిడిగా ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు చేశారు. కాఫీ బోర్డు, గిరిజన సహకార సంస్థ, ఉద్యానవన శాఖ, అగ్ని ప్రమాదాల నివారణపై స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. కాఫీ బోర్డు స్టాలుకు ప్రథమ బహుమతి, ఉద్యానవన శాఖకు ద్వితీయ బహుమతి, అటవీశాఖకు తృతీయ బహుమతి సొంతం చేసుకున్నాయి.ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను పొందిన విద్యార్థులకు, శకటాలకు, స్టాళ్లు బహుమతులను సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దర్, జాయింట్ కలెక్టర్ డా.ఎం జె అభిషేక్ గౌడ, ఐటీడీఏ పీవో వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, డీఎఫ్ఓ సందీప్ రెడ్డి,డిఆర్ఓ కె .పద్మలత పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీ చింతపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చింతపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



చింతపల్లి పట్టణ ప్రాంతంలో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అటవీ శాఖ, గిరిజన కోఆపరేటివ్ సొసైటీ, పోలీస్ కార్యాలయం, విద్యాశాఖ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం కార్యాలయం, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఎంపీడీవో యుఎస్ వి శ్రీనివాస్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఎం.పీ. పి.కోరాబనూష దేవి గౌరవ వందనం స్వీకరించారు. వారు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం నిర్మితమైన రోజని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులు విధులను గుర్తు చేసుకున్నారు. భారత రాజ్యాంగాన్ని రాయడానికి 2సంవత్సరాల 11 నెలల 18 రోజుల వ్యవధి పట్టిందన్నారు. భారత రాజ్యాంగాన్ని మొట్టమొదటిసారిగా 1949 నవంబర్ 26న ప్రవేశపెట్టారన్నారు. 1950 జనవరి 26న సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవంగా ప్రతి ఏడాది భారత ప్రజలు భారత రాజ్యాంగాన్ని జరుపుకుంటున్నారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నామని ఆనాటి త్యాగజనుల పోరాటమే కారణమని అన్నారు. వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియ పుష్పలత, వైస్ ఎంపీపీ గోపీనాయక శారద, ఎంఈఓ పీవీఎస్ వి ప్రసాద్, బోడం నాయుడు, టిడిపి చింతపల్లి మండల పట్టణ నాయకుడు రీమల ఆనందరావు, నాగభూషణం, పి.ఆర్.ఏ.ఈ.బాలకిషోర్, కో ఆప్షన్ సభ్యుడు నాజర్ వల్లి, అధికారులు సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల పతాక యాత్రను జయప్రదం చేయండి: సిపిఎం

చింతూరు, జనవరి 26 ప్రభాతవార్త

సిపిఎం రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్నటువంటి నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న ఐదు ప్రధానమైన సమస్యలపై చర్చించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పతాక యాత్రలు చేయడం జరుగుతుందని అందులో ఈ ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్న పోలవరం నిర్వాసితుల సమస్యలపై మహాసభలు చర్చించేందుకు ఈనెల 29న విలీన నాలుగు మండలాల్లో మాజీ ఎంపీ మధు సారధ్యంలో పతాక యాత్ర చేయడం జరుగుతుందని, యాత్రని నిర్వాసితులందరు జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన.కిరణ్ పిలుపునిచ్చారు.

## బివికె ఆద్వర్యంలో పాడేరులో "ఘోష్" మార్చిఫాస్ట్

పాడేరు,జనవరి 26,ప్రభాతవార్త



76 వ గణతంత్ర దినోత్సవాని పురస్కరించుకుని అల్లూరి జిల్లా పాడేరులో గల స్థానిక భారతీయ విద్యా కేంద్రం వారి విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల వారు నిర్వహించిన "ఘోష్" (మార్చిఫాస్ట్) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థిని, విద్యార్థులు సుండ్రుపుట్టు నుంచి మార్చిఫాస్ట్ చేసుకుంటూ బజార్, ఓల్డ్ బస్టాండ్‌లో ఉన్న అంబేద్కర్‌కి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మోదకోదండమ్మ ఓపెన్ ఆడిటోరియంనికి చేరు కున్నారు. ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా యుగంధర్ (ఆర్ఎస్ఎస్ ప్రాంతకార్యకరిని సభ్యులు) గౌరవ అతిదులుగా కొట్టగుల్లి సింహాచలం నాయుడు (గవర్నమెంట్ జూనియర్ కళాశాల అధ్యాపకులు, హుకుంపేట), ఆధ్యాత్మిక సేవా సంఘం చైర్మన్, వెంకటరత్నం, పి. రామయ్య, ఎవిఎస్ ఆచార్యులు హాజరు అయ్యారు. యుగంధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క విలువలు నేటితరమైన మీరు కాపడవలసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కొట్టగుల్లి సింహాచలం నాయుడు మాట్లాడుతూ మనం ఇంత స్వేచ్ఛగా బ్రతుకుతున్నాం అంటే, చదువుకుంటున్నామంటే, మాట్లాడుతున్నామంటే అన్నింటికీ మూలం మన భారత రాజ్యాంగం గొప్పతనమే అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. రవికుమార్, ఆదినారాయణ,భూమా రెడ్డి, భాస్కరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త



ఆదివారం మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు ఎగురవేశారు. ఎంపిపి. గోము వెంకటలక్ష్మి, ఎంపిటిసి కనిగిరి గంగదుర్గ, ఎం.ఇ.ఓ సూరయ్యరెడ్డి, సి.ఆర్పీ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయం వద్ద ఆర్.ఐ చెల్లయ్యమ్మ, జి.సి.సి. కార్యాలయంలో మేనేజర్ విజయలక్ష్మి, ఐ.సి.డి.ఎస్ కార్యాలయం వద్ద సి డి. పి. ఓ ఎల్. దేవమణిలు జెండాలను ఎగురవేశారు. సింగంపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్. ఎం. సుబ్రమణ్యశ్వరి, జడ్డంగి ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్. ఎం. శైలజ, పి. హెచ్. సి లో డా. యామిని ప్రియ జాతీయ జెండాని ఎగురువేశారు.

## హెల్మెట్ ధరించడంపై పోలీసుల అవగాహన ర్యాలీ

చింతపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



చింతపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆదివారం చింతపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సిబ్బంది బైకులపై హెల్మెట్ ధరించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేయడం ప్రాణాలు మీదకు తెచ్చుకోవడమేనని, నాణ్యమైన హెల్మెట్లు ధరించి మోటార్ సైకిల్ పై ప్రయాణించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. మనకోసం ఇంటిలో భార్యా పిల్లలు ఎదురు చూస్తుంటారని, క్షేమముగా ఇంటికి తిరిగి వెళితే వారు ఆనందంతో ఉంటారన్నారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేస్తున్న వారితో హెల్మెట్ ధరించడం పై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. కొంతమంది హెల్మెట్లు ఉన్నప్పటికీ వాటిని ధరించకుండా బండికి ఒకవైపున తగిలించి ప్రయాణం చేస్తున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదని శిరస్త్రాను ధరించడం ఎల్లవేళలా శ్రేయస్కరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి హనుమాన్ జంక్షన్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

వి.ఆర్.పురం,జనవరి 26, ప్రభాతవార్త



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం వి.ఆర్.పురం మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రవేటు,స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో మువ్వెన్నెల జండాలను ఎగురవేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరస్వతి, మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ అధికారి చదల.కృష్ణారెడ్డి, వెలుగు కార్యాలయంలో సిసి హేమలత, ఎ.ఎస్.డి.ఎస్ సచ్చంధ సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఉండవల్లి.గాంధిబాబులు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిపి కారం.లక్ష్మి, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని, ఆర్.ఐ మడకం.రామకృష్ణ, పుర ప్రముఖులు ముత్యాల రామారావు, ఆచంట శ్రీనివాస్ రావు, బురకా కన్నారావు, పెందుర్తి. సుదర్శన్‌రావు (సుధ), మాదిరెడ్డి సత్తిబాబు, మాచర్ల గంగయ్య, చిక్కాల బాలు, పులి సంతోష్ కుమార్, సున్నం రాజులు, పంకు సత్తిబాబు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూనవరంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కూనవరం, జనవరి 26, ప్రభాతవార్త



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అల్లూరి జిల్లా కూనవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల నందు, ప్రభుత్వ, ప్రైవే ట్ విద్యాసంస్థల నందు, సచివాలయాల నందు, వివిధ కూడళ్ళలో పతాకా విష్కరణలు జరిగాయి. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఏపీవో శ్రీకాంత్, అటవీ శాఖ కార్యాలయం నందు రేంజ్ అధికారి కరుణాకర్, మాంటిసోరి విద్యాసంస్థ నందు విక్కీ సింగ్, సాయి ప్రశాంతి డిగ్రీ కళాశాల నందు, పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ లతశ్రీ, అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంపీపీ ఉపాధ్యక్షుడు బందారు సాంబశివ తదితరులు పతాకాలు ఆవిష్కరించారు. ఇదిలా ఉండగా.. కూనవరం ఎంపీడీవో గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రామాంజనేయ ప్రసాద్కు ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ నుండి అవార్డును అందుకున్నారు. అలాగే ఉత్తమ సేవలందించి నందుకు కూనవరం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న రాజ్ కుమార్, స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వో పిట్టా వెంకన్న, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్, స్థానిక పీహెచ్సీలో, 108లో పైలెట్గా విధులు నిర్వహిస్తున్న ఆవుల వెంకటేష్ తదితరులు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.




## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారులకు ప్రశంస పత్రాలు అందజేత

గూడెంకొత్తవీధి, జనవరి 26, ప్రభాతవార్త



మండలంలో వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా పాడేరు వేదికగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతులమీదుగా ఉత్తమ అధికారులుగా ఎంపికైన జీకేవీధి ఏపీవో చల్లంగి రాంప్రసాద్,హౌసింగ్ ఏఈ సెగ్గే సూరిబాబులను ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరించడంతో ఉత్తమ అధికారులుగా అరుదైన గౌరవం దక్కడం మండలానికి గర్వకారణమని ప్రజా ప్రతినిధులు ఇతర శాఖల అధికారులు అభినందించారు. మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించడానికి శాఖ పరంగా మండల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని ఉత్తమ అధికారులుగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## విశిష్ట పురస్కారాన్ని పొందిన పశువైద్యాధికారి

రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతులు మీదుగా జిల్లా పశు వైద్య జాయింట్ డైరెక్టర్ సమక్షంలో రాజవొమ్మంగి పశు వైద్యాధికారి డా.తరుణ్ కుమార్ విశిష్ట సేవా పురస్కారపత్రాన్ని అందు కొన్నారు. పశు వైద్యాధికారికి అధికారులు, ప్రజాప్రతి నిధులు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మనరావు, సచివాలయాల పశు వైద్యసహాయకులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎల్. ఎస్. ఏ. అనసూరి లక్ష్మనరావు, ఎన్.యేసుబాబు, సి.హెచ్. వీరబాబు, ఎస్.కిషోర్ కుమార్, పి.వెంకన్నబాబు, పి.వెంకటేష్, కె.. ప్రవీణ్ కుమార్, సి. హెచ్.రాజు, జి.రమణ, పి.సుబ్బరాజు, కె.చిన్నయ్య, సి.హెచ్. వెంకటేష్, టి.రవికుమార్ పాల్గొన్నారు.

### నేడు రెండు ప్రాంతాల్లో పశు ఆరోగ్య శిభిరాలు

27 తేదీ సోమవారం చికిలింత, సింగంపల్లి గ్రామాల్లో పశు ఆరోగ్య వైద్య శిభిరాలను నిర్వహించడం జరుగుతుందని డా. సి. హెచ్. తరుణ్ కుమార్ తెలిపారు..

## దామనపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గూడెంకొత్తవీధి జనవరి 26 ప్రభాతవార్త



ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితమే నేటి మన స్వేచ్ఛకు కారణమని దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ అన్నారు. ఆదివారం దామనాపల్లిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15భారతదేశానికి స్వాతంత్ర్యం రావటం జరిగింద న్నారు. మన దేశ పాలన విధానాల మార్పు కై అనేకమంది మేధావులు ఆలోచన చేసి అపర మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నియంతృత్వంలో మన రాజ్యాంగ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు.1950 జనవరి 26వ తేదీన మన రాజ్యాంగాన్ని జాతికి అంకితం చేయడంతో అప్పటినుండి సర్వసత్తాక సామ్యవాద ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించటంతో జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలను మన దేశంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీ శివ నాగలక్ష్మి సచివాల సిబ్బంది విఆర్పి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాడేరుమేజర్ పంచాయతీలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

పాడేరు,జనవరి 26, ప్రభాతవార్త



పాడేరు మేజర్ పంచాయితీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా సర్పంచ్ ఉషారాణి జాతీయ జండా ఎగరవేసి గౌరవ వందనం చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, పాడేరు వైస్ ప్రెసిడెంట్ బూరెడ్డి రామునాయుడు,పిసా కమిటీ పెద్దలు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గిరిజన జీవితాల్లో వెలుగులో నింపుతున్న ఐటీడీఏ

పాడేరు,జనవరి 26,ప్రభాతవార్త



పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ గత 50 నుండి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974 అక్టోబర్ 29న ప్రభుత్వం ఐటీడీఏలను ఏర్పాటు చేసిందని చెప్పారు. 2024 అక్టోబర్ 29కి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పైలాన్ నిర్మించామని అన్నారు. టార్చ్ బేరర్ ఆకారంలో పైలాన్ ను నిర్మించామని చెప్పారు. పైలాన్ విశిష్టతను ఆయన వివరించారు.50 ఏళ్లు పూర్తి చేసుకున్న ఐటీడీఏ సేవలు 100 ఏళ్ళు పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఐటిడిఏ సేవలతో గిరిజన జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలని, సంపూర్ణ గిరిజన అభివృద్ధి జరగాలని అన్నారు. రాజ్యాంగం వల్ల షెడ్యూల్ 5 ఏర్పడిందని షెడ్యూల్ 5 వలన ఐటీడీఏలు ఆవిర్భవించి గిరిజనులను ప్రగతి పథంలో నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఐటిడిఏ లో వివిధ విభాగాలు సేవలందిస్తున్న అధికారులకు, సిబ్బందికి అవార్డులను ప్రధానం చేశారు. ముందుగా స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, గాం మల్లుదొర విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు, వి. ఎస్. ప్రభాకర్ రావు, ఎం. వెంకటేశ్వరరావు, ఐటీడీఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, డిఆర్డిఏ పిడి వి. మురళి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎల్ రజిని,ఏపీవో పబ్లిసిటీ పండు రాములు, జిల్లా వైద్యానికి శాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా,గిరిజన సంక్షేమ శాఖ ఈఈ జి. డేవిడ్ రాజు, ఏఈలు దుర్గాప్రసాద్, అభిషేక్, కాఫీ ఏడి అప్పలనాయుడు, కాఫీ సిబ్బంది, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు,ఐ టి డి ఏ సిబ్బంది, వెలుగు సిబ్బంది, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ ఉత్తమ అధికారిగా పశంస పత్రం అందజేత

గూడెంకొత్తవీధి, జనవరి 26, ప్రభాతవార్త




మండలంలో హార్టికల్చర్ విభాగంలో మండలాధికారి గా విధులు నిర్వహిస్తున్న కోరాబు అరుణకుమారికి అరుదైన గౌరవం దక్కింది. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ అధికారిణిగా గుర్తించి పాడేరు ప్రాజెక్ట్ ఆఫీసర్ అభిషేక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. అదే విభాగంలో కాఫీ లైజన్ వర్కర్స్‌గా విధులు నిర్వహిస్తున్న కాగి అశోక్ కుమార్ (రింతాడ) పలాస బలరాం (జీకేవీది) వెలమ రాజేరావు (మొండిగడ్డ) సిందేరి సత్తి రావు (దామనపల్లి)లకు ఉత్తమ ప్రశంస పత్రాలు అందజేశారు. ఉత్తమ ప్రశంస పత్రాలు అందుకున్న హార్టికల్చర్ సిబ్బందికి పలువురు అభినందనలు తెలిపారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు



నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త

నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు సబ్ రిజిస్టర్ చెన్న నరసింహామూర్తి జాతీయ పతాకం ఎగరవేశారు .నక్కపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ కె .కుమార్ స్వామి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సన్నిబాబు, ఏఎస్ఐ సత్యనారాయణ, హెచ్సీలు శ్రీనివాస్, వెంకట్రావు, బంగారి, కిషోర్, సీనియర్ అసిస్టెంట్ సిలార్, కార్యాలయ సిబ్బంది ,డాక్యుమెంట్ రైటర్లు ఉన్నారు.

## నర్సీపట్నంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




నర్సీపట్నం, జనవరి 26,ప్రభాతవార్త

నర్సీపట్నంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వివి.రమణ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. నర్సీపట్నం టౌస్ పోలీస్ స్టేషన్‌లో టౌన్ సీఐ జి.గోవిందరావు, ఎస్ఐ జి.ఉమామహేశ్వ రరావు, సిబ్బంది పాల్గొన్నారు. అటవీశాఖ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా డిఎస్ఓ శామ్యూల్, రేంజర్ లక్ష్మణ్ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ఉత్తమ సిబ్బందికి అవార్డులు అందజేశారు.

## అంగరంగ వైభవంగా బాల వినాయక తీర్థ మహోత్సవం



నర్సీపట్నం, జనవరి 26,ప్రభాతవార్త:

నర్సీపట్నం 5 రోడ్లు జంక్షన్ వద్ద శ్రీశ్రీశ్రీ బాల వినా యక దేవాలయంలో 55వ సంక్రాంతి తీర్థ మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. గౌరవ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తనయులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, 25వ వార్డ్ కౌన్సిలర్ రాజేష్ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, వార్డు కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు ఆలయ మర్యాదలతో వీరిని స్వాగతించారు.గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన చింత కాయల విజయ్, రాజేష్ తదితరులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మహోత్సవం సందర్భంగా ఆలయ పూర్వ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా చింత కాయల విజయ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హాయాంలో ఆలయంలో జరుగుతున్న అన్నదానం నిలిచిపోయిందని, దేవాదాయ శాఖలో ఆలయాన్ని కలపడానికి కుట్రలు జరిగాయని విమర్శించారు. నేటి ప్రభుత్వ హయాంలో మధుబాబు, సత్తిబాబు పూర్వ కమిటీ ఆధ్వర్యంలో తిరిగి తీర్థ మహోత్సవాలను కొనసాగించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. కమిటీ చొరవతో ఆలయానికి పూర్వ వైభవం మరలు తుందని అన్నారు.పాత కమిటీ సభ్యులను విజయ్ సత్కరించారు. గతంలో కమిటీలో పనిచేసినవారం దరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో అన్నదానం నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కమిటీని కోరారు.తీర్థ మహోత్సవంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం సజావుగా కొనసాగేందుకు పట్టణ పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు.నర్సీపట్నం పట్టణ ప్రజల ఆనందోత్సాహంలో, 55 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ పండుగ అనుభూతిని మరింత గొప్పగా చేసింది.

## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్




నర్సీపట్నం, జనవరి 26,ప్రభాతవార్త

200 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, 200 మంది విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేత

నాతవరం స్థానిక వర్తక సంఘం కళ్యాణ మం డపంలో పారిశ్రామికవేత్త మరియు తెలుగుదేశం యువ నాయకుడు నెలగా వెంకటకృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్, జనసేన నర్సీ పట్నం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూరిచంద్ర హాజ రయ్యారు. చింతకాయల విజయ్ మాట్లాడుతూ, పారిశ్రామికవేత్తలు తను సంపాదనలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయించడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. పేద ప్రజలకు తన వంతు సహాయం అందిస్తున్న వెలగా వెంకటకృష్ణారావు నిబద్ధతను కొనియాడారు.వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యచంద్ర మాట్లాడుతూ, పారిశ్రామిక రంగంలో ప్రగతి సాధించినప్పటికీ, తాను సమాజానికి తన వంతు సహాయం అందిస్తున్నారంటూ వెంకటకృష్ణారావును మెచ్చుకున్నారు. అతని లాంటి మనసున్న వ్యక్తులు మరెన్నో పుట్టినరోజులు జరుపుకుని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఆనంతరం కేక్ కట్ చేసి, 200 మంది వృద్ధులకు దుప్పట్లు, 200 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, విద్యా సామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, తాండవ ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ ఎంపీపీలు నేతల విజయ్ కుమార్, సింగంపల్లి సన్యాసి దేముడు, వెలగా కృష్ణుడు, వెలగా వెంకటకృష్ణారావు కుటుంబ సభ్యులు, మహిళా కార్మికులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన టిడిపి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన సీనియర్ నాయకుడికి భరోసా ఇచ్చిన చింతకాయల విజయ్

నర్సీపట్నం, జనవరి 26,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, అనకాపల్లి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు ఇటంశెట్టి సీతారాం ఇటీవల ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ మండల పార్టీ నాయకులు కలిసి ఇటంశెట్టి సీతారాం ఇంటికి వెళ్లి, ఆయనను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అనంతరం, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సీతారాం కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటాంమని అన్నారు. ఎలాంటి సహాయం అవసరమైనా, తెలుగుదేశం పార్టీ మీకు పూర్తిగా తోడుగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల ప్రెసిడెంట్ నందిపల్లి రమణ, జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర పారుపల్లి కొండబాబు, నేతలు విజయ్ కుమార్, మాణిక్యం, మాజీ ఎమ్ పిపిలు, పలువురు పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర సాధనలో అల్లూరి జిల్లా అన్ని రంగాల్లో ముందుకు

### 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో...

## అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,జనవరి26, ప్రభాతవార్త:

భారత దేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించి 76వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ తరుణంలో ఇక్కడికి విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు, వారి కుటుంబ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులకు, జిల్లా పాలనా యంత్రాంగానికి, విద్యార్థులకు, పాత్రికేయులకు నా హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణం తలారిసింగి ఆశ్రమ పాఠశాల మైదానంలో ఘనంగా దినోత్సవం వేడుకలు జిల్లా యంత్రాంగం నిర్వహించింది. ముందుగా జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను నింగికి ఎగురవేసి గౌరవ వందనం చేసారు.అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని,వివిధ పాఠశాలల విద్యార్థులు గౌరవ వందనాన్నీ, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్,జెసిఅభిషేక్ గౌడ,,పీఓ అభిషేక్,,సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ లతో కలిసి గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ పథకాలను అలాగే జిల్లా ప్రగతిపై సుదీర్ఘంగా ప్రసంగించారు. ఎందరో దశాబ్దాల తరబడి చేసిన పోరాటం, త్యాగాల ఫలితంగానే మనం స్వాతంత్ర్యాన్ని సాధించగలిగాం. మరెందరో మేధావులు తమ మేధా శక్తితో ప్రపంచం లోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన నాటి జాతీయ నాయకులను స్మరించుకోవడం మన కర్తవ్యంగా భావిస్తూ వారికి నివాళులు అర్పిస్తున్నానని అయన తెలిపారు. మన దేశానికి స్వంత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్ళు అయ్యిందని, రాజ్యాంగం అమోదించబడి 75 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యాంగాన్ని మనం గౌరవిస్తూ 75 ఏళ్ళ పండగను జరుపుకున్నాం. రాజ్యాంగ ప్రదాత అయిన డా.బి.ఆర్. అంబేద్కర్, ఇతర మహనీయులు దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందామన్నారు గణతంత్ర రాజ్యంగా మన దేశం అనేక రంగాల్లో గణనీయ పురోగతిని సాధించిందన్నారు. మహనీయుల ఆశయాల స్ఫూర్తిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. కేంద్రం లో ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ పేరుతో దేశాన్ని 2047 నాటికి ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను నిలపాలనే కృతనిశ్చయంతో పని చేస్తున్నారన్నారు. వారి సహకారంతో రాష్ట్ర ప్రగతికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రణాళిక ద్వారా బంగారు ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లో అద్భుతమైన పాలననందిస్తూ స్వర్ణాంధ్ర సాధన కోసం ప్రణాళికలను రూపొందించుకొని ఆ దిశగా అడుగులు వేయడం జరుగుతోందని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. రాష్ట్ర జిడిపి ను 2047 నాటికీ అన్ని రంగాల్లో 15 శాతం ఆర్థిక వృద్ధి రేటును సాధించాలని లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం పని చేస్తోందన్నారు.అల్లూరి జిల్లాలో లభిస్తున్న వనరుల ఆధారంగా





ఆయా రంగాలను మరింత అభివృద్ధి పరచుటకు ప్రణాళికను రూపొందించడం జరిగిందని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు.

**పల్లె పండుగ:-** పల్లెలు అభివృద్ధి చెందిన నాడే రాష్ట్రం అయినా, దేశం అయినా అభివృద్ధి చెందుతుందని భావించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ పల్లె పండుగ పేరుతో పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టారన్నారు. పల్లె పండుగ నిర్వహించి గ్రామ సభల ద్వారా గ్రామాలకు అవసరముగు సిసి రోడ్లు, డ్రైనేజీలను గుర్తించి అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు.. డోలీ రహిత రాష్ట్రంలో భాగంగా సుమారు 300 కోట్ల రూపాయల ఖర్చు తో బిటి, సిసి, తదితర రోడ్లు, భవనాలు, కాంపౌండ్ వాల్స్, తదితర పనులను చేపట్టడం జరిగింది. 1920 పాఠం పాండ్స్ తవ్వకం ద్వారా 57.60 కోట్ల లీటర్ల నీటి సామర్థ్యాన్ని మెరుగు పరచి రైతులకు సాగు నీటిని అందించడం జరిగిందన్నారు.

**ఉపాధి హామీ పథకం-**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 1.38 కోట్ల పని దినాలను కల్పించడం జరిగింది. జిల్లాలో 2.46 లక్షల కుటుంబాలకు చెందిన 4.73 లక్షల మంది వేతన దారులకు పని కల్పించి 360 కోట్ల రూపాయలను వేతన రూపంలో చెల్లించడం జరిగిందన్నారు.

**గ్రామీణ నీటి సరఫరా:-**

జల జీవన్ మిషన్ కింద గ్రామంలోని ప్రతి ఇంటికి హర్షర్ జల్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయి వేసి సురక్షిత తాగునీటిని అందించడానికి రూ.630 కోట్లతో 7135 పనులు మంజూరు కాగా 3362 పనులు పూర్తి చేయడం జరిగింది. జల జీవన్ మిషన్ లో సుమారు 2.38 లక్షల గృహాలకు గాను 1,20,930 గృహాలకు నీటిని సరఫరా చేయడం జరుగుతోందన్నారు.

**నీటి పారుదల శాఖ:-**

ఉపాధి పథకం కింద 146 చెక్ డ్యాంల మరమ్మత్తులకు రూ.20.11 కోట్లతో చేపట్టడం జరిగింది. దీని ద్వారా 7,500 ఎకరాలకు సాగు నీరు స్థిరీకరణ జరుగుతుంది. మరో 642 ఎకరాల స్థిరీకరణకు రూ.1.80 కోట్లతో నాలుగు పనులు ప్రతిపాదించడం జరిగింది. అదేవిధంగా ఉపాధి కింద ఆయకట్టు స్థిరీకరణకు 236 పనుల కోసం విజ్ఞప్తులు రాగా 146 పనులు మజూరు చేయడం జరిగిందన్నారు.అలాగే వ్యవసాయ అనుబంధ శాఖలు,ఉద్యాన శాఖ,మిరియాలు,పసుపు,కాఫీ, ఎ పీ ఎం, ఐ పీ, మత్స్యశాఖ,పశు సంవర్ధక శాఖ,సూపర్ సిక్స్ – దీపం టూ,ధాన్యం రాగులు కొనుగోళ్లు,ఎన్టీర్ భరోసా,బ్యాంక్ లింకేజ్,హౌసింగ్,స్కెల్ దవలాప్మెంట్,ఉపాధి,విద్య,వైద్య ఆరోగ్యశాఖ,స్త్రీ శిశు సంక్షేమం,గుంతలు లేని రోడ్లు,విద్యుత్ శాఖ,స్వచ్ఛాంధ్రా, స్వచ్ఛదివస్,మెరుగైన సమాచార వ్యవస్థ, పర్యాటకాభివృద్ధి,జాతీయ రహదారులు,రెవెన్యూ, ఐ టి డీ ఏ ద్వారా అమలు చేస్తున్న పథకాలు,శాంతి భద్రతలు తది తర పథకాలు అమలు,ప్రగతిని జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా ప్రసంగించారు. గత జులై, సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో చింతూరు డివిజన్ లో సంభావించిన వర్షాలు, వరదలలో అందరి సహకారంతో ఎటువంటి సమస్యలు లేకుండా సమర్థవంతంగా అధిగమించగలిగాం. వరదలలో పంట నష్టపోయిను 2,996 మంది రైతులకు రూ.2.88 కోట్లు నష్ట పరిహారాన్ని ప్రభుత్వం అందించిందన్నారు.. అదేవిధంగా 256 పశువులు నష్టపోయిన 158 మంది రైతులకు రూ.54.35 కోట్ల నష్ట పరిహారాన్ని అందించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇటీవల జరిపిన ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ద్వారా ఓటర్ల సంఖ్య 7,73,101 కి చేరుకుందన్నారు. ఈ సందర్భంగా బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ను పొందడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా అభివృద్ధి సాధనలో, సుపరిపాలన అందించటంలో నిత్యం వెన్నంటే ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాన్‌కి, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌కి అరకు ఎంపికి, ఎం. ఎల్.సిలకు అరకు, పాడేరు, రంపచోడవరం ఎంఎల్ఎ లకు, ఇతర గౌరవ ప్రజా ప్రతినిధులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజలు ప్రశాంతంగా జీవించడానికి కృషి చేస్తున్న జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్‌కి వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిత్యం ప్రజాసమస్యలను మనందరి దృష్టికి తీసుకురావడానికి కృషి చేస్తున్న జర్నలిస్టు మిత్రులందరకీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న జాయింట్ కలక్టర్ గారికి, మూడు ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులకు, సబ్ కలక్టర్లకు, జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, సామాజిక కార్యకర్తలకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లాను ముందంజ లో నిలపడానికి గిరిజన అభివృద్ధికి..మనమందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపు నిచ్చారు.ఈ వేడుకల్లో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉత్తమ అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేత



పాడేరు,జనవరి26, ప్రభాతవార్త

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం తలారిసింగి మైదానంలో వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు, పోలీస్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, జే సి అభిషేక్ గౌడ,పీ ఓ అభిషేక్,సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ కలిసి ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లాలో 315 మందికి జిల్లా కలక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న జెసి, పీఓ,సబ్ కలెక్టర్



పాడేరు,జనవరి26, ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులకు,ఉద్యోగులకు జిల్లా కలక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తం ప్రశంసా పత్రాలను అందజేశారు.ఇందులో భాగంగా అల్లూరి జిల్లా జెసి అభిషేక్ గౌడ,ఐటిడిఎ పిఓ అభిషేక్,సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ వివిధ శాఖల అధికారులకు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్‌తో కలిసి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## ప్రిన్సిపాల్ చలపతి రావుకు ఉత్తమ సేవ అవార్డు



అరకులోయ, జనవరి 26, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కళాశాల విద్యా విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావుకి ఉత్తమ సేవ అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, పాడేరు ఐ టి డి ఏ పి ఓ అభిషేక్ చేతులు మీదుగా ఉత్తమ సేవ అవార్డును ప్రిన్సిపల్ చలపతిరావు అందుకున్నారు. తక్కువ సమయంలో ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలను ఉన్నతంగా తీర్చిదిద్దినందుకు ఈ పురస్కారం లభించింది. ఇందు నిమిత్తమై అనేకమంది ప్రజాసంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తదితరులు చలపతి రావుకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

## పాడేరు పట్టణంలో హెల్మెట్ పోలీసులు అవగాహన

పాడేరు,జనవరి26,ప్రభాతవార్త:



పాడేరు పట్టణంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అద్వర్యంలో పాడేరు పోలీస్ స్టేషన్ పోలీస్ ఇన్ స్పెక్టర్ డీ. దీనబందు మరియు పోలీస్ సిబ్బందితో కలిసి హెల్మెట్ ధరించడం పై అవగాహన ర్యాలీ ఆదివారం నిర్వహించారు. అనంతరం పట్టణంలో హెల్మెట్‌లు ధరించకుండా ప్రయాణిస్తున్న ప్రయాణికులకు నాణ్యమైన హెల్మెట్స్‌లు ధరించి మోటార్ సైకిల్ పై ప్రయాణించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని పోలీసులు అవగాహన కల్పించారు. అలాగే వారితో హెల్మెట్ ధరించి ప్రయాణిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

## చింతూరు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



చింతూరు, జనవరి 26, ప్రభాతవార్త

చింతూరు ఐటీడీఏ ఆధ్వర్యంలో, ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ జెండాను ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా ఐటీడీఏ కార్యాలయం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పచ్చని చెట్లను పిఓ చేతుల మీదుగా నాటారు. ఏపీ టిడబ్ల్యూఆర్ఎస్ చింతూరు పాఠశాలలో ప్రాజెక్ట్ అధికారి చేతుల మీదగా జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు మార్చి ఫస్ట్ చేయగా, ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ గౌరవ వందనం స్వీకరించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల నివేదికను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చదివి వినిపించారు. వివిధ ఆశ్రమ పాఠాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిస్తున్న ఐటీడీఏ పరిధిలోని వివిధ శాఖలో పనిచేస్తున్న అధికారులు సిబ్బందికి, ప్రాజెక్ట్ అధికారి చేతులమీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ తో పాటు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఏపీవో, వివిధ శాఖల అధికారులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులకు సన్మానం..



పాడేరు,జనవరి26,ప్రభాతవార్త

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల కుటుంబీకులను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సాలువాలు కప్పి సన్మానించారు హుకుంపేట మండలం ములియా పుట్టు గ్రామానికి చెందిన మోరి చిన్నయ్య, డి.చింతల వీధి గ్రామానికి చెందిన కొర్రా విశ్వనాథం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బార్దర్ , జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజె అభిషేక్ గౌడ, ఐటీడీఏ పీవో వి అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## 28న వైస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం

రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త

ఈనెల 28 తేదీ మంగళవారం రాజవొమ్మంగి లో వైస్సార్సీపీ మండలస్థాయి విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సమావేశానికి వస్తున్నారన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## నేడు తొలేళ్ల ఉత్సవం -- రేపు సిరిమానోత్సవం



**మక్కువ, జనవరి 26 ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర గిరిజన అరాధ్య దేవత శంబర పోలమాంబ అమ్మవారి జాతర నేటితో మొదలవుతుంది. నేడు రాత్రి పోలమాంబ అమ్మవారికి మొక్కుకున్న గ్రామస్తులు ఉపవాసాలతో ఉండి తొలేళ్ల ఉత్సవంలో పెళ్లికొడుకు అవతారంలో తొలేళ్ల జాతర వద్ద దాన్యరాశులను తొక్కుకుంటూ ఆ దాన్యాన్ని తరువాత తమ దాన్య గారాలలో ఉంచుకోవడం ఈ ప్రాంత ప్రజలకు ఆనవాయితీగా వస్తున్న ఆచారం. తొలేళ్ల ఉత్సవంలో భాగంగా శంబర సమీపాన ఉన్న పెదఘాశీల గ్రామస్తులు తమ ఆనవాయితీ పరంగా మందుగుండు సామాన్లు కాల్చుకుంటూ అమ్మవారి తొలేళ్ల వద్ద తమ మొక్కలను చెల్లించుకుంటారు. పోలమాంబ జాతర సందర్భంగా భక్తులందరికీ దేవాదాయశాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. చదురుగుడి, వనంగుడి వద్ద క్యూలైనన్లను ఏర్పాటు చేసింది భక్తులకు ప్రసాదాలు కొనుగోలు చేసేందుకు కౌంటర్లర్లు ఏర్పాటు చేశారు. మొదటి వారం జాతరకు సంబందించి 40 వేలు లడ్డూలను తయారు చేసి సిద్ధంగా ఉంచినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు. శంబర జాతర సందర్భంఆ బందోబస్తు 700 మంది పోలీసులతో నిర్వహించనుంది. అడిషనల్ ఎస్పీ దిలిప్‌కిరణ్, ఎఎస్‌పి అంకిత సురాన జాతర ఏర్పాట్లను పరిశీలించారు. శంబర జాతరకు సంబందించి నడిపన ప్రతి ఆర్టీసీ సర్వీసు సాదారణ సపమయం లాగానే చార్జీలు వసూలు చేస్తుందని ఎటువంటి అదనపు చార్జీలు వసూలు చేయటం లేదని సాలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎ.బాస్కరరెడ్డి తెలిపారు. విజయనగరం నుంచి 55 సర్వీసులు వనంగుడివద్దకు తిప్పుతామన్నారు.

## జాతీయ పురస్కారాలు అందుకున్న అభినందనలు



**రామభద్రపురం, జనవరి 26 ప్రభాతవార్త :**

తెలుగు వారి సేవలను గుర్తించి దేశంలోనే అత్యున్నత అవార్డును ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రదాని మోడీకి ఎమ్మెల్యే బేబినాయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్, దువ్వూరి నాగేశ్వరరెడ్డికి పద్మ విభూషన్, మిరియాల అప్పారావుకి పద్మశ్రీ కె.ఎల్ కృష్ణయ్య పద్మశ్రీ, మాడుగుల నాగమణిశర్మ పద్మశ్రీ అవార్డులు దక్కడం గర్వకారణంగా ఉందన్నారు.

## వాడవాడలా రెప రెపలాడిన త్రివర్ణ పతాకం



**గరివిడి, జనవరి 26 ప్రభాతవార్త**

గరివిడిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. ప్రతి కార్యాలయం, పాఠశాల, కళాశాల ఇతర ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు వద్ద త్రివర్ణ పతాకం మురిసిపోయింది. గరివిడి తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ చింత బంగార్రాజు జాతీయ జెండాను ఆవిష్కరింకారు. కార్యక్రమంలో హెచ్‌డిటి బోడసింగి సురేష్, ఆర్.ఐ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం జెండా ఎగురవేశారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వి రమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. గరివిడి పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్.ఐ లోకేశ్వరరావు, పశువైద్య కళాశాల వద్ద డీన్ డాక్టర్ మక్కిన శ్రీను జెండాను ఆవిష్కరించారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొత్తవలస, జనవరి 26 ప్రభాతవార్త :**



76వ గణతంత్ర వేడుకలు కొత్తవలసలో ఘనంగా నిర్వహించారు. జిందాల్ కంపెనీలో జిందాల్ భారతి విద్యా మందిర్‌లోను, యాజమాన్య ప్రతినిధులు హెచ్.పి సింగ్లా, కరణం గోపాల్ కృష్ణ ఆధ్వర్యం లోను, పోలీస్‌స్టేషన్‌లో, ఎంపిడివో కార్యాలయం లోను, తహశీల్దార్ కార్యాలయంలోను వాగ్దేవి కళాశాలలోను గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అదేవిధంగా ఎన్‌సిసి విద్యార్థులు చేసిన విన్యాసాలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యక ఆకర్షణగా నిలిచాయి.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మెరకముడిదాం, జనవరి 26 పభాతవార్త**

మండల రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయం లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మోడల్ స్కూల్లో సచివాలయాల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మండల రెవెన్యూ తహశీల్దార్ కార్యా లయంలో అజూ రఫీజాన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ్‌కుమార్, స్థానిక రవితేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కరస్పాండెంట్ శంకరరావు గరుగుబిల్లి సచివాలయంలో సర్పంచ్ ఆవాలు అప్పలనాయుడు, కస్తూరిభా స్కూల్‌లో ప్రిన్సిపాల్ గౌస్య బేగం జాతీయ పతకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్‌ని కొనియాడారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కురుపాం, జనవరి 26 ప్రభాతవార్త**



కురుపాం నియోజకవర్గంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను మూడు రంగుల మువ్వల జెండాను ఎగురవేశారు. కురుపాం నియోజకవర్గ కేంద్రంలో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా నియోజకవర్గ 76 గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు కలిశెట్టి కొండయ్య జనసేన నియో జకవర్గ సమన్వయకర్త కంద్రక మల్లేశ్వరరావు, ఎఎంసి మాజీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్ నియోజకవర్గ మహిళ కార్యదర్శి వెంపటాపు బారతమ్మ, మాజీ ఎంపిపి రమణమూర్తి, జనసేన మండల పార్టీ అద్యఒఉడు వంశీ, చందక రామకృష్ణ, సుఖేస్ చంద్ర పండా, విశ్వనాథం అజిత్‌ప్రసాద్, శ్రీరామ్, సాయి ప్రశాంత కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గుర్ల, జనవరి 26 ప్రభాతవార్త**

76స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రజలందరూ బాగస్వాములు కావాలని మండల ఎంపిపి పొట్నూరు ప్రమీల అన్నారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్, ఎంపిడివో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోలీస్‌స్టేషన్ గ్రంథాలయం తదితర కార్యాలయాల్లో గణతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులు అర్పించారు. తరువాత విద్యార్థినిలతో జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పాల్గొన్న జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జిల్లా వైఎస్సార్ పార్టీ కార్యవర్గ సభ్యుడు సన్యాసినాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, తహశీల్దార్ ఆదిలక్ష్మి తదితరులంతా మాట్లాడుతూ స్వేచ్ఛాయుత భారతదేశంలో అభివృద్ధి అన్ని వర్గాలకు చేరువకావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ నారాయణరావు సూపరింటెండెంట్ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సాలూరు, జనవరి 26 ప్రభాతవార్త**



సాలూరు పట్టణ తహశీల్దార్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం ఆదివారం ఉదయం ఎంతో వేడుకగా నిర్వహించారు. ముందుగా తహశీల్దార్ ఎస్.వి రమణ చేతుల మీదుగా జాతిపిత మహాత్మగాంధీ బొమ్మకు పూలదండ వేసి అంజలి ఘటించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. ఆయన మాట్లాడుతూ జనవరి 26 భారతదేశ చరిత్రలో ముఖకమైన రోజని బ్రిటీష్ పాలనలో మగ్గిన భారతదేశానికి 1947 ఆగస్టు 15 స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అయినప్పటికీ మనదేశంలో బ్రిటీష్ రాజ్యంగమే నడిచిందని తెలిపారు. అలాగే మనకు ప్రత్యేక రాజ్యాంగం 1950 జనవరి 26నుంచి అమల్లోకి వచ్చి గణతంత్ర రాజ్యాంగంగా అవతరించిందని స్పష్టం చేశారు. పోలీస్‌శాఖ వారి రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గరుగుబిల్లి, జనవరి 26 ప్రభాతవార్త**

తోటపల్లి జట్టు ట్రస్టు ప్రాంగణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జట్టు ట్రస్టు వ్యవస్థా పకులు, ముఖ్య సలహాదారు డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ సలహదారు సి,శ్రీనివాసన్, వేణు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు. అలాగే పాఠశాలలు, కళాశాలల, పోలీస్‌స్టేషన్ వద్ద మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. జట్టు ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు మాట్లాడుతూ సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగ్యంగా అవతరించిందన్నారు. ఈ వేడుకల్లో జట్టు ట్రస్టు సిబ్బంది, జిల్లాలోని వంద గ్రామాల నుంచి వచ్చిన స్వచ్ఛ ఆంధ్ర సంకల్ప మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**విజయనగరం, జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి**



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, పార్టీ నాయకులు ఐవీపీ రాజు, బొద్దల నరసింగరావు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, తదితరులు కూడా పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**లక్కవరపుకోట, జనవరి 26 పభాతవార్త :**

మండల కేంద్రంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ప్రసాదరావు మువ్వన్నెల జెండా ఎగురవేశారు. కెజిబివి స్కూల్ విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా బ్రిటీష్ ప్రభుత్వ పాలన అంతం అయ్యి 1947న స్వాతంత్ర్యన్ని పొందిన మనం మన పాలన మనం చేసుకునేందుకు రాజ్యాంగాన్ని రచింపజేసుకుని గణతంత్ర రాజ్యాంగ ప్రకటించుకున్నామని ఈ సందర్భాంగానే జనవరి 26వ తేదీన ఈ జెండా పడుగ నిర్వహించడం జరుగుతంఉదన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌కోట డిటి రమేష్, ఎల్.కోట పోలీసులు, విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్రదినోత్సవ వేడుకలు

**బొబ్బిలి, జనవరి 26 ప్రభాతవార్త**



బొబ్బిలిలో ఘణతంత్ర్యియదినోత్సవం బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వివి ఎస్‌కెకె రంగారావు పాల్గొన్నారు. తాశీల్దార్ కార్యలయంలో ఎం ఆర్‌ఒ శ్రీను, ఉపతాశీల్దార్లు, పాల్గొన్నారు. ఎంపిడిఒ కార్యలయంలో ఎంపిడి రవికుమార్, ఈఒఆర్‌డి అల్లు బాస్కరరావు, పోలీస్ స్టేషిన్‌లో డిఎస్పీ భవ్య, సిఐలు సతీస్‌కుమార్, నారాయణరావుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రినందు ఆసుపత్రి ంప్రధాన వైద్యులు గేదిల శశిభూషనరావు, సిబ్బంది పాల్గొన్నారు. పలువురికి ఆవార్డులు ప్రధానంచేసిన జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్‌జిందాల్ అందజేసారు. బొబ్బిలి ఆర్‌డిఒ రామమెహనరావుకు, బొబ్బిలి సర్కిల్ ఇస్పెక్టర్ కటకం సతీస్‌కుమార్, ఇఒఆర్‌డి అల్లు బాస్కరావు, ఆర్ కళా య్రణచక్రవర్తి, హెచ్‌డిటి సుబ్బారావు, ఉపాదిహామి ఎపిఒలక్ష్మిపతిరాజు, ఓఎస్‌విజయలక్ష్మి, కు ఆవార్డులు రావడంతో మరింత భాద్యత వచ్చిందనిఅన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చీపురుపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**

ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధల పోరాట ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్య పలాలు ప్రతి ఒక్కరికీ అందాలని చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి వై. ప్రేమలత అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం చీపురుపల్లి జూనియర్స్ జడ్జి కోర్టు ప్రాంగణనందు ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణ త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్యం సమకూరిందన్నారు. అలాగే స్థానిక తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ ఎన్.రాజారావు, సబ్‌రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్‌రిజిస్టర్ తవిటినాయుడు, చీపురుపలిల సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ శంకరరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపిడివో సురేష్, అలాగే జిల్లాపరిషత్ ఉన్న పాఠశాల వద్ద ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు జిఎంసి బాలయోగి రెసిడెన్షియల్ కళాశాల వదం్ద ప్రిన్సిపాల్, ఆర్డీఒ కార్యాలయం వద్ద ఆర్డీఒ సత్యవేణి జాతీయ జెండాను ఎగురవేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పార్వతీపురం, జనవరి 26 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్స వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్‌కు జిల్లా ఎస్.పి.ఎస్.వి మాదవ్‌రెడ్డి స్వాగతం పలుకగా కలెక్టర్ మువ్వన్నెల జాతీయ పతకాన్ని ఆవిష్కరంచి వందన సమర్పణ చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో పరేడ్ మైదానాన్ని సందర్శించి పోలీసు దళాల నుంచి గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను సభా వేదిక నుంచి చదివి విపించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చపట్టామని, అర్హులైన వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందజేశామన్నారు.

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డాగ్‌షో

బిందు, లైకా, శాండి పేరు గల పోలీసు జగిలాలు చేసిన ప్రదర్శణ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముందుగా బిందు జాగిలం జిల్లా కలెక్టర్‌కు నోటితో పుష్పగుచ్ఛాన్ని అందజేసి, సెల్యూట్ చేయగా, లైకా జాగిలం ఎస్పీ ఎస్.వి మాదవ్ రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని నోటితో అందించి సెల్యూట్ చేసింది. అనంతరం బిందు, శాంతి లైకా చేసిన ప్రదర్శనలు ఆహుతులను ఆద్యంతం అలరించాయి. గణతంత్ర వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్మమంలో ఎఎస్పీ డాక్టర్ దిలీప్, కిరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్, శోభిక, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆశుతోష్ శ్రీవాస్తవ జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నెల్లిమర్ల, జనవరి 26 ప్రభాతవార్త**



నెల్లిమర్ల మండలంలో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంఇఒలు ఉపాధ్యాయుల సూర్యనారా యణ మూర్తి, ఈపు విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొ న్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.సుదర్శనరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. హెచ్‌డిటి రవిశంకర్, ఎన్నికల విభాగం డిటి వివిఆర్ జగన్నాధరావు, వేణుగోపాల్, విఆర్‌ఒలు, మండల సర్వేయర్ టి.దివ్య మానస తదితరులు పాల్గొన్నారు. సెంచూరియన్ యూనివర్శిటీ వద్ద వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి ఎగురవేశారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డీన్ పిఎస్‌వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ ఎస్ వర్మ పాల్గొన్నారు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ బి.గణేష్, సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిహెచ్‌సి ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్‌కుమార్ లాల్వాణి .అలాగే నెల్లిమర్ల నగరపంచాయితీ కార్యాలయం వద్ద కమీషనర్ కే.అప్పలరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైస్‌చైర్మన్‌లు సముద్రపు రామారావు, కౌన్సిలర్ల్జు మైపాడ ప్రసాద్, జనా సంధ్యారాణి, మజ్జి అన్నపూర్ణ, ముడిమంచి లక్ష్మి, నరవ రామలక్ష్మి, శానిటరీ ఇనస్పెక్టర్ ఉమాభాస్కర్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఉన్నత పాఠశాల స్థల దాత స్వర్గీయ దుగ్గిరాల వెంకటరాజు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొని ఉపాధ్యాయులకు మిఠాయిలు పంపిణీ చేశారు. స్వర్గీయ వెంకటరాజును స్మరించుకుని నివాళులు అర్పించారు.

## పోర్ట్‌సిటీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**విజయనగరం, జనవరి 26 ప్రభాతవార్త**



పోర్ట్‌సిటీ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషల్లో గణతంత్ర దినోత్సవం ఎందుకు జరపుపుకుంటున్నాం దాని ప్రత్యేకత ఏమిటి రాజ్యాంగంలో ఉపయోగాలేంటి తదితర విషయాలను చాలా చక్కగా వివరించారు. అదేవిధంగా కొంతమంది విద్యార్థులు దేశభక్తిని పెంపొందించే విధంగా నృత్యాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు మాట్లాడుతూ ఈ గణతంత్ర దినోత్సవాన్ని కుల మత ప్రాంతాలకు, భాషాబేదాలకు అతీతంగా ఈ వేడుకలను భారతీయులంతా జరుపుకుంటారని స్వాతంత్ర్యం రావడానికి భారత రాజ్యాంగం ఏర్పడటానికి ఎందరో మహానుబావుల కృషి ప్రాణత్యాగాల ఫలితమేనన్నారు. వివిధ రకాలైన పోటీల్లో ప్రజలు కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు సర్టిఫికేట్, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ రోయినాఖానా, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 2047 నాటికి స్వర్ణ విజయనగరాన్ని సాధిద్దాం



**విజయనగరం, జనవరి 26 ప్రభాతవార్త**

2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనలో భాగంగా మన జిల్లాను సువర్ణ విజయనగరంగా మార్చేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ అమలులో మనవంతు పాత్రను పోషిద్దామని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం అత్యంత ఘనంగా జరిగిన 76వ గణతంత్ర దినోత్స వేడుకలు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. సాయుధళాల పరేడ్‌ను పరిశీలించి, వారి పరేడ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి తమ సందేశాన ఇన వినపించారు. జిల్లా అభివృదిధకి రూపొదించిన ప్రణాళికలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ సెర్ప్, ఎన్నైరై వ్యవహారాలశాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి, కలెక్టర్ ఎస్.సేతుమావన్, డిఆర్‌ఒ ఎస్ శ్రీనివాసమూర్తి, ఆర్డీఒ డి.కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పలాలు ప్రతి ఒక్కరికీ అందాలి

**విజయనగరం, జనవరి 26 ప్రభాతవార్త**



స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రజలందరూ బాగస్వాములు కావాలని జనసేన పార్టీ నాయకుడు గురాన అయ్యలు అన్నారు. స్థానిక జిఎస్‌ఆర్ కాంప్లెక్స్‌లో గురాన అయ్యలు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ స్వేచ్ఛాయుత భారతంలో అభివృద్ధి అన్ని వర్గాలకు చేరువ కావాలని, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించేలా ప్రజలందరూ బాద్యత తీసుకోవాలని ఆకాంక్షించారు. స్వతంత్ర ఉద్య స్ఫూర్తితో బావితరాలకు కోసం పని చేసే కొత్త తరం యువత రాజకీయాల్లోకి రావాలని జనసేన పార్టీ కోరుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాటం అశ్విని, సరిపురపు దేముడు, నాగులపల్లి ప్రసాద్, ఎం.పవన్‌కుమార్ ఇజ్రాడ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన మరిడిమాంబ జాతర

**వేపాడ, జనవరి 26 ప్రభాతవార్త**



వేపాడ మండలంలోని బల్లంకి గ్రామంలో మూడు రోజుల పాటు జరగనున్న శ్రీ మరిడిమాంబ జాతర ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన బడ్ల వేషాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. ఈ జాతరకు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో రాకపోకలకు కొంతవరకు అంతరాయం కలిగింది.

## ఘనంగా జరపుకున్న గణతంత్ర వేడుకలు



**పాచిపెంట, జనవరి 26 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పాచిపెంటలో రిపబ్లిక్‌డే సందర్భంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే స్థానిక ఎంపిడివో కార్యాలయంలో సిబ్బంది జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిపి బి.ప్రమీల మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాల ఫలితమే స్వేచ్ఛగా ఉంటున్నందుకు గణతంత్ర వేడుకలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి పి.వీరంనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కార్యదర్శి

**దత్తిరాజేరు, జనవరి 26 ప్రభాతవార్త**



మండలంలోని 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెదకాద, గ్రామ గ్రేడ్4 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వి.జగన్‌కు కలెక్టర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నానని విలేకర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై.వి రాజేంద్రప్రసాద్ సిబ్బంది నాతోటి కార్యదర్శులకు పెదకాద గ్రామ నాయకులు, పెద్దలు సహకారంతో ఈ అవార్డు రావడం జరిగిందన్నారు. బదిలీలో ఈ మండలానికి రావడం తొలిసారి ఈ అవార్డు అందుకోవడం నాకెంతో మరింత ఉత్సాహాన్ని ఇస్తుందనాన్నరు. నాతోటి ఉద్యోగస్తులు అందరికీ నాలాగా అవార్డులు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ధన్యవాదాలు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.

## కోదండ రామాలయంలో సహస్ర శ్లోకి రామాయణ పారాయణ

**నెల్లిమర్ల, జనవరి 26 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధంలోని బోడి కొండపై ఉన్న కోదండ రామస్వామి ఆలయంలో ఆదివారం సింహాచలంకు చెందిన భగవత్ రామానుజ దాస బృందం ప్రతినిదులు సహస్ర శ్లోకి రామాయణ పారాయణ నిర్వహించారు. 24వేల శో ్లకాలు ఉన్న శ్రీమత్ రామాయణాన్ని 1150 శ్లోకాలుగా సంకలనంచేసి సహస్ర శ్లోకి రామాయణంగా పుస్తకంగా తయారుచేసినట్లు ఆ బృందం ప్రతినిధి కందాళ రాజగోపాలాచార్యులు వివరించారు. ఈ సహస్ర శ్లోకి రామాయణాన్ని 108 క్షేత్రాల్లో పారాయణ చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. ఇప్పటికే రామతీర్థం ప్రధాన ఆలయంతో పాటు సింహాచలం ,భద్రాచలం, కాంచీపురం, పూరి తదితర 23 దివ్య క్షేత్రాల్లో పారాయణ చేసినట్లు వివరించారు. ఇఓ వై.శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, దాస బృందం ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా బృందం ప్రతినిధి పి.వెంకటరమణ కుమారుడు పి.కృష్ణ మోహన్ కోదండ రాముని ఆలయానికి మైక్ సెట్‌ను వితరణగా అందజేశారు. ఈ మైక్‌సెట్‌ను ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు.

## పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా రిపబ్లిక్‌డే వేడుకలు



కొత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త

గణతంత్ర వేడుకలు సందర్భంగా కొత్తూరు మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో రిపబ్లిక్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం, జూనియర్ సివిల్ కోర్టు, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఆయా పాఠశాలల యాజమాన్యంల ఆధ్వర్యంలో కొత్తూరు శాఖా గ్రంథాలయం తదితర ప్రదేశాల్లో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో స్థానిక ఎంపీపీ ఎస్.సావిత్రి, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినరోజుగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సావిత్రి, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ, మండల పరిషత్ పరిపాలనాధికారి, బీవీఆర్ ప్రసాదరావు, మండల అధికారులతో పాటు సీపీఎం నేషనల్ కౌన్సిల్ మెంబర్ చల్ల ధర్మారావు, పడాల వెంకటకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, స్కూల్ కమిటీ చైర్మన్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడల త్రివర్ణ పతాకం రెపరెపలు

కంచిలి, జనవరి 26 ప్రభాతవార్త



76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎన్.రమేష్, మండల కార్యాలయం వద్ద మండల అభివృద్ధి అధికారి వి.తిరుమలరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద హెచ్ఎం, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్, పంచాయతీ కార్యాలయం వద్ద అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అందరికీ మిఠాయిలు పంచిపెట్టి పలువురు దేశం కోసం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కోసం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మండపల్లిలోని సీతయ్య ఫౌండేషన్ వద్ద కూడా గణతంత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

## ఐటీడీఏలో 450 మందికి ఉత్తమ సేవ అవార్డులు

### ఘనంగా జరిగిన రిపబ్లిక్‌డే వేడుకలు



సీతంపేట, జనవరి 26 ప్రభాతవార్త

ఐటీడీఏ ఆధ్వర్యంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న 450 మంది ఉద్యోగులకు తమ సేవలను గుర్తించి ఉత్తమ సేవ అవార్డులను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి అందజేశారు. ఆదివారం స్థానిక ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ స్టేడియం ఆవరణలో గణతంత్ర దినోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి పీఓ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ఉద్యోగులకు అభినందించారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్క లబ్ధిదారుడుకు అందజేయవల్సిన అవసరం ఉందన్నారు. దీనిలో భాగంగానే మీ పనితీరును మెచ్చుకుని ఈ అవార్డులు అందజేయడం జరిగిందన్నారు. వివిధ శాఖలకు చెందిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. అదే విధంగా జిల్లాస్థాయిలో కూడా ఉత్తమ అధికారులుగా డీఈ సింహాచలం, ఏఈ సత్యనారాయణతో పాటు పలువురు ఉద్యోగులు, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.చిన్నబాబు, ఈఈ రమాదేవి, డీడీ అన్నదొర, పిహెచ్ఓ వెంకట గణేష్, ఎంపీడీఓ గీతాంజలి, వెలుగు ఏపీడీ సన్యాసిరావు, సీడీపీఓ రంగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఫలితాలు అందరికీ అందిన నాడే నిజమైన గణతంత్రం

కోటబొమ్మాళి, జనవరి 26 ప్రభాతవార్త



మండలంలో ఆదివారం వాడవాడలా 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు సాధించి తెచ్చిన స్వాతంత్ర్య ఫలితాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిన నాడే స్వాతంత్ర్య ఉద్యమ నేతలకు నిజమైన గణతంత్రమని అన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత జాతీయ జెండాను ఆవిష్కరించి, కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. అలాగే స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ టీడీపీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై సత్యనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు.

## ఉత్తమ సేవలకు పురస్కారాలు



కోటబొమ్మాళి, జనవరి 26 ప్రభాతవార్త

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మండలంలో ఉత్తమ సేవలు అందించిన పలు ప్రభుత్వ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చేతుల మీదుగా ఆదివారం శ్రీకాకుళంలో అవార్డులు అందజేశారు. అందులో భాగంగా కోటబొమ్మాళి శ్రీకొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ, ఉపాధిహామీ సీఓ గొద్దు నారాయణ, వీఆర్వో పూతి రామారావు, అటెండర్ సోములు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అలాగే వారికి అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

సోంపేట, జనవరి 26 ప్రభాతవార్త



సోంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన సోంపేట ఎంపీడీఓ సీహెచ్. ఈశ్వరమ్మ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన జాతీయ స్వేచ్ఛా పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సోదర భావం గొప్ప ఆదర్శాలకు పునరంకితం చేయబడిన రోజు. గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ నిర్మాతల దార్శనికతను గౌరవిస్తూ, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, ఐక్యత పట్ల దేశం నిబద్ధతను ప్రతిబింబిస్తుందని భారత దేశ ప్రజాస్వామ్య ఆదర్శాలు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతి పౌరుడు రాజ్యాంగంలో పొందుపర్చబడిన సూత్రాలను నిలబెట్టడానికి, గౌరవించడానికి ప్రేరణ నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి వెంకటేశ్వర్లు, పీఐయుజెఈ రమేష్, ఏపీఓ ప్రమీల, ఇందుగు రిఫ్రిజిరేటర్ మాస్టార్ ఎంపీయుపి పాఠశాల సిబ్బంది, మండల కార్యాలయ సిబ్బంది, ఎస్సై, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




సంతకవిటి, జనవరి 26 ప్రభాతవార్త

మండలంలో ఆదివారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు చుట్టుప్రక్కల పాఠశాలలో నిర్వహించడం జరిగింది. శ్రీహరినాయుడుపేట పాఠశాలలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను హెచ్ఎం చేతుల మీదుగా అందించడం జరిగింది. మండలంలో ఎంఆర్ఓ కార్యాలయం వద్ద జెండాను ఎమ్మార్వో ఆవిష్కరించారు. ఎంతో ఉన్నతమైన ఆశయాలతో మనకు అందించిన రాజ్యాంగ విలువలను కాపాడవల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తహశీల్దార్ బి.సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీఓ, వీఆర్వోలు డిజిటల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో యువత ముందుండాలి

కంచిలి, జనవరి 26 ప్రభాతవార్త



క్రీడాపోటీల్లో యువత ముందుండాలని జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు అన్నారు. ఆదివారం కంచమ్మతల్లి క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులతో కలిసి పాల్గొని మాట్లాడారు. యువత చెడు వ్యసనాలు మాని విద్య, క్రీడలు పట్ల ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. క్రీడాపోటీల్లో అగ్రస్థానంలో నిలబడి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. క్రీడాకారులకు గుమ్మడి రాందాస్ 5వేల రూపాయలు అందజేశారు.

## పాలకొండలో ఘనంగా గణతంత్ర వేడుకలు



పాలకొండ, జనవరి 26 ప్రభాతవార్త

పాలకొండలో 76వ భారత గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అర్జలి గ్రామ సచివాలయం ఆవరణలో పాలకొండ మండల పరిషత్ అధ్యక్షులు బొమ్మాళి భాను సుధాకర్ పతాకావిష్కరణ గావించారు. అలాగే మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ పతాకా విష్కరణ గావించారు. ప్రాథమికోన్నత పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే సుజుకి షోరూం వారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు జాతీయ జెండా ఆవిష్కరించారు.

## వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన కోమలికి అభినందనలు

నరసన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త



భగవాన్ శ్రీసత్యసాయిబాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వామి వారి 99వ జన్మదిన వేడుకల్లో భాగంగా గత అక్టోబర్‌లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం పొందిన చిరంజీవి సిహెచ్ కోమలికి శ్రీసత్యసాయి సంస్థల రాష్ట్ర అధ్యక్షులు ఆర్.లక్ష్మణరావు చేతుల మీదుగా బహుమతి పొందిన కోమలికి అభినందనలను జోనల్ కన్వీనర్ వీవీఎస్ఎన్‌మూర్తి, నరసన్నపేట మారుతినగర్ సమితి కన్వీనర్ ఎంఎల్‌నాయుడు, ఎం.అమ్మాయమ్మ, ఆర్.అప్పలస్వామి, ఎల్.రమణ, ఫోటోజు నాగేశ్వరరావు, టీహెచ్ జగ్గునాయుడు, ముద్దాడ గోపాలరావు, జామి రామచంద్రరావు, కోరాడ గోవిందరావు, ఎల్.రత్నప్రభ తదితరులు అభినందనలు తెలిపారు.

## గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కి విశేష ఆదరణ



టెక్కలి, జనవరి 26 ప్రభాతవార్త

విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకున్న విద్యార్థుల కోసం గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించామని ఐవీవై ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ హెడ్ రామ్‌కుమార్ బొంగరాల తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నోవాటెల్ హోటల్‌లో ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు వరకు గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2025 జరిగిందన్నారు. సుమారు 600మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. యూకే, యూఎస్ఏ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జర్మనీ, ఐర్లాండ్, ఫ్రాన్స్ సహా మరిన్ని విదేశాలలో ఉన్నత విద్య అవకాశాలపై ఆయా దేశాల విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొని వివరించారన్నారు.

## వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, జనవరి 26 ప్రభాతవార్త



వాడవాడలా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్.రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కౌన్సిలర్ మధుమూర్తి, నీలాపు ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు. బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శంకరరావు, జాతీయ జెండా ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ వెంకటరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ జాతీయ జెండా ఆవిష్కరించారు. జనసేన కార్యాలయంలో దాసరి రాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ సెక్రటరీ జోహార్‌ఖాన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా టౌన్ ఎస్సై ముకుందరావు హాజరయ్యారు. ప్రేమ్ సత్తార్జ్‌ఖాన్ మెమోరియల్ అవార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ఏఓ సయ్యద్ సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీంఖాన్, పీఈటీ కైలాస్ పండా పాల్గొన్నారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇందిరారెడ్డి, పూరి, సురేఖ పట్నాయక్, శ్రీధర్, పద్మజ, మోహన ప్రియ, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## మూడు కిలోల గంజాయితో ముగ్గురు అరెస్ట్



ఇచ్ఛాపురం, జనవరి 26 ప్రభాతవార్త

రత్తకన్న ఎల్‌సి గేట్ వద్ద ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. ఒడిశా గజపతి జిల్లాకు చెందిన సానా ఖరద్, మున్నా ఖరద్, మహారాష్ట్రకు చెందిన సర్జన్ హాసన్ సయ్యద్‌లను రూరల్ ఎస్సై శ్రీనివాసరావు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరు పూణెకు గంజాయి తరలిస్తుండగా 3.200 కిలోల గంజాయితో పాటు ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్లను సీజ్ చేసినట్లు చెప్పారు. మహారాష్ట్రలో నితిన్ సంతోష్ జాదవ్ అనే వ్యక్తికి గంజాయి సరఫరా చేయడానికి వెళ్తున్నట్లు చెప్పారు.

## పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు

శ్రీకాకుళం, జనవరి 26 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖలో విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చి మెరుగైన పోలీసు సేవలు ప్రజలకు అందించినందుకు గాను పోలీసు అధికారులు, సిబ్బందికి 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు ప్రధానం చేశారరు. ప్రశంసాపత్రాలు అందుకున్నవారు పోలీస్ కార్యాలయ పరిపాలన అధికారి సిహెచ్ గోపినాథ్, జె.ఆర్.పురం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.అవతారం, క్లూస్ టీం ఎస్సై భరత్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ కిరణ్‌కుమార్ సింగ్, అప్పన్న, రామారావు, భాస్కరరావు, రమణ, సింహాచలం, రమణమూర్తి, మాధవరావు, వెంకటరమణ, తులసమ్మ, పోలీస్ కానిస్టేబుల్ రవికుమార్, శ్రీనివాసరావు, రాధాకృష్ణ, లోకేష్, ప్రసాద్, జగన్మోహన్, షన్ముఖరావు, రామారావు, నరేష్‌కుమార్, హరేష్‌కుమార్, హోంగార్డ్స్ రాజ్యలక్ష్మి, పైడిరాజు ఉన్నారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్న పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయపతాకావిష్కరణ

శ్రీకాకుళం, జనవరి 26 ప్రభాతవార్త



76వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం ఉదయం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ పతాకా విష్కరణ చేసి గౌరవ వందనం చేసిన జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి. అనంతరం పోలీస్, కార్యాలయం సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టి గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.వి.రమణ, డీఎస్పీలు సిహెచ్ వివేకానంద, వివి.అప్పారావు, ప్రసాదరావు, ఎల్.శేషాద్రి ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిర్‌టెల్ సేవలు అందక వినియోగదారులు ఇక్కట్లు?

ఆముదాలవలస, జనవరి 26 ప్రభాతవార్త



టవర్ నిర్మించారని, సిగ్నల్ పూర్తిస్థాయిలో అందుతుందనే ఉద్దేశంతో కంపెనీ ఏజెంట్లు చెప్పిన మాటలు విని బిఎస్ఎన్ఎల్, జియో సేవలు పొందుతున్న వినియోగదారులు ఎయిర్‌టెల్ సేవల్లోకి అదే నెంబర్‌తో కొందరు మారిపోగా మరికొందరు ఎయిర్‌టెల్ సిమ్‌కార్డులు వినియోగించేందుకు ముందుకు వచ్చారు. మండలం పరిధి కొత్తవలస గ్రామంలో గల ఎయిర్‌టెల్ సెల్ టవర్ పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. సిగ్నల్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. మధ్యాహ్నం అయితే చాలు సిగ్నల్ అందక ఈ ప్రాంతంలో ఉన్న ఎయిర్టెల్ సిమ్‌కార్డు వినియోగదారులు నానా అవస్థలు పడుతున్నారు. మూడేళ్ల క్రితం ఇక్కడ సెల్ టవర్ ఏర్పాటు చేశారు. సెల్ టవర్ నిర్మించారని సిగ్నల్ వస్తుందని అంతా భావించి మిగతా నెట్‌వర్క్ లో ఉన్న వారందరూ ఎయిర్‌టెల్‌లోకి మారిపోయారు. నేడు సిగ్నల్ లేక ఇబ్బందులు పడుతున్నారు. సిగ్నల్ అందడం లేదని ఎవరికి చెప్పాలో తెలియడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. కనీసం సమస్యలు చెప్పుకునేందుకు అయినా అధికారులు లేకపోవడం ఫోన్ నెంబర్ అందుబాటు లేకపోవడం ఆశ్చర్యకరం. స్థానిక బిఎస్ఎన్ఎల్ అధికారులకు సంప్రదిస్తే తమకు సంబంధం లేదని బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్య అయితే తమకు చెప్పాలని చెబుతున్నారు. ఇప్పటికైనా ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ అధికారులు స్పందించి టవర్ సిగ్నల్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# శ్రీకాకుళం వార్త



## తవిటి రాజు అనుమానాస్పద మృతి

సంతకవిటి, జనవరి 26 ప్రభాతవార్త



మండలంలో బొద్దూరు గ్రామంలో ఆదివారం నాడు గెంబలి తవిటిరాజు అనుమానస్పద స్థితిలో మృతి చెందడం జరిగింది. మూడు రోజుల క్రిందట ఆర్థిక ఇబ్బందులు వల్ల ఉరి వేసుకుని ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం జరిగింది. కుటుంబీకులు చూసి ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందడం జరిగింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈయనకి జూదంవ, తాగుడు అలవాటు ఉందని గ్రామస్తులు తెలిపారు. అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్య ప్రయత్నం చేశాడని గ్రామస్తులు అనుకుంటున్నారు. ఈ మేరకు ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత



కవిటి, జనవరి 26 ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తామని మండల పరిషత్ అధ్యక్షురాలు కడియాల పద్మ ప్రకాష్ అన్నారు. మండలంలోని బెలగాం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసేందుకు అవసరమయ్యే వంటశాల నిర్మాణానికి మండల పరిషత్ నిధులు లక్ష రూపాయలతో నిర్మించనున్న వంటశాల నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ హయాంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి ఈశ్వరరావు, ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ పట్నాయక్, మణిచందర్, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ నీలయ్య, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో మార్చ్‌ఫాస్ట్

కవిటి, జనవరి 26 ప్రభాతవార్త



బసవపుట్టుగ, బసవ కొత్తూరు, ఆర్.బెలగాం, గొల్ల బెలగాం, జాడుపూడి గ్రామాల మీదుగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సోంపేట ఖండ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఆర్మీ, బీఎస్ఎఫ్ సైనికులు, స్వయం సేవకులు జాతీయ జెండా పట్టుకుని భారత్ మాతాకి జై, అంబేద్కర్‌కి జై, భారత రాజ్యాంగానికి జై అంటూ నినాదాలు చేస్తూ 5 కిలోమీటర్లు మార్చ్‌ఫాస్ట్ చేశారు. తదుపరి జాడుపూడి శివాలయం వద్ద శ్రీకాకుళం సంఘచాలక్ పీవీ రమణమూర్తి ముఖ్య వక్తగా సమావేశం జరిగింది. చుట్టుప్రక్కల పది గ్రామాల పెద్దలు పిలక చిన్నబాబు, జానకిరావు, జయరాం, రఘు, పెద్దారెడ్డిలు పాల్గొన్నారు.

## రాజ్యాంగంలోని చట్టాలను ప్రతి ఒక్కరు గౌరవించాలి



### జూనియర్ సివిల్ జడ్జి మణి

ఆముదాలవలస, జనవరి 26 ప్రభాతవార్త

భారత రాజ్యాంగంలోని చట్టాలను గౌరవించే విధంగా ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఆముదాలవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. ఆదివారం కోర్టు ఆవరనలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ఎంతో మంది అమరవీరులుగా త్యాగాలు చేశారని వారిని స్మరించుకోవడం మన ధర్మం అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మిభాయ్, ఏజీపీ సీపాన గోవిందరావు, న్యాయవాదులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్, సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎండిఓ రోణంకి వెంకటరావు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమం సిబ్బంది పాల్గొన్నారు. రవీంద్రభారతి పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎన్.దినేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గట్టుముడిపేట గ్రామంలో మండల జనసేన నాయకులు వీరగొట్టపు మురళి, విద్యాకమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు కలిసి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. అంతే కాకుండా మండల, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు.

## రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ర్యాలీ

పాలకొండ, జనవరి 26 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా రిపబ్లిక్‌డే సందర్భంగా ఆదివారం పాలకొండ దుర్గ గుడి జంక్షన్ నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ వ్యవసాయాన్ని కార్పోరేటీకరణ చేసేందుకు రైతు మెడకు ఉరితాడులా కేంద్రం నూతన చట్టాలు తీసుకు వస్తుందని అన్నారు. రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధరలు అమలు చేయాలని నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్‌లను నిర్వీర్యం చేసే నేషనల్ ఫ్రేమ్ వర్క్ పాలసీని వ్యవసాయాన్ని ధ్వంసం చేసే కేంద్ర ప్రభుత్వం నేషనల్ కో-ఆపరేటివ్ పాలసీని వెనక్కి రైతు కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎం.తిరుపతిరావు, అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు, రైతు కార్మిక సంఘాల నాయకులు కె.చిట్టిబాబు, జి.కృష్ణ, ఎం.అప్పన్న, కె.రాము, డి.దుర్గారావు, వీరమనాయుడు, ఏ.భానుచందర్, వై.శ్రీనివాసరావు, సిహెచ్.సంజీవి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

రేగిడి, జనవరి 26 ప్రభాతవార్త



రేగిడి మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై నీలావతి ఆధ్వర్యంలో అలాగే స్థానిక తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఆర్‌సి కార్యాలయాల ఆవరణలో తహశీల్దార్ చిన్నారావు, ఎంపీడీఓ శ్యామలకుమారి, ఎంఈఓ వరప్రసాద రావుల ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలో గల పలు పాఠశాలల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపీపీ ధార అప్పలనర్సమ్మ అలాగే పలువురు నాయకులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై నీలావతి మాట్లాడుతూ 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిందని అలాగే 1949 నవంబర్ 29న రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించిందని పేర్కొన్నారు. రాజ్యాంగంను రూపొందించుటకు రెండు సంవత్సరాలకు పైగా పట్టిందని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే మన విధానమని అందుకే భారతదేశాన్ని గొప్పగా చెప్పుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. తహశీల్దార్ చిన్నారావు, ఎంపీడీఓ శ్యామలకుమారి, ఎంఈఓ వరప్రసాదరావు అధికారులు మాట్లాడుతూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన రాజ్యాంగాన్ని భారతదేశం తయారు చేసుకుందని రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రంలో స్థానిక పోలీసు సిబ్బంది, పలు కార్యాలయాల సిబ్బంది, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


సంతబొమ్మాళి, జనవరి 26 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ సచివాలయం వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయి పంచి పెట్టారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తెర

# 'మాస్ జాతర' చిత్రం నుంచి గ్లింప్స్ విడుదల



మాస్ మహారాజా రవితేజ కథనాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. జనవరి 26వ తేదీన రవితేజ పుట్టినరోజు సందర్భంగా, 'మాస్ జాతర' గ్లింప్స్‌ను చిత్ర బృందం ఆవిష్కరించింది. ఈ గ్లింప్స్, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న మునుపటి అసలు సిసలైన మాస్ మహారాజా రవితేజను గుర్తు చేసేలా ఉంది. తనదైన కామెడీ టైమింగ్, విలక్షణ డైలాగ్ డెలివరీ ఎనర్జీకి పెట్టింది పేరు రవితేజ. అందుకే ఆయన పోషించిన పాత్రలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతుంటాయి. రవితేజ నుంచి అభిమానులు, ప్రేక్షకులు కోరుకునే విందు భోజనం లాంటి మాస్ ఎంటర్టైనర్ గా మాస్ జాతర రూపొందుతోందని గ్లింప్స్ ను చూస్తే అర్థమవుతోంది. రవితేజ సినీ ప్రస్థానంలో "మనదే ఇదంతా" అనే డైలాగ్ ఎంతటి ప్రాముఖ్యత పొందినదో తెలిసిందే. గ్లింప్స్‌కు ఈ డైలాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇది అభిమానులను మళ్లీ ఆ రోజులకు తీసుకొని వెళ్తుంది. అలాగే నేటి ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తుంది.దర్శకుడు భాను బోగవరపు మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా ఆకర్షణీయంగా 'మాస్ జాతర' గ్లింప్స్ ను మలిచారు. మాస్ మహారాజాగా రవితేజ మాస్ ప్రేక్షకులకు ఎందుకు అంతలా చేరువయ్యారో ఈ గ్లింప్స్ మరోసారి రుజువు చేస్తోంది. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో అందించిన నేపథ్య సంగీతం, రవితేజ ఎనర్జీకి ఏమాత్రం తగ్గకుండా ఉండటమే కాకుండా, గ్లింప్స్‌కు ప్రధాన బలంగా ఉంది.'మాస్ జాతర' చిత్రాన్ని మాసివ్ ఎంటర్టైనర్‌గా మలచడానికి ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విధు అయ్యన్న కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. నందు సవిరిగాన సంభాషణలు సమకూర్చారు.ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ శ్రీలీల జోడి గతంలో 'ధమాకా'తో బ్లాక్ బస్టర్ అందుకున్నారు. వీరి కలయికలో 'మాస్ జాతర' రూపంలో మరో బ్లాక్ బస్టర్ అందుకోవడం ఖాయమని చిత్ర బృందం నమ్మకంగా ఉంది. తాజాగా విడుదలైన గ్లింప్స్ 'మాస్ జాతర' చిత్రంపై అంచనాలను రెట్టింపు చేసింది. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయి.

# 'తండేల్' ట్రైలర్ 28న రిలీజ్



యువ సామ్రాట్ నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' 2025లో రిలీజ్ కానున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీస్ లో ఒకటి, ఇప్పటివరకు విడుదలైన అన్ని పాటలకు బ్లాక్ బస్టర్ స్పందన లభించింది. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన బుజ్జి తల్లి, శివ శక్తి, హిలెస్సో హిలెస్సో పాటలు మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో, యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఈరోజు, మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను జనవరి 28న విడుదల చేస్తామని అనౌన్స్ చేశారు.
ట్రైలర్ పోస్టర్‌లో, అల్యూమినియం బకెట్‌ని వెపన్‌గా పట్టుకొని నాగ చైతన్య, విలన్స్‌ను చంపడానికి సిద్ధంగా ఉన్న ఫెరోషియస్ అవతారంలో కనిపించారు. బకెట్‌పై రక్తపు గుర్తులను కూడా మనం గమనించవచ్చు, ఇది సినిమాలో ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్ నుంచి ప్రజెంట్ చేస్తోంది. లవ్ ఎలిమెంట్స్‌తో పాటు, సినిమాలో మంచి యాక్షన్ కూడా ఉంటుందని కూడా ఇది సూచిస్తుంది.
అల్లు అరవింద్ సమర్పకుడిగా, గీతా ఆర్ట్స్ బ్యానర్ పై బన్నీ వాసు ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నర్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు, శ్యామ్‌దత్ సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్‌గా, శ్రీనాగేంద్ర తంగల ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. తండేల్ ఫిబ్రవరి 7న విడుదల కానుంది. తారాగణం: నాగ చైతన్య, సాయి పల్లవి
సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం: చందూ మొండేటి, సమర్పణ: అల్లు అరవింద్, నిర్మాత: బన్నీ వాసు, బ్యానర్: గీతా ఆర్ట్స్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, డిఓపీ: శ్యామ్‌దత్, ఎడిటర్: నవీన్ నూలి, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగల, పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్‌షో.

# సుధీర్ బాబు హీరోగా 'జటాధర'



రుస్తుం తరువాత మళ్లీ ప్రేరణ అరోరాతో కలిసి జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రాబోతోన్న ఈ మూవీకి వెంకట్ కళ్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. 'జటాధర' చిత్రంలోకి జీ స్టూడియోస్ ఎంట్రీ ఇవ్వడంతో టీంలో కొత్త ఉత్తేజం వచ్చింది. ఈ మేరకు జీ స్టూడియోస్ సిఇఒ ఉమేష్ కేఆర్ బన్సాల్ మాట్లాడుతూ..జీ స్టూడియోస్‌లో మేం ఇంకా ఎన్నో కథలను అందించాలని, అవి తరతరాలుగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండాలని కోరుకుంటున్నాం. జటాధర థ్రిల్లింగ్ సూపర్ నేచురల్ గా ఉండబోతోంది. ఈ ప్రాజెక్ట్ కోసం మరోసారి ప్రేరణ అరోరాతో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది అని అన్నారు. జటాధర సినిమా కథ అనంత పద్మనాభ స్వామి ఆలయం చుట్టూ తిరుగుతుంది. అక్కడి సంపద, దాని చుట్టూ అల్లుకున్న వివాదాలు, నేపథ్యం, చరిత్ర ఇలా అనేక అంశాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. అక్కడి నిధిని మాత్రమే కాకుండా ఆలయ చరిత్ర, పురాణా కథల్ని కూడా చూపించబోతోన్నారు. ఈ సినిమాలో సుధీర్ బాబు కారెక్టర్ చాలా భిన్నంగా ఉండబోతోంది. అందుకే ప్రస్తుతం సుధీర్ బాబు తన బాడీని పెంచే పనిలో పడ్డారు. ఇందుకోసం కఠినమైన శిక్షణ కూడా తీసుకుంటున్నారు. ఉమేష్ కెఆర్ బన్సాల్, ప్రేరణ అరోరా, శివిన్ నారంగ్, రాజీవ్ అగర్వాల్, అరవింద్ అగర్వాల్, నిఖిల్ నందా, మోనేష్ మంఘ్నానితో పాటు జీ స్టూడియోస్ బ్రాండ్ వ్యాల్యూ పెంచేలా ఈ జటాధర ఉండబోతోంది. ఫిబ్రవరిలో జటాధర చిత్రీకరణ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరగనుంది.

# 'మదగజరాజా' ట్రైలర్ విడుదల



విశాల్ సెన్సేషనల్ హిట్ మదగజరాజా సినిమా సంక్రాంతి సందర్భంగా తమిళంలో విడుదలై భారీ విజయాన్ని సాధించింది. సుందర్ సి దర్శకత్వంలో జెమిని ఫిల్మ్ సర్క్యూట్ నిర్మించిన ఈ సినిమా 50 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి, పండుగ సీజన్‌లో తమిళంలో నంబర్ వన్ చిత్రంగా రికార్డు సృష్టించింది. ఈ యాక్షన్‌కామెడీ సినిమా జనవరి 31న తెలుగులో విడుదల కానుంది. ఈరోజు విక్టరీ వెంకటేష్ ఈ సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు.ఈ ట్రైలర్ కామెడీ, యాక్షన్ పర్ఫెక్ట్ బ్లెండ్‌తో ఎంటర్ టైనింగ్ రైడ్‌ను అందించింది. విశాల్, సంతానం మధ్య హిలేరియస్ కెమిస్ట్రీ అదిరిపోయింది. విలన్ సోను సూద్ విశాల్‌తో ఢీకొట్టడం ఒక గ్రిప్పింగ్ షోడౌన్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది. విశాల్ తన సిగ్నేచర్ ఎనర్జీతో అదరగొట్టారు. సంతానంతో అతని కెమిస్ట్రీ ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఇద్దరూ గ్లామర్‌ను జోడించడం మరింత ఆకర్షణగా నిలిచింది.
కామెడీ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో పేరుపొందిన దర్శకుడు సుందర్ సి, మరోసారి తన మార్క్ ఎంటర్ టైనర్ అందించారు. తెలుగు రాష్ట్రాలలో కూడా మద గజ రాజా హిట్ అవుతుందని ట్రైలర్ హామీ ఇస్తోంది.రిచర్డ్ ఎం. నాథన్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. విజయ్ ఆంటోనీ పవర్ ఫుల్ మ్యూజిక్ ఎనర్జీని మరింత ఎలివేట్ చేసింది. ఈ ట్రైలర్ సినిమా పై అంచనాలను పెంచింది.
తారాగణం: విశాల్, సంతానం, వరలక్ష్మి, అంజలి, శరత్ సక్సేనా, సోనూ సూద్, మణివణ్ణన్ (లేట్), నితిన్ సత్య, సడగొప్పన్ రమేష్, ఆర్. సుందర్ రాజన్, మొట్టా రాజేంద్రన్, మనోబాలా (లేట్), స్వామినాథన్, జాన్ కొక్కెన్, టార్జాన్, విచ్చు విశ్వ నాథ్




# విజయ్ సెన్సేషనల్ మూవీ టైటిల్ 'జన నాయగన్'



తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ చేస్తున్న చివరి సినిమా మీద అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. దళపతి 69 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీని ప్రారంభించారు. ఈ సినిమాను కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున నిర్మిస్తోంది. హెచ్ వినోద్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను రిలీజైంది.జన నాయగన్ అనే టైటిల్‌తో దళపతి విజయ్ చివరి చిత్రం రాబోతోంది. ఈ టైటిల్ పోస్టర్‌లో దళపతి విజయ్ ఎంతో స్మార్ట్‌గా కనిపిస్తున్నారు. సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో అందరినీ ఆకట్టుకుంటున్నారు. ఈ పోస్టర్‌లోని సెల్ఫీకి, ఆ టైటిల్‌కి న్యాయం చేసినట్టుగా కనిపిస్తోంది. ఈ చిత్రంతోనే దళపతి విజయ్ సినీ జర్నీ ముగుస్తుంది. దీంతో ఓ శకం ముగిసినట్టు అవుతుంది. ఈ మూవీని విజయ్‌కి ఫేర్ వేల్‌గా ఉండబోతోంది. అభిమానులు ఈ సినిమాను గ్రాండ్‌గా సెలెబ్రేట్ చేసుకునేలా ఉంటుంది.ఇక ఈ మూవీ టైటిల్ అర్థం అందరికీ తెలిసిందే. జన నాయకుడు పీపుల్స్ లీడర్ ప్రజా నాయకుడు అని అర్థం వస్తుంది. ఇన్నేళ్లలో విజయ్ చేసిన సేవా కార్యక్రమాలు, సినీ పరిశ్రమలో సాధించిన విజయాలకు చిహ్నంగా ఈ టైటిల్ ఉంది. ఈ చిత్రంతో అనిరుధ్ మరోసారి తన సంగీతంతో విజయ్ అభి మానుల్ని ఉర్రూతలూగించేందుకు సిద్ధంగా ఉన్నారు.

# అగాథియా థర్డ్ సింగిల్ 'నేలమ్మ తల్లే' విడుదల



మోస్ట్ ఎవైటెడ్ ఫాంటసీహారర్ థ్రిల్లర్ అగాథియా థర్డ్ సింగిల్ 'నేలమ్మ తల్లే' విడుదలైంది, ఇది అభిమానులను, విమర్శకులను ఆశ్చర్యంలో ముంచెత్తింది. లెజెండరీ యువన్ శంకర్ రాజా స్వరపరిచిన ఈ పాట, మన నేల యొక్క సాంస్కృతిక గొప్పతనాన్ని చెప్పే మాస్టర్ పీస్. అద్భుతమైన విజువల్స్‌తో, ఈ ట్రాక్ 2025లో అత్యంత ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటైన అగాథియా వేదికగా నిలుస్తుంది, ఈ చిత్రం ఫిబ్రవరి 28, 2025న తమిళం, తెలుగు, హిందీ భాషలలో పాన్‌ఇండియా స్థాయిలో విడుదల అవుతుంది.
"నేలమ్మ తల్లే" మన భూమి వారసత్వంలోకి ఒక ఆత్మీయ ప్రయాణం. ఈ పాటలో మూలికలు, సహజ వనరులను ఉపయోగించి లెక్కలేనన్ని వ్యాధులను నయం చేసిన ఋషులు, ప్రకృతి వైద్యుల అద్భుతమైన సహకారాన్ని అందంగా చిత్రీకరించారు. దీపక్‌కుమార్ పాధి అద్భుతమైన సినిమాటోగ్రఫీ విజువల్ వండర్‌గా వుంది. పా. విజయ్ రాసిన సాహిత్యం ద్వారా పాట యొక్క సారాంశం మరింత సుసంపన్నం చేయబడింది.
పాటపై దర్శకుడు పా. విజయ్ తన ఆలోచనలను పంచుకుంటూ ఈ పాట కేవలం సంగీతం మాత్రమే కాదు ఇది మన భూమి యొక్క లోతుగా పాతుకుపోయిన సాంస్కృతిక వారసత్వం గుండా ఒక ప్రయాణం. లెక్కలేనన్ని వ్యాధులను నయం చేసిన అద్భుతమైన ఔషధ మూలికలను మనకు ఇచ్చిన మన నేల సారాన్ని ప్రదర్శించాలనుకున్నాను. నేను ఈ విజన్‌ని యువన్‌తో పంచుకున్నాను. అతను దానిని వాణిజ్యపరంగా ఆకర్షణీయంగా మార్చారు. ఈ పాట మన నేల శక్తి ద్వారా మానవాళికి దోహదపడిన ఋషులు, వైద్యులకు నివాళి. యువన్ శంకర్ రాజా మాట్లాడుతూ,పా. విజయ్‌తో కలిసి పనిచేయడం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమైన అనుభవం. మన నేల యొక్క అద్భుతమైన ఔషధ, సాంస్కృతిక విలువ గురించి ఆయన కథలను పంచుకున్నప్పుడు, నాకు లోతైన బాధ్యత అనిపించింది. 'నేలమ్మ తల్లే నా బెస్ట్ కంపోజిషన్స్ లో ఒకటి' అన్నారు.
వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, వామిండియా (వైడ్ యాంగిల్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్) నిర్మించిన అగాథియా థర్డ్‌గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని అందిస్తుంది. పా. విజయ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఫాంటసీ, హర్రర్, నోస్టాల్జియాను మిక్స్ చేసిన మెస్మరైజింగ్ జర్నీ. భారతదేశంలోని ప్రముఖ కంటెంట్ పంపిణీ, లైసెన్సింగ్ కంపెనీ అయిన అనీష్ అర్జున్ దేవ్ వామిండియా సహకారంతో ప్రముఖ సౌత్ ఇండియన్ ఫిల్మ్ ప్రొడక్షన్ హౌస్ అయిన వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై డా. ఇషారి కె. గణేష్ రూపొందించిన గ్రాండ్ ప్రాజెక్ట్ అఘతియా. ఈ పాన్ ఇండియా మూవీ ఫిబ్రవరి 28, 2025న తమిళం, తెలుగు, హిందీలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'కానిస్టేబుల్'గా వరుణ్ సందేశ్



వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం 'కానిస్టేబుల్'. వరుణ్ సందేశ్‌కి జోడీగా మధులిక వారణాసి పరిచయం కానున్నారు.
'కానిస్టేబులన్నా కానిస్టేబులన్నా సమాజమే నీ సేవకు సలాం అంటుందన్న...కానిస్టేబులన్నా కానిస్టేబులన్నా ఎగిరే జెండా నిన్నే చూసి మురిసిపోతుందన్నా" అంటూ సాగే టైటిల్ సాంగ్‌ను హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ చేతుల మీదగా విడుదల చేయడం జరిగింది.. దీనికి శ్రీనివాస్ తేజ సాహిత్యాన్ని అందించగా సుభాష్ ఆనంద్ సంగీతాన్ని సమకూర్చారు. నల్గొండ గద్దర్ నర్సన్న ఆలపించారు.
ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, నేను ఆవిష్కరించిన ఈ టైటిల్ సాంగ్ చాలా బావుంది. మా కానిస్టేబుల్స్ అంటే నాకు చాలా ఇష్టం. వాళ్ల మీద ఈ సాంగ్ రావడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ప్రతీ పోలీస్ ఈ సాంగ్ వింటారు" అని అన్నారు...హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, "సివి ఆనంద్ ఈ పాట విడుదల చేయడం మా సినిమాకు గర్వకారణం. వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది నాకు మంచి కం బ్యాక్ సినిమా అవుతుంది. నటనకు మంచి అవకాశం ఉన్న పాత్రను ఇందులో పోషించాను" అని అన్నారు.
నిర్మాత బలగం జగదీష్ మాట్లాడుతూ, "కానిస్టేబుల్ కావడం నా చిన్ననాటి కల అది నెరవేరకపోవడంతో ఆ టైటిల్‌తో ఈ సినిమాను నిర్మించడం జరిగింది. కానిస్టేబుల్‌ల మీద నాకున్న గౌరవంతో ఒక అద్భుతమైన పాటను నేను దగ్గరుండి రాయించి, నల్గొండ గద్దర్ నరసన్నతో పాటించడం జరిగింది. ఈ పాటను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ విడుదల చేయడం నాకు చాలా సంతోషంగా ఉంది" అని అన్నారు.
దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. మాట్లాడుతూ, మంచి కథ, కథనాలు, పాత్రలో వరుణ్ ఒదిగిపోయిన విధానం, నిర్మాత అభిరుచి ఈ చిత్రం అద్భుతంగా రావడానికి దోహదం చేసిందని అన్నారు. సినిమాలో సందర్భానుసారంగా వచ్చే టైటిల్ సాంగ్ ఎంతగానో స్పందింప జేస్తుందని అన్నారు.
ఈ చిత్రంలోని ఇతర ముఖ్య పాత్రలలో దువ్వాసి మోహన్, సూర్య, రవివర్మ, మురళీధర్ గౌడ్, బలగం జగదీష్, ప్రభావతి, కల్పలత, నిత్య శ్రీ, శ్రీ భవ్య తదితరులు తారాగణం.
ఈ చిత్రానికి కెమెరా; హజరత్ షేక్ (వలి), సంగీతం : సుభాష్ ఆనంద్, ఎడిటర్: శ్రీ వర ప్రసాద్, టి. జి. ఎమ్: గ్యాని, ఆర్ట్ డైరెక్టర్ : వి. నాని పండు, మాటలు :శ్రీనివాస్ తేజ, పాటలు: రామారావు, శ్రీనివాస్ తేజ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం జగ్గయ్య,

# నిండు గర్భిణి నృత్యం..



వేదికపై యాగ్నిక అయ్యంగార్ భరతనాట్యం ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. గర్భంలో కృష్ణుడిని మోసే దేవకిలా 'మాతృత్వం' వర్తించి అందరినీ మెప్పించారామె. బెంగళూరుకు చెందిన యాగ్నిక విజంగానే అప్పుడు నిండువెలల గర్భిణి.

నాట్యం అనుకున్నంత తేలిక కాదు మెదడుతో అవయవాలన్నీ అనుసంధానమవ్వాలి. భంగిమలతో భావాన్ని పలికించాలి. శారీరకంగా, మానసికంగా ఫిట్ ఉండాలి. నర్తించేటప్పుడు శరీరం సౌకర్యంగా ఉండాలి. నృత్యంలో దశాబ్దానికి పైగా అనుభవం ఉన్న యాగ్నికాకు వేదికపై ప్రదర్శన ఇవ్వడం కొత్తకాదు. అయితే ఈసారి ఆమె ఎనిమిదినెలల గర్భిణి కడుపులో ఉన్న తన బిడ్డతో కలిసి నర్తించాలనిపించిందామెకు. అంతా రిస్క్ అంటే ఈమె మాత్రం దీన్ని ఛాలెంజ్‌గా తీసుకున్నారు. నిండు గర్భంతో వేదికపై భరతనాట్యాన్ని ప్రదర్శించడానికి 30 ఏళ్ల యాగ్నిక సిద్ధమయ్యారు.నా గర్భంలోని బిడ్డతో పూర్తిగా అనుసంధానమై సాధన చేశా. నా అనుభూతిని నా బిడ్డ కూడా పొందాడు. ఎందుకంటే సాధన చేసేటప్పుడు నాకు రాగం, భంగిమవంటివి నచ్చలేదనిపించినప్పుడు వికారంగా, అసౌకర్యంగా ఉండేది. మనసుకు నచ్చినట్లు చేసిన క్షణం తను కడుపులో కదిలేది. అదీ తన ప్రతిస్పందన అని అర్థమయ్యేది. ఈ నృత్యంలో తను నాకు సహకంపోజర్ అనిపించింది. తన ప్రతి కిము అనుభవిస్తూ, ప్రాక్టీస్ చేశా. డ్యాన్సు చాలా శారీరక శ్రమ చేయాల్సి ఉంటుందని తెలిసి సిద్ధపడ్డా. సృష్టి సెంటర్ ఆఫ్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ అండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్యాన్స్ థెరపీ డైరెక్టర్ ఎ.వి. సత్యనారాయణ అందించిన ప్రోత్సాహంతో యోగా థెరపీలో నైపుణ్యాలు పెంచుకున్నా. వైద్యుల సలహాలు తీసుకుంటూ ఆరునెలలపాటు సాధన చేశా. అంతేకాదు. కొన్నిసార్లు శారీరకంగా సవాళ్లెదుర్కొన్నా. నా కదలిక నాబిడ్డకు ప్రమాదకరం అవుతుందేమో అనికూడా భయపడ్డారంతా. వాటన్నింటినీ దాటుకుని ప్రయత్నిస్తున్నప్పుడు ప్రదర్శనకు సరిగ్గా వారం ముందు అనుకోకుండా మావయ్య చనిపోయారు. ఇది నా మనసును తీవ్ర వేదనకు గురిచేసింది. ప్రదర్శన దాదాపు రద్దు చేసుకున్నా. అయితే మా అత్తయ్య, మన్ను ముందడుగు వేయమంటూ ప్రోత్సహించారు. అది తిరిగి నాలో శక్తినింపి నృత్యప్రదర్శన ఇవ్వగలిగేలా చేసింది అని చెబుతున్న యాగ్నిక గంటపాటు వేదికపై ఏకబిగిన ప్రదర్శన ఇచ్చారు. నిండుగర్భంతో చేసిన ఆమె నృత్యం అందరి ప్రశంసలూ అందుకుంది. మరవలేని అనుభూతిని మిగిల్చింది.

# లక్షల మంది జీవితాల్లో వెలుగులు..



జైలుకి వెళ్లినవాళ్లని దూరంగా ఉంచే సంఘటనలు కొన్ని భయపడే సందర్భాలు శిక్ష అనుభవించినా నేరస్థగానే చూస్తారు. వాళ్లతో కలవడానికీ ఉద్యోగం ఇవ్వడానికి సంకోచిస్తారు. అలాంటప్పుడు వాళ్లకెలా ఉంటుంది? ఇదే అలోచించారు. కిరణ్‌బేడీ ఆమె చూపిన పరిష్కారం లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోంది.

'బయటికి వెళితే మమ్మల్ని ఎవరైనా ఆదరిస్తారా? అసలు మనుషులుగానైనా చూస్తారా?' జైల్లో ఓ ఖైదీ అడిగిన ఈ ప్రశ్న భారత తొలి మహిళా ఐపీఎస్ డా.కిరణ్ బేడీని ఆలోచనలో పడేసింది. దాని ఫలితమే 'ఇండియా విజన్ ఫౌండేషన్', 1994లో తను అందుకున్న రామన్ మెగసేసే 'అవార్డు' మొత్తంతో దీన్ని ప్రారంభించారామె. ప్రపంచానికి అయినవాళ్లకీ దూరంగా... నాలుగ్గోడల మధ్య బతికే జైలు జీవితం గురించి తలుచుకుంటేనే ఒళ్లు గగుర్పొడుస్తుంది. క్షణికావేశంలో తప్పు చేశా... అనుకోకుండా కేసులో ఇరుక్కునే బందీఖానాలోకి వెళ్లేవారందరో. చాలాసార్లు కేసు పూర్తయ్యేసరికి ఆలస్యమవుతుంది. నిర్దోషి అయినా జైల్లోనే ఏళ్లపాటు ఉండిపోయే వారికీ కొదవ లేదు. తీరా బయటికొచ్చే సరికి వాళ్ల జీవితమంతా వృథా అవుతుంది. జైలుకి వెళ్లారన్న ముద్రతో కొలువు దొరక్కపోవచ్చు. ఈ వారిలో గూడు కట్టుకున్న నిరాశ సంగతేంటి? వీటన్నింటికీ పరిష్కారంగా ఇండియా విజన్ ఫౌండేషన్ పేరుతో ఎన్జీఓ తీసుకొచ్చారు కిరణ్‌బేడీ.



**ఏం చేస్తుందీ సంస్థ ?** జైలుకి వెళ్లినంత మాత్రాన అంతా అయిపోయినట్టు కాదు. గతాన్ని వెనక్కినెట్టి జీవితాన్ని కొత్తగా ప్రారంభించండి మిమ్మల్ని మీరు మెరుగుపరుచుకోండి అని కౌన్సెలింగ్ ఇస్తాం. నిజానికి ఇది చెప్పినంత సులువు కాదు. ఒంటరి అయ్యామన్న బాధ, తప్పు చేశాం, అనవసరంగా తొందరపడ్డామంటూ తమలో తామే కుంగిపోతుంటారు. ఇక నిర్దోషుల పరిస్థితి మరీ దారుణం. అందుకే ఖైదీల మనసు మారుస్తూనే... కంప్యూటర్, టైలరింగ్, క్రాఫ్ట్, చదువు కోవడం ఇలా. నైపుణ్యశిక్షణతో పాటు కస్టడీలో ఉన్నవారి పిల్లల కోసం క్రెష్లు, ఆర్థికంగా వెనకబడిన వారి పిల్లలకు చదువులనూ అందిస్తాం. జైలు నుంచి బయటికి వెళ్లేసరికి వారికి ఎవరిమీద ఆధారపడాల్సిన అవసరం ఉండకూడదు, గతం తాలూకూ నీడలు వారిని వెంటాడొద్దనేదే మా ప్రయత్నం' అంటారు సంస్థ డైరెక్టర్ మోనికా ధవన్. జైల్లో ఉత్సాహంగా ఉన్నవారిని వలంటీర్లుగా తీర్చిదిద్దు తున్నారు. తీహాడ్ జైల్లో మొదలైన ఈ సేవలు దేశవ్యాప్తంగా వంద కారాగా రాలకు విస్తరించాయి. పది లక్షల మందికి పైగా ఈ నైపుణ్యాలను అందించారు. మొబైల్ మీరెప్పుడై దీనివల్ల మీ ప్రయోజన మొబైలు పాటించారా. వాళ్లలో మార్పు వస్తే సరిపోతుందా? చుట్టూ ఉండే వాతావరణం కూడా సానుకూలంగా ఉండాలి! ఇదీ ఆలోచించారు. కిరణ్ అందుకే అధికారుల కోసమూ కొన్ని కార్యక్రమాలు రూ. పొందారు. వీటిద్వారా ఖైదీల పట్ల సహానుభూతి చూపుతూ, వారిని ప్రోత్సహిస్తారు. స్థూలంగా నేరస్థులు... వాళ్లలో మార్పు రాదు అన్న జైల్లో పనిచేసే అధికారుల్లో తొలగేలా చూస్తారు.. కేవలం గత ఏడాదే 816 మంది అధికారులు ఈ శిక్షణలో ఉన్నారు.లక్షల మంది వరకూ మా ప్రయాణం సాగడం అంత సులువు కాదు. ఒక కుర్రాడిని ఈ 'ప్రిజన్ ప్రోగ్రామ్'లో చేరి తనని తాను తీర్చిదిద్దుకోమని ఎన్నిసార్లు నచ్చజెప్పినా అతనిలో మార్పు లేదు. సెషన్ల తరవాత ఎన్నో రేడియో జాకీగా శిక్షణ తీసుకున్నాడు. ఒకప్పుడు మాట బయటికి రానిచ్చే వాడు కాదు. ఇప్పుడుగాన్ జైట్లో రేడియో ప్రోగ్రామ్ గుడ్డు. ఇదంతా కష్టమైన పనే.... కానీ మా వల్ల వాళ్ల కళ్లలో ఆశలు చిగురించడం చూస్తే మరింత ఉత్సాహంగా పనిచేయాలనిపిస్తుంది అంటారు. ఇండియా విజన్ ఫౌండేషన్ సభ్యులు. వాళ్ల పనిని అభినందించాల్సిందే కదూ!

# పాప్‌కార్న్ సులువుగా ..



సినిమాకి వెళ్లాలంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే లేదంటే.. ఏదో వెలితిగా, చక్కగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు. సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ!

ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి. ఘుమఘుమలాడే వేడి వేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి.

# మనకు తెలియకుండానే ఖర్చు !



సొంతంగా సంపాదించ డం మొద లు పెట్టాక తెలియ కుండానే అలా ఖర్చు చేస్తుంటారు. కొందరికి ఆర్థిక పరిస్థితులు బాగున్నా అల మరాలు నింపేస్తా రుగా అంటే.. దానికీ కారనముంది అంటున్నాయి కొన్ని పరిశోధనలు. ఆత్మ విశ్వా సంగా కనిపించడానికి అమ్మాయిలు ఎంచుకునే మార్గాల్లో దుస్తులూ ఒకటి. వాళ్ల వ్యక్తిత్వం, స్టైల్‌ని వాటి ద్వారా వ్యక్తపరుస్తారట. అందుకే ఎన్ని ఉన్నా తాజా ధోరణు లను తెలుసుకుని మరీ వేసుకున్నా వేసుకోకపోయినా దుస్తులు, చెప్పులు వగైరా కొంటూనే ఉంటారు. ఇంకొందరైతే అలా కొనడం ద్వారా ఒత్తిడి దూరమైన ట్లుగా భావిస్తారు. అందుకే 'ఎందుకింత ఖర్చు' అన్నా తీరు మాత్రం మార్చుకోలేరు. బ్యూటీ ఉత్పత్తుల మాటేంటి? ముఖ్యమైన సందర్భం.. అందంగానో, నలుగురిలో ఉత్తమంగానో కనిపించా లనుకుంటారు. తీరా ఏ ఆన్‌లైన్‌లో తగ్గింపు అని కని పించినా, సరదాగా బయటికి వెళ్లినా ఒకటో రెండో డ్రెస్సు లు వెంటబెట్టు కొచ్చేస్తారు. అప్పటికే బోలెడు క్రీములు ఇంట్లో ఉన్నా.. ఎవరో సిఫారసు చేశారనో, తక్కువకే వస్తు న్నా యనో మరిన్ని తెచ్చేస్తుంటారు. అప్పుడు అమ్మల నుంచి ఎదురయ్యే ప్రశ్న ఇప్పటికే ఉన్నాయిగా? మళ్లీ ఇవన్నీ ఎందుకు? దండగ ఖర్చు కాకపోతే' అనే కదూ! నిజంగానే ఎందుకిలా కొనేస్తాం?. కొన్ని వస్తువులు, దుస్తులు ఎంత నచ్చినా ఆర్థిక పరిస్థితి అను కూలించక కొనలేరు కొందరు. అదలా మనసులో నాటుకు పోతుందేమో.. కాటుకో, మరేదో కనిపించదు.. చూసే వాళ్లకు చిన్నగానే కనిపిస్తుంది. మనసులో ఆ లోటు వాళ్లకి తెలుస్తూనే ఉంటుంది. సందర్భమేదైనా 'పర్‌ఫెక్ట్'గా ఉండాలనుకునే అమ్మాయిలే ఎక్కువ. అలాంటివాళ్లు వీటినెలా తట్టుకుంటారు చెప్పండి. అందుకని ముందుగానే సిద్ధంగా ఉండా లన్న తాపత్రయంలో తెలియ కుండానే ఇలా ఖర్చు చేస్తుంటారు. ఈ తీరు ఇబ్బంది కదా! అంటే.. అవుననే అంటున్నాయి అధ్యయనాలు. ఖర్చు పెట్టే స్థోమత ఉందన్న ధైర్యం, అందుబాటులో ఉన్న క్రెడిట్ కార్డు అనవసర ఖర్చేమో అన్న ఆలోచనే రానీయడం లేదట. కాబట్టి, నెలకి దుస్తులు, సౌందర్య ఉత్పత్తు లకు ఇంత అని బడ్జెట్ పెట్టుకోవాలి. దాన్ని తు.చ. తప్పకుండా పాటించడమే దీనికి సరైన పరి ష్కారం అంటున్నారు నిపుణులు. ఒకవేళ దానిలో మిగిలితే మరుసటి నెలకు బదిలీ చేసుకోవచ్చు. పరిధి దాటితే మాత్రం అడ్డుకట్ట వేసు కోవడంఒక్కటే మార్గం. ప్రయత్నిస్తారా మరి?

# తెలుసుకుందాం..



దమయంతి గుప్తా... ఫోర్డ్ కంపెనీ నియమించు కున్న మొట్టమొదటి భారత మహిళా ఇంజినీర్ అప్పట్లో మహిళలను నియమించుకోవద్దని ఫోర్డ్ కంపెనీలో కఠిన నిబంధన ఉంది. అయితే, అసలు మీకు మహిళలకు అవకాశం ఇవ్వకపోతే మీ కంపెనీలో మహిళా ఇంజినీర్లు ఎలా ఉంటారు? అని ఇంటర్వ్యూలో హెచ్‌ఆరు ప్రశ్నించారు దమయంతి. ఆ వైద్యమే నిబంధనను తొలగించేలా వేసింది. అలా 1967లో యునైటెడ్ స్టేట్స్‌లోని ఫోర్డ్ మోటార్స్‌లో తన కెరియర్ మొదలు పెట్టారు దమయంతి.

# పదార్థాలతో పిల్లలు



చిన్నారులు ఆడినా పాడినా అందమే.న ఆఖరికి అల్లరి చేసినా ఆహ్లాదమే. ఎందుకంటే అది కపటం తెలియని పసితనం. చిలిపి చేష్టల సిసింద్రీల్లో మోసాలూ ద్వేషాలూ ఉండవు. ముద్దు ముద్దు ఆటలతో మరిపెం కలిగిస్తారు. పదార్థాలతో పిల్లల్ని రూపొందించాం. చూసి ఆనందించండి.

# మహాభారతము

వృషపర్వుడు రాక్షసరాజు. ఆయన వద్ద పురోహితుడు శుక్రాచార్యుడు. రాకుమార్తె శర్మిష్ఠ, శుక్రాచార్యుని కుమార్తె దేవయాని. ఒక రోజు కొందరు చెలికత్తెలతో కలిసి శర్మిష్ఠ, దేవయాని వనవిహారానికి వెళ్లి ఒక కొలనులో స్నానం చేస్తుండగా పెద్ద సుడిగాలి వచ్చి వారి వస్త్రాలన్నీ చిందర వందరగా ఎగిసి పడ్డాయి. వారంతా నీళ్లలో నుండి త్వరత్వరగా బయటికి వచ్చి ఎవరికి ఏ వస్త్రం దొరికితే దాన్ని ధరించారు. రాజకుమారి శర్మిష్ఠ దేవయాని దుస్తుల్ని ధరించింది. రాకుమారి శర్మిష్ఠ వస్త్రాలే. వాటిని ధరించటానికి ఇష్టపడని దేవయాని శర్మిష్ఠతో 'నేను బ్రాహ్మణ కన్యను, నీకు పూజ్యురాలను. నీవు కట్టిన మలిన వస్త్రాన్ని నేను కట్టుకోను అనింది. శర్మిష్ఠ కోపంతో, నా తండ్రి రాజు, నీ తండ్రి నా తండ్రిని ఆశ్రయించి బ్రతుకుతున్నాడు, అని అంటూ దేవయానిని ప్రక్కన ఉన్న పాడుబడిన బావిలోకి తీసి వెళ్లింది. వేటకై వచ్చిన యయాతి దేవయానిని బావిలో నుంచి తీసి రక్షించి వెళ్లి పోయాడు. దేవయాని పట్టణంలోకి పోవటానికి ఇష్టపడక అక్కడే కూర్చొన్నది. విషయాన్నంతా తెలుసుకొని శుక్రాచార్యుడు వచ్చి, గొప్ప యజ్ఞాలు చేసిన వారికన్నా కోపం లేనివాడే ఉత్తముడు శర్మిష్ఠపై కోప్పడక ఇంటికి వెళదాం రా' అన్నాడు. వృషపర్వుడు వచ్చి దేవయానితో, ' నీ కోరికేమో చెప్పు, నెరవేరుస్తాను, అన్నాడు దేవయానితో శర్మిష్ఠతో కలిసి వేయి మంది దాసీలు కావాలని దేవయాని కోరింది. శర్మిష్ఠ ఆమెకు దాసి అయింది. (పుటలు 40-43-ఆదిపర్వము) శ్రీ మదాంధ్ర మహాభారతం రామకృష్ణ మఠం.



వ్యాస భగవానుడు ఏ గొప్ప సత్యాన్ని, నీతిని నేర్పుతున్నాడో గమనించారా? కులాన్ని గూర్చి అహంకరించరాదు, హోదాను బట్టి విర్ర వీగరాదు, యజ్ఞ యాగాదులను చేయుటకన్నా కోపాల్ని వదలటం శ్రేష్ఠం. ఏ కులస్థులైనా, ఎంత అధికారమున్న వారైన కర్మఫలితాన్ని అనుభవించక తప్పదు. పిల్లలు తప్పువారిని సమర్థించక వృషపర్వుని వలె, శుక్రాచార్యుని వలె వారికి తగిన విధంగా బుద్ధి చెప్పి సరిదిద్దాలి. ఇలాంటి వందల కథలను మనకు అందిస్తుంది మహాభారతం.

- రాచమడుగు శ్రీనివాసులు

ఆధ్యాత్మికం

# శీతగాలుల నుంచి చర్మానికి రక్షణ

ముఖానికి క్రీములెన్ని రాసినా... చలిగాలుల ప్రభావం నుంచి తప్పించుకోవడం కష్టమే. దీంతో ముఖం పొడిబారుతుంది. శీతగాలుల నుంచి చర్మాన్ని రక్షించాలంటే... క్లెన్సింగ్‌తో రోజును మొదలుపెట్టాలి.



అయితే చర్మంలోని సహజనూనెలు దూరమవ్వకుండా క్రీమ్. లేదా నూనె ఆధారిత క్లెన్సర్ను ఎంచుకోవాలి. చర్మంలోని మృతకణాలను ఎప్పటికప్పుడు తొలగిస్తేనే చర్మం కాంతివంతం ఉంటుంది. కానీ ఈ కాలం చర్మం సున్నితంగా మారుతుంది. కాబట్టి, మైల్డ్ ఎక్స్‌ఫోలియేటర్లో వారానికి రెండుసార్లు శుభ్రపరచాలి.

**టోనర్‌గా..** అల్కహాల్ ఫ్రీ టోనర్ను ఎంచుకోవాలి. ఈ సీజన్లో గ్లిజరిన్, గులాబీనీరు, కలబంద ఉన్న టోనర్ ఏదైనా మంచిదే. ఇది చర్మాన్ని తాజాగా, తేమగా, మృదువుగా మారుస్తుంది.చర్మరంధ్రాలను శుభ్రపరిచి దద్దుర్లు, పొడారడం వంటి సమస్యలకు చెక్ పెడుతుంది.

**మాయిశ్చరైజర్....** సెరమైడ్స్, షియాబటర్ లేదా కొవ్వు ఆమ్లాలు ఉన్న మాయిశ్చరైజర్ ఎంచుకోవాలి. క్రీమ్ ఆధారితమైనదైతే మరీ మంచిది. ఆపై సన్‌స్క్రీన్ తప్పనిసరి. ఇది ఎండ నుంచి హాని కలగకుండా నిరోధిస్తూనే ముందస్తు వృద్ధా ప్యఛాయల ను దరిచేర నీయదు. ఎస్పీఎఫ్30 లేదా అంతకంటే ఎక్కువ ఉన్న బ్రాడ్‌స్పెక్ట్రమ్ సన్ స్క్రీన్ను ఎంచుకోవాలి.

**ఆరోగ్యంగా...** చర్మ ఆరోగ్యానికి పైపై పూతలే చాలవు. లోపలినుంచీ పోషణ కావాలి. అందుకే తగినంత నీరు తప్పనిసరి. హెర్బల్టీలతో చర్మంపై ముడతలు, గీతలు రాకుండా ఉంటాయి. రాత్రుళ్లూ ముఖాన్ని మృదువైన క్లెన్సర్తో శుభ్రపరుచు కోవాలి. ఆపై కలబందలో విటమిన్ ఈ బాదంనూనె కలిపిన మిశ్రమాన్ని రాయడం తప్పనిసరి. ఇది పొడిబారే ప్రభావాన్ని తగ్గించి ఉదయానికి ముఖాన్ని తాజాగా మారుస్తుంది.

# పాత్రల్ని మెరిపిద్దామిలా..

ఉదయాన్నే ఓ పక్క వంట, ఇంకోపక్క పిల్లలను రెడీ చేస్తుంటాం. రెండూ ఏకకాలంలో చేయడంతో ఒక్కోసారి పాలు, అన్నం, కూరలు అడ ుగంటడం, మాడిపోవడం వంటివి తరచూ జరుగుతాయి. వీటిని మామూలుగా వదిలించాలంటే కష్టమే.కానీ ఈ చిట్కాలను ఉపయోగిస్తే సులభంగా కొత్తవాటిలా మెరిపించవచ్చు. పాత్రలో మాడు ఉన్నంత వరకు నీటిని నింపి, పావు కప్పు వెనిగర్ కలపాలి. తర్వాత స్టౌ మీద పెట్టి మీడియం మంటపై మరిగించాలి. ఇలా మరుగుతున్నప్పుడు పాత్రకు పట్టి ఉన్న ఆహారపదార్థాలు, మొడిమరకలు నెమ్మదిగా పాత్ర నుంచి వేరవుతాయి. తర్వాత స్క్రబ్బర్ లేదా పీచుతో శుభ్రం చేస్తే సులభంగా తొలగిపోతాయి. నిమ్మకాయలను ముక్కలుగా కోసి పాత్రని సగం నీటితో నింపి, మరిగించి పీచుతో శుభ్రం చేయాలి. నిమ్మలో ఉండే యాసిడ్ గుణాలు పాత్రకు అంటుకున్న మొండి మరకలు, వాసనను తొలగిస్తాయి. పాత్రలో నీటిని నింపి తగినంత బేకింగ్ సోడా వేసి పదినిమిషాలు మరిగించాలి. లేదా బేకింగ్ సోడాలో వెనిగర్‌ను కలిపి పేస్టులా తయారు చేసి, ఈ మిశ్రమంతో పాత్రలను శుభ్రపరిచినా మంచిదే. . మాడు మరకలను వదిలించడానికి మరకలున్న పాత్రలో ఉల్లితొక్కలను నీటిలో వేసి పావుగంట వేడిచేయాలి. తర్వాత రోజూ ఉపయోగించే సబ్బుతో శుభ్రపరిస్తే సిరి. కొత్తవాటిలా మెరుస్తాయి.

27-1pg10.qxd:27-1pg10.qxd 1/1/02 6:37 AM Page 1



## మహిళల వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో..
# స్మృతి, దీప్తికి చోటు



**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మహిళల వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్-2024 జట్టులో ఇద్దరు భారత ప్లేయర్లకు చోటు దక్కింది. గతేడాది అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న భారత మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన, స్పిన్ ఆల్ రౌండర్ దీప్తి శర్మ ఈ టీమ్‌లో స్థానం సంపాదించించారు. కాగా స్మృతి 2024లో 13 వన్డేలు ఆడి 747 పరుగులు చేసింది. తద్వారా అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా నిలిచింది. ఇక 2024లో 13 వన్డే లాడిన దీప్తి శర్మ 186 పరుగులు చేయడంతో పాటు, 24 వికెట్లు పడగొట్టి ఈ జట్టులో చోటు దక్కించుకుంది. ఈ జట్టుకు దక్షిణాఫ్రికా స్టార్ లౌరా వాల్వర్ట్ సారథిగా ఎంపికైంది. మరోవైపు ఇంగ్లండ్ నుంచి అమీ జోన్స్, సోఫీ ఎకెల్‌స్టోన్, కేట్ క్రాస్ రూపంలో ముగ్గురు ప్లేయర్లు, ఆస్ట్రేలియా నుంచి ఆష్లే గార్డనర్, అనాబెల్ సథర్లాండ్ చోటు దక్కించుకున్నారు. సఫారీ ప్లేయర్ మరీనే కాప్‌తో పాటు, శ్రీలంక నుంచి చమరి ఆటపట్టు, వెస్టిండీస్ ప్లేయర్ హేలీ మాథ్యూస్ కూడా ఈ టీముకు ఎంపికయ్యారు. దీంతో ఐసీసీ మహిళల వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్-2024లో స్మృతి మంధాన, లారా వాల్వర్ట్ (కెప్టెన్), చమరి ఆటపట్టు, హేలీ మాథ్యూస్, మరీనే కాప్, ఆష్లే గార్డనర్, అనాబెల్ సథర్లాండ్, అమీ జోన్స్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, సోఫీ ఎక్లిస్టోన్, కేట్ క్రాస్ ఉన్నారు.

## ఛాంపియన్‌గా అమెరికా అమ్మాయి
### వరల్డ్ నంబర్ 1 సబలెంకపై గెలుపు




**ఢిల్లీ:** ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నమెంట్-2025 ఛాంపియన్‌గా మాడిసన్ కీస్ అవతరించింది. బెలారస్ టెన్నిస్ స్టార్ ప్రపంచ నెంబర్ 1 సబలెంకకు షాక్ తగిలింది. మెల్‌బోర్న్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్ పోరులో చివరకు ఆమె ఓడింది. టైటిల్ పోరులో సబలెంకను ఢీ కొట్టిన అమెరికా అమ్మాయి కీస్ ఛాంపియన్‌గా నిలిచింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో 6-3, 2-6, 7-5 తేడాతో సబలెంకను కీస్ మట్టికరిపించి తన కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించింది. పదేళ్ల క్రితం 19 ఏళ్ల ప్రాయంలో ఆస్ట్రేలియన్ ఓపెన్‌లోనే మాడిసన్ కీస్ తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెమీ ఫైనల్‌కు చేరుకొని వెలుగులోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్ల తర్వాత అదే ఆస్ట్రేలియన్ ఓపెన్ లో ఆమె తన గ్రాండ్‌స్లామ్ టైటిల్ కలను నెరవేర్చుకుంది. 19వ సీడ్‌గా ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్లో బరిలోకి దిగిన ప్రపంచ 14వ ర్యాంకర్ మాడిసన్ కీస్ అందరి అంచనాలను తారుమారు చేసి చివరకు తొలి సారి చాంపియన్ సాధించింది. గత రెండేళ్లు ఈ టోర్నీలో విజేతగా నిలిచి, ఆస్ట్రేలియన్ ఓపెన్ సన్నాహకంగా జరిగిన బ్రిస్బేన్ ఓపెన్ టోర్నీలో టైటిల్ నెగ్గి జోరు మీదున్న బెలారస్ స్టార్, ప్రపంచ నంబర్ వన్, టాప్ సీడ్ సబలెంకాను ఓడించిన కీస్ కెరీర్లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను దక్కించుకుంది. విజేతగా నిలిచిన మాడిసన్ కీసుకు 35 లక్షల ఆస్ట్రేలియన్ డాలర్లు (భారత్ కరెన్సీలో 19 కోట్ల 3 లక్షల రూపాయలు), రన్నరప్ సబలెంకాకు 19 లక్షల ఆస్ట్రేలియన్ డాలర్లు ( 10 కోట్ల 33 లక్షల పాయల) ప్రైజ్ మనీగా లభించాయి. టైటిల్ గెలిచేక్రమంలో కీస్ ముగ్గురు గ్రాం డ్స్లామ్ చాంపియన్లు (రిబా కినా, స్వియాటెక్, సబలెంకా) ఓడించడం విశేషం.

## ఐ లీగ్‌లో ఒడిదుడుకుల్లో శ్రీనిధి

**ఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక ఐ లీగ్‌లో శ్రీనిధి దక్కన్ ఎఫ్‌సీ ఒడిదొడుకుల పయనం కొనసాగుతున్నది. బెంగుళూరులో జరిగిన మ్యాచ్‌లో శ్రీనిధి ఎఫ్‌సీ 01తో స్పోర్టింగ్ క్లబ్ బెంగళూరు చేతిలో ఓటమిపాలైంది. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో బెంగళూరు తరఫున అసిఫ్ (34ని) ఏకైక గోల్ చేశాడు.
ఈ మ్యాచ్ కోసం శ్రీనిధి ఎఫ్‌సీ 3 మార్పులు చేసినా లాభం లేకపోయింది. లీగ్‌లో ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లాడిన శ్రీనిధి జట్టు 11 పాయింట్లతో 9వ స్థానంలో కొనసాగుతున్నది.

## తెలంగాణ స్కేటర్ ప్రణవ్‌కు స్వర్ణం
### ఖేల్ ఇండియా వింటర్ గేమ్స్:



**ఢిల్లీ:** జమ్ము కశ్మీర్ వేదికగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో తెలంగాణ పతక జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. లడఖ్‌లో జరిగిన పురుషుల 500 మీటర్ల ఐస్ స్కేటింగ్‌లో తెలంగాణ యువ స్కేటర్ సూరపనేని ప్రణవ్ మాధవ్ పసిడి పతకంతో మెరిశాడు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో ప్రణవ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. రేసును 56.86 సెకన్లలో ముగించిన అతడు అగ్రస్థానంలో నిలువగా, సమ్రుద్ (1:00:31సె, కర్నాటక), సుమిత్ తప్కిర్ (1:00:58సె, మహారాష్ట్ర) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. టోర్నీలో ప్రస్తుతం రెండు స్వర్ణాలు దక్కించుకున్న తెలంగాణ టాప్‌లో కొనసాగుతున్నది. మరోవైపు పురుషుల ఐస్ హాకీలో ఉత్తరాఖండ్ 60తో హిమాచల్‌ప్రదేశ్‌పై విజయాలు సాధించాయి.

## మహిళల అండర్ 19 వరల్డ్ కప్:
# సూపర్ సిక్స్‌లో భారత్ మరో విజయం
### 8 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ ఓటమి

**ఢిల్లీ:** మహిళల అండర్-19, టీ20 వరల్డ్ కప్-2025లో భారత్ మరో విజయం సాధించింది. గ్రూప్ దశ మ్యాచ్‌లో అజేయంగా నిలిచిన టీమిండియా, సూపర్6లో రెండోవిజయం ఖాతాలో వేసుకుంది. బంగ్లాదేశ్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల త్రిష (31 బంతుల్లో 40 పరుగులు, 8 సిక్సర్లు) మరోసారి మెరుపు ఇన్నింగ్స్ ఆడి భారత్ గెలుపునకు గట్టి పునాది వేసింది. జి కమలిని 3 పరుగులు, సనికా ఛల్కే 11 పరుగులు (నాటౌట్), కెప్టెన్ నికీ ప్రసాద్ 5 (నాటౌట్) పరుగులు చేశారు. ఇక బంగ్లాదేశ్ బౌలర్లలో అనిస అక్తెర్ శోభా, హబిబా ఇస్లాం పింకీ తలో వికెట్ పడగొట్టారు. సూపర్ సిక్స్‌లో భారత్ తదుపరి స్కాట్లాండ్‌తో ఈ నెల 28న ఆడనుంది. కాగా సూపర్ సిక్స్‌లో భారత్ గ్రూప్ 1లో ఉంది. ఈ గ్రూప్‌లో భారత్ రెండు





నష్టానికి 64 పరుగులు మాత్రమే చేసింది. బంగ్లా ఇన్నింగ్స్‌లో కేవలం ఇద్దరు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. కెప్టెన్ సుమయ్యా అక్తెర్ 21 పరుగులతో నాటౌట్, జన్నతుల్ మోకా 14 పరుగులు చేశారు. భారత బౌలర్లందరూ చాలా పొదుపుగా బౌల్ చేశారు. వైష్ణవీ శర్మ 3, షబ్నమ్ షకీల్, విజే జోషిత్, గొంగడి త్రిష తలో వికెట్ పడగొట్టారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్ 7.1 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. ఓపెనర్ గొంగడి మ్యాచ్‌లు ఆడి రెండిటిలోనూ విజయాలు సాధించింది. గ్రూప్ 1లో భారత్‌తో పాటు, ఆస్ట్రేలియా, శ్రీలంక, బంగ్లాదేశ్, స్కాట్లాండ్, వెస్టిండీస్ జట్లు ఉన్నాయి. ఈ గ్రూప్‌లో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతుంది. ఇక గ్రూప్2లో సౌతాఫ్రికా, ఇంగ్లండ్, నైజీరియా, యూఎస్ఏ, న్యూజిలాండ్, ఐర్లాండ్ జట్లు ఉన్నాయి. ఈ గ్రూప్‌లో సౌతాఫ్రికా టాపర్‌గా కొనసాగుతుంది. ఇదిలా ఉంటే, గ్రూప్1లో భాగంగా ఆదివారం నాడు జరగాల్సి న మరో మ్యాచ్ (శ్రీలంక, స్కాట్లాండ్) వర్షం కారణంగా రద్దైంది.

# భారత్ రెజ్లర్లకు షాక్!
### ఇలా అయితే మళ్లీ సస్పెన్షన్ వేటు..
## యుడబ్ల్యుడబ్ల్యు వార్నింగ్

**ఢిల్లీ:** రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ)కు వరల్డ్ రెజ్లింగ్ (యుడబ్ల్యుడబ్ల్యు) సమాఖ్య పాలక మండలి వార్నింగ్ ఇచ్చింది. సమాఖ్య వ్యవహారాల్లో రాజకీయ జోక్యాన్ని త్వరగా ముగించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. లేదంటే మళ్లీ సస్పెన్షన్ వేటు విధించాల్సి వస్తుందని పేర్కొంది. డబ్ల్యూఎఫ్ఐ స్వయం ప్రతిపత్తితో పని చేయాలని వెల్లడించింది. ఈ మేరకు యూడబ్ల్యూడబ్ల్యూ ప్రెసిడెంట్ నేనాద్ లాలోవిక్, డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు సంజయ్ సింగ్‌కు ఒక లేఖ రాశారు. "భారత రెజ్లింగ్ అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిథ్యం వహించే విషయమై మాకు సరైన విధానం కావాలి. జాతీయ సమాఖ్యల కోసం పబ్లిక్ గ్రాంట్స్ ను వినియోగించే విషయమై మినహా, సమాఖ్య వ్యవహారాల్లోని అంతర్గత విషయాల్లో పబ్లిక్ లేదా పొలిటికల్ అథారిటీస్ జోక్యాన్ని యూడబ్ల్యూడబ్ల్యూ అంగీకరించదు. యూడబ్ల్యూడబ్ల్యూ రాజ్యంగంలోని 6.3 ఆర్టికల్ స్వయంప్రతిపత్తి వ్యవస్థ, స్వేచ్ఛను ఇచ్చింది. అది కచ్చితంగా ఫెడరేషన్స్ లోని ప్రతిఒక్కరూ పాటించాలి.
కాబట్టి పూర్తి స్వయం ప్రతిపత్తితో పనిచేయలేకపోతే, గతంలో విధించిన సస్పెన్షన్‌ను మళ్లీ విధించాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది." అని లాలోవిక్ లేఖలో పేర్కొన్నారు. ఒకవేళ యూడబ్ల్యూడబ్ల్యూ రాజకీయ జోక్యం కారణంగా డబ్ల్యూఎఫ్ఐని సస్పెండ్ చేస్తే భారత రెజ్లర్లు భవిష్యత్ లో అంతర్జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొనే అర్హతను కోల్పోతారు. "ఇప్పటికే నేషనల్ క్యాంప్స్‌ను సస్పెన్షన్ కారణంగా హోల్డ్‌లో ఉంచారు. కాబట్టి మంత్రిత్వ ఖాఖ ఈ సస్పెన్షన్ సమస్యకు ముగింపు పలకపోతే, డబ్ల్యూఎఫ్ఐపై వేటు పడుతుంది. దీని వల్ల క్రీడా వ్యవస్థకు, దేశంలోని రెజ్లర్లకు భారీ నష్టం కలుగుతుంది." అని డబ్లఎఫ్ఐకి చెందిన ఓ ప్రతినిధి అన్నారు. కాగా 2023 ఆగస్టులో భారత రెజ్లింగ్ సమాఖ్య సభ్యత్వాన్ని వరల్డ్ రెజ్లింగ్ నిరవధికంగా సస్పెండ్ చేసింది. అప్పటి డబ్ల్యూఐ చీఫ్ బ్రిజ్ భూషణ్‌పై మహిళా రెజ్లర్లు అత్యాచార ఆరోపణలతో పాటు, ఆందోళన బాట పట్టడంతో నిర్ణీత గడువులోపు ఎన్నికలు నిర్వహించలేకపోయారు.
ఈ వ్యవహారం రాజకీయంగానూ పెద్ద ఎత్తున దుమారం రేపింది. ఈ విషయంలో కేంద్ర క్రీడా శాఖ కూడా జోక్యం చేసుకుంది. దీంతో భారత రెజ్లింగ్ సమాఖ్యను యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ సస్పెండ్ చేసింది. ఆ తర్వాత గతేడాది ఈ సస్పెండ్‌ను యుడబ్ల్యూడబ్ల్యూ ఎత్తివేసింది. కానీ సమాఖ్య వ్యవహారాల్లో రాజకీయ జోక్యం ఇంకా కొనసాగుతోందని, తొందరగా దీనికి ముగింపు పలకాలని, లేదంటే సస్పెన్షన్ వేటు తప్పదంటూ యుడబ్ల్యూడబ్ల్యూ తాజాగా మరోసారి హెచ్చరించింది.

# రియల్ ఎస్టేట్‌లో మహిళలే ఎక్కువ!

**ముంబై, జనవరి 26:** భారత దేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం లాభాలబాటలో పయనిస్తుంది. అయితే ఈ రంగంలో రాణించాలంటే చదువు కంటే ఎక్కువగా తెలివితేటలు ఉండాలి. రియల్ ఎస్టేట్ అనగానే ముఖ్యంగా పురుషులే ఈ వ్యాపారానికి అర్హులు అనుకుంటుంటారు. కానీ భారతదేశంలో రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేసే ఆడవాళ్ల సంఖ్య ఎంతో తెలిస్తే మీరు షాక్ అవుతుంది. భారతదేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. అయితే ఈ రంగంలో మహిళలు 1.2శాతం మాత్రమే రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. మహిళల తక్కువ ప్రాతినిథ్యం అన్ని స్థాయిల్లో సమానమైన వేతనాలు లేని సమస్య రియల్ ఎస్టేట్ రంగంలో ఎదురయ్యే అత్యంత పెద్దసవాళ్లలో ఒకటిగా పేర్కొంది. ఒక పెద్దఉద్యోగ అవకాశాన్ని కల్పించే రంగం అయినప్పటికీ, మహిళల కోసం అత్యంత సరిహద్దులు ఉన్న రంగంగా రియల్ ఎస్టేట్ అంగీకరించింది. లింగ వివక్షతను పరిష్కరించడం వల్ల పెద్ద ఆర్థిక ప్రయోజనాలను పొందవచ్చని తెలిపింది. ఇది ప్రొడెక్టివిటీని, 7మిలియన్ మాత్రమేఉన్నారు. దీనివల్ల మహిళా శ్రమ వ్యవస్థలో పాల్గొనే రేటు 25.1 శాతం మాత్రమే ఉన్నట్లు రిపోర్టులో వెల్లడించింది. మహిళల కోసం ప్రత్యేకమైన స్కిల్స్ అభివృద్ధి, శిక్షణ కార్య క్రమాలను ఏర్పాటు చేయాల్సిన అవసరముందని రిపోర్టు సూచించింది. అలాగే సాంకేతికతలో సమగ్రత, నాయకత్వపాత్రలపై మహిళలకు అవకాశాలు కల్పించడం ఈమార్పు సాధించడంలో కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొంది.



ఎక్కువ చొరవ తీసుకోవాల్సిన రంగంగా నిలుస్తోంది. భారత రియల్ ఎస్టేట్ రంగంలో పనిచే 7.1కోట్ల కార్మికుల్లో కేవలం 70లక్షల మంది మహిళలు మాత్రమేఉన్నారని తాజాగా ఓరిపోర్టు వెల్లడించింది. మ్యాక్స్ ఎస్టేట్స్, ఇన్ టాండమ్ గ్లోబల్ కన్సల్టింగ్ కాంక్రీట్ చేంజ్ మెరుగైన వేతన సమానత్వం, మహిళల సమానతను రియల్‌ఎస్టేట్‌లో చేర్చడం అనే రిపోర్టును రిలీజ్ చేసింది. ఈ నివేదికలో రియల్ ఎస్టేట్ రంగం ఇంకా సమానత్వాన్ని సాధించడంలో చాలా దూరం ఉందని సూచించింది. అయితే ఈ నివేదిక తెలిపిన వివరాల ప్రకారం భారతదేశ జనాభాలో మహిళలు 48.5 శాతం ఉండగా, అందులో సుమారు ఆవిష్కరణను లాభాదాయకతను పెంచుతుందని నివేదిక పేర్కొంది. ఇక రియల్ ఎస్టేట్ రంగం కీలకమైన సవాళ్లను కూడా ఎదుర్కొంటుంది. ప్రత్యేకంగా లింగ వివక్షత సంబంధిత సమస్యలతో పాటు ఈ రంగంలో సుమారు 71 మిలియన్ కార్మికులు పని చేస్తున్నప్పటికీ వాటిలో కేవలం

# కాఫీ ఎగుమతులు హైజంప్

**న్యూఢిల్లీ, జనవరి 26:** వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, భారతదేశం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఏడో అతి పెద్ద కాఫీ ఉత్పత్తిదారుగా ఉంది. దీని ఎగుమతులు 2024 ఆర్థిక సంవత్సరంలో 1.29 బిలియన్‌డాలర్లకు చేరుకున్నాయి. 2020-21లో జరిగిన 719.42 మిలియన్ల డాలర్లతో పోల్చితే ఇవి దాదాపు రెట్టింపు అయ్యాయి. మన కాఫీఉత్పత్తిలో దాదాపు మూడు వంతులు అరబికా, రోబస్టాబీన్స్ ఉంటున్నాయి. ఇవి కాల్చని బీన్స్‌గా ఎగుమతి అవుతాయి. అయితే కాల్చిన, తక్షణ కాఫీ తదితర రైతులకు అవగాహన కల్పించ దానికి ప్రభుత్వం చర్యలు తీసుకుం టోంది. సాంప్రదాయేతర ప్రాంతాలలో సాగును విస్తరించడం, సాగును ప్రోత్సహించడం వంటి విషయాల్లో చాలా కీలకంగా వ్యవహరిస్తోంది. అరకు లోయలో పెరిగిన కాఫీ ఉత్పత్తి దీని ప్రధాన విజయంగా చెప్పుకోవచ్చు. అక్కడ కాఫీ బోర్డు, ఇంటిగ్రేటెట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ (ఐటీడీఏ) సహకారంతో 1.50 లక్షల గిరిజన కుటుంబాలు కాఫీఉత్పత్తిని 20శాతం పెంచాయి. అంతర్జాతీయంగా కాఫీ ఎగుమతులను



విలువ ఆధారిత ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. మన దేశంలో కాఫీ వినియోగం క్రమంగా పెరుగుతోంది. 2012 లో 84 వేల టన్నులు ఉండగా, అది 2023 నాటికి 91 వేల టన్నులకు చేరింది. అలాగే కాఫీని ఉత్పత్తి చేసేరాష్ట్రాల్లో కర్ణాటక ముందంజలో నిలిచింది. అక్కడ 2022-23లో 248.020 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి జరిగింది. ఆ తర్వాతి స్థానాల్లో కేరళ, తమిళనాడు నిలిచాయి. ఇంటిగ్రేటెడ్ కాఫీడెవలప్మెంట్ ప్రాజెక్టు (ఐసీడీపీ) ద్వారా కాఫీ సాగు విస్తరణకు, దిగుబడి పెంచడానికి, ప్రోత్సహించడానికి ప్రభు త్వం వివిధ రకాల చర్యలు తీసుకుంటోంది. అమెరికా, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షి ణ కొరియా, ఫిన్ లాండ్ తదితర దేశాలపై వ్యాపారానికి వీలుగా కొన్ని రాయితీలు కల్పిస్తోంది. మన రాష్ట్రంలో అరకు కాఫీకి ఎంతో ప్రత్యే కత ఉంది. అరకు లోయలోనే గిరిజ నులు దీన్ని సాగు చేస్తారు. 2018లో పారిస్ లో జరిగిన పోటీలో అరకు కాఫీకి బంగారు పతకం దక్కింది. దీనికి ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా గుర్తింపు వచ్చింది. అరకు కాఫీని రుచి చాలా అద్భు తంగా ఉంటుంది.

## వాణిజ్యం

# గోల్డ్ లోన్‌లో మెలకువలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** బంగారం నగలు మాత్రమే కాదు, ఎంతో ఉపయోగపడే ఆస్తి కూడా. కష్ట సమయాల్లో డబ్బు అవసరమైనప్పుడు బంగారాన్ని పెట్టుబడిగా ఉపయోగించవచ్చు. సాధారణంగా గోల్డ్ లోన్ అని పిలువబడే బంగారం పెట్టుబడి చాలా మందికి ఆర్థిక అవసరాలను తీరుస్తుంటుంది. గోల్డ్ లోన్ ద్వారా ఎవరైనా వారి బంగారాన్ని తాకట్టు పెట్టి డబ్బు ఏర్పాటు చేసుకోవచ్చు. మీరు కూడా కొన్ని కారణాల వల్ల గోల్డ్ లోన్ తీసుకోవాలనుకుంటున్నట్లయితే ముందుగా కొన్ని విషయాలు తెలుసుకోవాలి. ఆత్రుతతో లేదా తొందరలో గోల్డ్ లోన్ తీసుకోవడం వల్ల మీకు ఇబ్బందులు ఎదురవవచ్చు. గోల్డ్ లోన్ తీసుకునేటప్పుడు ఎలాంటి విషయాలు గుర్తుంచుకోవాలో తెలుసా.. గోల్డ్ లోన్ తీసుకునే ముందు మీ అవసరాలను ఒకసారి పరిగణించండి. కష్ట సమయాల్లో మాత్రమే గోల్డ్ లోన్ తీసుకోండి. బట్టలు, కారు లేదా ప్రయాణం వంటి మీ చిన్న చిన్న అవసరాల కోసం గోల్డ్ లోన్ తీసుకోకండి. అంతే కాకుండా, మీరు డబ్బు చెల్లించిన తర్వాత మీ బంగారాన్ని తిరిగి సొంతం చేసుకునేటట్టు చూసుకోండి. వడ్డీకి సంబంధించి ప్రతినెల లేదా 3 నెలల లేదా ఏడాదికి ఎంత కట్టాలో తెలుకోవడం మంచిది. ప్రభుత్వ బ్యాంకులు, నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌లు, ప్రయివేట్ బ్యాంకులు అందించే గోల్డ్ లోన్‌లపై వివిధ ప్రదేశాలలో బంగారు రుణాల వడ్డీ రేట్లు తెలుసుకోండి. బంగారు రుణాలు సాధారణంగా బ్యాంకులలో తక్కువ వడ్డీ రేట్లకు లభిస్తాయి. ఎన్‌బిఎఫ్‌సిలో ఎక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇస్తుంటారు. ఇలాంటి పరిస్థితిలో రుణం తీసుకునే ముందు అన్ని ప్రదేశాల నుండి వడ్డీరేట్లను చెక్ చేయండి. ఇంకా బ్యాంక్ లేదా ఎన్‌బిఎఫ్‌సిలో ఏది బెస్ట్ అని తెలివిగా సలెక్ట్ చేసుకోండి. గోల్డ్ లోన్ తీసుకునే ముందు మీరు లోన్ తిరిగి చెల్లించలేకపోతే మీ బంగారాన్ని బ్యాంక్ అధికారులు ఏం చేస్తారో తెలుసు కోండి. సాధారణంగా



గోల్డ్ లోన్ రీపేమెంట్ వ్యవధి 3 నెలల నుండి 3 సంవత్సరాల వరకు ఉంటుంది. అందుకే బంగారంని వృధాగా పెట్టుబడి పెట్టడం కాకుండా మీరు మీ ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా లోన్ రీపేమెంట్ సెలెక్ట్ చేసుకోవచ్చు. అయితే సాధారణంగా కొన్ని బ్యాంకులు మీరు తీసుకున్న గోల్డ్ లోన్ తిరిగి టైంకి చెల్లించకపోతే బ్యాంకులు మీకు లోన్ రికవరీకి ముందస్తు నోటీసులు జారీ చేయవచ్చు ఒకవేళ గోల్డ్ లోన్ పూర్తిగా చెల్లించకపోతే, ఈ తాకట్టు పెట్టిన బంగారంని వేలం వేసి డబ్బు రికవరీ చేసేందుకు చర్యలు తీసుకోవచ్చు.

# ఫండ్స్‌లో రకాలెన్నో..

**ముంబై, జనవరి 26:** స్టాక్ మార్కెట్‌లో నేరుగా పెట్టుబడి పెట్టడానికి అనుభవం లేనివారు వీటిలో డబ్బులను ఇన్వెస్ట్ చేయవచ్చు. లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ అనే మూడు రకాల మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టవచ్చు. వీటి మధ్య తేడాలు, ఇతర అంశాలను తెలుసుకుందాం. సాధారణంగా ఒక కంపెనీ విలువను స్టాక్ మార్కెట్ నిర్ణయిస్తుంది. దాని ఆధారంగా స్టాక్ మార్కెట్‌లో లిస్టు చేసిన కంపెనీలను లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ లుగా నిర్ణయిస్తారు. **లార్జ్ క్యాప్ ఫండ్స్** మార్కెట్ విలువ ఆధారంగా స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేసిన టాప్ 100 కంపెనీలను లార్జ్ క్యాప్ కంపెనీలుగా నిర్ణయిస్తారు. వీటిలోని స్టాక్‌లను కొనుగోలు చేసే మ్యూచువల్ ఫండ్స్‌ను లార్జ్ క్యాప్ ఫండ్స్ అని పిలుస్తారు. బ్లూచిప్ స్టాక్స్ అని పిలిచే ఈ ఫండ్స్ మంచి ట్రాక్ రికార్డు కలిగి ఉంటాయి వీటి మార్కెట్ విలువ సుమారు రూ.20 వేల కోట్లకు పైగా ఉంటుంది. **మిడ్ క్యాప్ ఫండ్స్** మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుని టాప్ 100 నుంచి 250 కంపెనీలను మిడ్ క్యాప్ కంపెనీలు అంటారు. వీటిలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్స్‌ను మిడ్ క్యాప్ ఫండ్స్ అంటారు. అయితే లార్జ్ క్యాప్ కన్నా వీటిలో పెట్టుబడులకు కొంచెం రిస్కు ఎక్కువే. **స్మాల్ క్యాప్ ఫండ్స్** మార్కెట్ విలువ ఆధారంగా 251వ నంబర్ నుంచి మిగిలిన కంపెనీలను స్మాల్ క్యాప్ కంపెనీలు అంటారు. వీటి స్టాక్‌లను కొనుగోలు చేసే మ్యూచువల్ ఫండ్స్‌ను స్మాల్ క్యాప్ ఫండ్స్ అంటారు. వీటి మార్కెట్ విలువ రూ.5 వేల కోట్ల లోపు ఉంటుంది. ఈ కంపెనీలకు పెద్దగా ట్రాక్ రికార్డు ఉండదు.

# రికార్డు స్థాయిలో స్మార్ట్‌ఫోన్ల ఎక్స్‌పోర్ట్

**న్యూఢిల్లీ, జనవరి 26:** వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీఓ) అంతర్జాతీయ వాణిజ్య వర్గీకరణ కోసం ఉపయోగించే హార్మోనైజ్డ్ సిస్టమ్ (హెచ్ఎస్) కోడ్‌ల ప్రకారం స్మార్ట్‌ఫోన్‌లు భారతదేశానికి సంబంధించిన రెండో అతిపెద్ద ఎగుమతి వర్గంగా మారిందని పేర్కొన్నాయి. ఆటోమోటివ్ డీజిల్ ఇంధన ఎగుమతులను సవాలు చేస్తూ ఈ విభాగం ఇప్పుడు అగ్రస్థానం కోసం పోటీ పడుతున్నట్లు విశ్లేషించింది. 2025 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-నవంబర్ కాలంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 13.1 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయని హెచ్ఎస్ కోడ్ ఆధారిత ఎగుమతి వర్గాలలో రెండవ స్థానాన్ని పొందిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా వెల్లడించింది. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులలో 8.9 బిలియన్ల డాలర్ల కంటే 46 శాతం పెరుగుదలను సూచిస్తుందని విశ్లేషించింది 2024 ఆర్థిక సంవత్సరంలో స్మార్ట్‌ఫోన్‌లు ఏప్రిల్‌నవంబర్ కాలంలో నాలుగో స్థానంలో ఉన్నాయి. కానీ ఇప్పుడు రెండు స్థానాలు ఎగబాకి రెండోస్థానానికి చేరుకున్నాయి. ఆపిల్ కంపెనీకు చెందిన ఐఫోన్ ఎగుమతుల్లో మూడింట రెండు వంతుల వాటాను కలిగి ఉంది.



ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎల్ఐ స్కీమ్ కారణంగానే ఇది సాధ్యమైందని నిపుణుల చెబుతున్నారు. ఆటోమోటివ్ డీజిల్ ఇంధనం భారతదేశం యొక్క అగ్ర ఎగుమతిగా ఉంది. ఏప్రిల్-నవంబర్ 2024 ఆర్థిక సంవత్సరంలో స్మార్ట్‌ఫోన్ల కంటే 10బిలియన్ల డాలర్లు ఉంది. అయితే 2025 ఆర్థిక సంవత్సరంలో ఈ అంతరం సంబంధిత కాలానికి కేవలం 400 మిలియన్ల డాలర్లకు తగ్గింది. 2019 ఆర్థిక సంవత్సరం నుంచి భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు చెప్పుకోదగిన వృద్ధిని సాధించాయి. అప్పట్లో 1.6 బిలియన్ల డాలర్లతో హెచ్ఎస్ కోడ్ ఎగుమతి వర్గాల్లో 23వ స్థానంలో నిలిచాయి. రెండుసంవత్సరాల తర్వాత పీఎల్ఐ స్కీమ్‌ను ప్రవేశపెట్టడం వల్ల భారతదేశంలో ప్రధాన ఐఫోన్ తయారీకేంద్రాలను స్థాపించిన ఆపిల్ ఫాక్స్‌కాన్, పెగాట్రాన్, విస్ట్రాన్ వంటి ప్రపంచ దిగ్గజాలను ఆకర్షించింది. ప్రముఖ కంపెనీ సామ్‌సంగ్ కూడా తన ఎగుమతి కార్యకలాపాలను విస్తరించింది. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2020 ఆర్థిక సంవత్సరంలో 2.9 బిలియన్ల డాలర్ల కు పెరిగాయి. ఎగుమతి ర్యాంకింగ్స్‌లో ఈరంగం 14వ స్థానంలో ఉంది. తర్వాత రెండు సంవత్సరాల్లో ఎగుమతులు ఊపందుకున్నాయి. 2021 ఆర్థిక సంవత్సరంలో 3 బిలియన్ల డాలర్లకు చేరింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.